సాహిత్య గతి వాగంభోగుల పై వెలుగు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

: fb.com/vaartha Digital

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 276 పేజీలు: 12 వెల: 6.50



గురువారం ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి నిమ్మల

## రెండేళ్లలో కీలక ప్రాజెక్టులు పూర్తి

### సిఎం చంద్రబాబు త్వరలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిశీలన: మంత్రి నిమ్మల

**విజయవాడ,నవంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం వచ్చాక ఉత్తరాంధ్రప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించడమే లక్ష్యమన్నారు. ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజె క్టుల సమీక్షను ఈ నెలలో సిఎం చంద్రబాబు నాయుడు నిర్వహిస్తారన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించి పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసేలా అధికారులకు దిశా, నిర్దేశం చేయనున్నారని తెలిపారు గురువారం సచివాలయంలో ఉత్తరాంధ్రఇరిగేషన్ ప్రాజెక్టులపనుల పురో >>2

## ఇక 'వన్ విజన్.. వన్ డైరెక్షన్'

గ్రామ సచివాలయాలు విజన్ యూనిట్లుగా మార్పు

ప్రభుత్వ పౌర సేవలకు రేటింగ్‌లు ఇస్తాం

ఫైళ్ల క్లియరెన్స్‌లో జాప్యం చేయొద్దు

సచివాలయంలో 'డేటా ఆధారిత పాలన'పై సదస్సులో సిఎం చంద్రబాబు



గురువారం సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సులో ప్రసంగిస్తున్న సిఎం. చిత్రంలో మంత్రులు లోకేష్, అనిత, అచ్చెన్నాయుడు, సిఎస్ విజయానంద్ తదితరులు

**విజయవాడ,నవంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ సచివాలయాల వ్యవస్థ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించే విధంగా రూపకల్పన చేయాలి. అందుకే వాటిని విజన్ యూనిట్స్‌గా మారుస్తున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో డేటా ఆధారిత పాలనపై సదస్సును ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలన్నారు. సాంకేతికత ఆధారంగా సుపరిపాలన అందించాలన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని తెలిపారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రాధాన్యత కావాలి అన్నారు. అంతా కలిసి కట్టుగాపనిచేసి ఇటీవలవచ్చిన తుఫాన్‌ను టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించ గలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారింది. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నాం అన్నారు. సిఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నాం అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం అన్నారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నాను. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచిస్తున్నాను అని అన్నారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందన్నారు. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తాం >>2



## బీహార్‌లో తొలివిడత 64.66 శాతం పోలింగ్

### చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ఎన్నికలు

**పాట్నా, నవంబరు 6:** బీహార్ తొలిదశ ఎన్నికల్లో రికార్డుస్థాయి పోలింగ్ నమోదయింది. మొదటి విడతగా జరిగిన 121 నియోజక వర్గాల పోలింగ్‌లో గురువారం 64.66శాతం నమోదయింది. అంతకుముందు బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు 2000వ సంవత్సరంలో మాత్రమే 62. 57శాతంగా పోలింగ్‌వస్తే ఈసారి ఆ గణాంకాలను అధిగమించి పోలింగ్ >>2

## డ్రగ్స్‌ను తరిమి కొట్టండి

- ముఖ్యమంత్రి దిశా నిర్దేశంతో 'డ్రగ్స్ వద్దు బ్రో' నినాదాన్ని స్కూలు స్థాయికి తీసుకువెళ్లాం
- 50 వేల స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు
- ఈగల్, టాస్క్‌ఫోర్స్, రైల్వే సమన్వయంతో కృషి: మీడియాతో హోంమంత్రి అనిత



**విజయవాడ,నవంబర్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** నేటి యువతే రేపటి భవిష్యత్తు అని నమ్మిన సైద్ధాంతికుడు సిఎం చంద్రబాబు నాయుడు అని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ యువత భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర ప్రజాప్రతినిధులంతా ఏకమై విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయిని సమూలంగా అంతమొందించాలని కట్టుబడి ఉన్నారని అన్నారు. గురువారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది, అందుకే గత ఒకటిన్నర సంవత్సరంగా ఈ దిశలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వారికి భరోసా, ధైర్యం కల్పించడమే ఎన్డీఏ కూటమి లక్ష్యం. ఇందులో భాగంగా ఈగల్ వ్యవస్థను స్థాపించాం, దీని ఫలితంగా గంజా సాగును జీరో స్థాయికి తగ్గించాం. ముఖ్యమంత్రి దిశానిర్దేశంతో 'డ్రగ్స్ వద్దు బ్రో' నినాదాన్ని స్కూల్ స్థాయికి తీసుకెళ్లాం. 50వేల స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, డ్రగ్స్ నష్టాలు, ఎన్డీపీఎస్ చట్టాల గురించి విద్యార్థులకు తెలియజేశామని వివరించారు. కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే, 'డ్రగ్స్ తీసుకో బ్రో' అని యువతను నాశనం చేస్తున్నది వైఎస్సార్సీ అని దుయ్యబట్టారు. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చి, పాఠశాల విద్యార్థుల బ్యాగుల్లోకి డ్రగ్స్ కల్చర్ తీసుకొచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీ విద్యార్థి విభాగం విశాఖ జిల్లా అధ్యక్షుడు పులగం కొండారెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులను టార్గెట్ చేసి డ్రగ్స్ దందా నడిపిస్తూ ఈగల్ విభాగానికి పట్టుబడ్డాడు. ఇది జగన్‌కు తెలియదా? ఆయనకు తెలియకుండానే విద్యార్థి విభాగాధ్యక్షుడు దందా నడిపాడా అని ప్రశ్నించారు. ఒక్క రోజైన యువత భవిష్యత్తు కోసం ఆలోచించాడా జగన్మోహన్ రెడ్డి అని ప్రశ్నించారు. ఇలాంటి వారితోనే గంజాయిని పెంచి పోషిస్తున్నారు. సిగ్గులేకుండా యువతతో మీటింగ్ పెట్టుకుంటున్నాడా జగన్ అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో ఆరుగురు మంత్రులతో సబ్ కమిటీ ఏర్పాటు చేసి, ఈగల్, టాస్క్‌ఫోర్స్, రైల్వేలతో సమన్వయంతో పనిచేస్తున్నామని తెలిపారు. డ్రగ్స్, గంజా ఎక్కడ దొరికినా పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విశాఖను ఎకనామిక్, ఇండస్ట్రియల్ హబ్‌గా తయారు చేయడానికి ముఖ్యమంత్రి, ఐటీమంత్రి లోకేష్ ప్రపంచ దేశాలు తిరిగి కంపెనీలు తీసుకొస్తున్నారని ప్రస్తావించారు. టిసిఎస్, స్టీల్ ఫ్యాక్టరీ, ఎటిసి టైర్స్‌వంటి సంస్థలతో లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. వైఎస్సార్సీ లాంటి పార్టీలు, వ్యక్తులతో పిల్లలను దూరంగా ఉంచండని ఆమె హితవు పలికారు. ఎవరైనా డ్రగ్స్‌తో దందా నడిపిస్తే ఈగల్ కన్ను గమనిస్తుందని ఆమె హెచ్చరించారు.



## క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌ల ఆస్తులు ఇడి జప్తు

**ముంబయి, నవంబరు 6:** భారత మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌లకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాక్ ఇచ్చింది. బెట్టింగ్ యాప్ కేసులో ఇద్దరికి చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ సైట్ వన్ ఎక్స్‌బెట్‌కు సంబంధించిన కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ధావన్‌కు చెందిన రూ.4.5 కోట్ల విలువైన స్థిరాస్తిని, రూ.6.64 కోట్ల విలువైన రైనా మ్యూచువల్ ఫండ్స్‌ను జప్తు చేసేందుకు ఇడి ఉత్తర్వు జారీ చేసింది. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నించింది. >>2



## అనిల్ అంబానీకి మరోసారి ఇడి సమన్లు


**ముంబయి, నవంబరు 6:** రిలయన్స్ ఏడీఏ గ్రూప్ చీఫ్ అనిల్ అంబానీకి ఈ నెల 14న విచారణకు హాజరుకావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మరోసారి గురువారంసమన్లు జారీ చేసింది. బ్యాంకు మోసం, మనీ లాండరింగ్ కేసులో వచ్చేవారం విచారణకు రావాలని సమన్లు జారీచేసింది. అనిల్ అంబానీని ఆగస్టులో కేంద్ర దర్యాప్తు సంస్థ ప్రశ్నిం >>2

## ఉల్లి రైతులకు ఆందోళన వద్దు

### ప్రభుత్వం భారీగా కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ. 10 కోట్లు జమ

### ప్రతి హెక్టారుకు రూ. 50 వేలు అందజేయాలని నిర్ణయం: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ నవంబరు 6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఉల్లి రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం పక్కా చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఉల్లి ధరలు పతనమైనప్పుడు రైతులు పడిన శ్రమ వృథా కాకుండా ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఉల్లిని కొనుగోలు చేసింది. రాష్ట్రంలోని ఉల్లి రైతులు ఏ విధంగానూ నష్టపోకుండా రక్షించాలనే భావనతో సిఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారని, ఒక క్వింటాకు..1200 పెట్టి మార్కెటింగ్ శాఖ మరియు మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్‌లో సుమారు 18 కోట్ల విలువగల ఉల్లిని ప్రభుత్వం సేకరించిం



దని, ఇప్పటికే 10కోట్ల నగదును రైతుల ఖాతాలలో జమ చేసామని, మిగిలిన 8 కోట్లను అతి త్వరలోనే రైతులకు అందచేయనున్నట్లు మంత్రి తెలిపారు. కేవలం మార్కెట్ జోక్యం ద్వారా >>2



## ఇది మోడీ, షాల జంగిల్ రాజ్

### బీహార్ ఎన్నికల్లో ఓటు చోరీకి బిజెపి యత్నం

### బూత్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి: ఎన్నికల ర్యాలీలో రాహుల్

**అరారియా(బీహార్), నవంబరు 6:** ఎన్నికల సంఘం, బిజెపి హర్యానాలో ఎలా ఓట్ చోరీ చేసిందో, బీహార్ ఎన్నికల్లోనూ ఓట్ చోరీ పాల్పడేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. వారు ఎక్కడ ఎన్నికల్లో పోటీ చేసినా, ఓట్లను దొంగలించడం ద్వారా ఎన్నికల్లో గెలుస్తున్నారు. బిజెపి, ఎన్నికల సంఘం హర్యానా ఎన్నికల్లో ఓట్ చోరీకి సంబంధించిన వందశాతం రుజువులతో నిన్నటి రోజు బహిర్గతం చేశామని ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ గుర్తుచేశారు. ఈసారి ఓట్ల దొంగతనాన్ని అనుమతించకూడదు, దీనికి వ్యతిరేకంగా యువత పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అరారియాలో నిర్వహించిన ఎన్నికల సభలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ... బిజెపి ప్రతి ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసి గెలుస్తుందని విమర్శించారు. యువతకు ఉపాధి కల్పించకుండా మోడీ కోటీశ్వరుల కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు. బీహార్ యువతను కార్మికులుగా మారుస్తున్నారని ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పైనా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సిఎం నితీశ్‌ను ప్రధాని మోడీ రిమోట్ ద్వారా నియంత్రిస్తున్నారని రాహుల్ పునరుద్ఘాటించారు. "బీహార్ మళ్లీ అభివృద్ధి చెందాలి. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ఆస్పత్రులను బీహార్‌లో స్థాపించబడాలి. బీహార్ పర్యాటక, పరిశ్రమలకు ప్రపంచ కేంద్రంగా మారాలి. కానీ ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి నితీశ్ దీన్ని చేయలేరు. ప్రధాని మోడీ రిమోట్ ద్వారా నియంత్రించబడుతున్నందున నితీశ్ కుమార్ ఏమీ చేయలేదు. నితీశ్ కుమార్ ప్రభుత్వాన్ని నడపడం లేదు. దీనిని బీహార్, ఢిల్లీకి చెందిన అధికారులు, ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిర్వహిస్తున్నారు" అని రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. అంతకు ముందు పూర్ణియాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ... దేశాన్ని జంగిల్ రాజ్యంగా మార్చారని ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై మండిపడ్డారు. నితీశ్ కుమార్ బీహార్‌లోని జంగిల్ రాజ్ >>2



ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన బస్సు

## విశాఖ-ఒడిశా ఆర్టీసి బస్సుకు మంటలు

### సకాలంలో డ్రైవర్ అప్రమత్తం, తప్పిన ప్రాణ నష్టం

**పాచిపెంట (పార్వతీపురం మన్యం జిల్లా) నవంబరు 6, ప్రభాతవార్త ;** పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలో ఒడిశాకి చెందిన ఆర్టీసీబస్సు దగ్ధమైంది. విశాఖ నుంచి ఒడిశాలోని జైపూర్‌కి వెళుతున్న ఈ బస్సు గురువారం ఉదయం సుమారు ఏడున్నర గంటల సమయంలో మండలం >>2



దర్యాప్తు చేస్తున్న సిఐడి బృందం

## 'పరకామణి'పై వడివడిగా దర్యాప్తు

### రవికుమార్ వ్యవహారంపై క్షేత్రస్థాయిలో సిఐడి అధ్యయనం

### చోరీతీరు, లోక్ అదాలత్‌లో రాజీ అంశాలపై సిఐడి లోతుగా విచారణ

**తిరుమల,నవంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో 2023 ఏప్రిల్‌లో జరిగిన చోరీ ఘటన,తదనంతరం చోటుచేసుకున్న పరిణామాలపై హైకోర్టు న్యాయమూర్తి ఆదేశాలతో సిఐడి బృందం దర్యాప్తు వేగవంతం చేసింది. నిందితుడైన సివి రవికుమార్ వ్యవహారంపై పూర్తి ఆధారాల కోసం సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్,ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు మొత్తం 20మంది బృందం ఐదు టీమ్‌లుగా విడిపోయి క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తున్నారు. గురువారం ఉదయం తిరుమలకు వచ్చిన సిఐడి డిజి అయ్యన్నార్ తమ బృందంతో పరకామణి భవనం, కమాండ్ కంట్రోల్‌రూమ్, సిసిటివి దృశ్యాలు పరిశీలించారు. రవికుమార్ పాత్ర, 2023 ఏప్రిల్‌లో చోరీ జరిగిన ప్రాంతం, ఎలా పట్టుబడ్డాడు అనే వివరాల ఆధారాలు సేకరించారు. రవికుమార్‌పాత్ర, పాత్రధారులుగా, సూత్రధారులుగా సహకరించిన వారి విషయాలు, ఆధారాలపై లోతుగా విచారణ మొదలుపెట్టారు. తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్, టిటిడి విఎస్ఓ ఎస్టీవి >>2

ఇక న్యూయార్క్ ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవలసిందే.. -మమ్దానీ మేయర్ కావడంపై ట్రంప్ వ్యాఖ్యలు

భాగల్పూర్ ఊచకోత మరకలను తుడిచేయలేం

కర్ణాటక సిఎం సిద్దరామయ్యకు ఎదురు దెబ్బ

9లో



మహిళా క్రికెట్ టీమ్ సభ్యులు గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును మర్యాదపూర్వకంగా కలుసుకొన్న దృశ్యం

# పట్టాలెక్కనున్న నరసాపురం-చెన్నై తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్

## ఫలించిన కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కృషి

**భీమవరం, నవంబర్ 6: ప్రభాతవార్త :** కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ గత కొన్ని నెలలుగా చేస్తున్న అవిశ్రాంత కృషి ఫలితంగా నర్సాపురం పార్లమెంటు నియోజకవర్గానికి తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటివరకు చెన్నై (ఎంజీఆర్ చెన్నై సెంట్రల్) నుండి విజయవాడ వరకు నడుస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నంబర్లు: 20677/20678)ను నర్సాపురం వరకు పొడిగిస్తూ కేంద్ర రైల్వే శాఖ నుండి దక్షిణ మధ్య రైల్వేకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను నర్సాపురం ప్రాంతానికి తీసుకురావడం కోసం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, రైల్వే ఉన్నతాధికారులతో శ్రీనివాస వర్మ పలుసార్లు సమావేశమై నర్సాపురం ప్రాంతానికి వందే భారత్ అవశ్యకతను బలంగా తెలియజేశారు. సాంకేతిక ఇబ్బందులు పరిష్కారం అయ్యేలా అధికారుల మధ్య సమన్వయానికి కృషి చేశారు. ఈ రైలు పొడిగింపుతో పశ్చిమ గోదావరి జిల్లా వాసులతోపాటు కోనసీమ వాసులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడనుంది. నర్సాపురం వరకు పొడిగించిన ఈ మార్గంలో గుడివాడ, భీమవరం టౌన్ స్టేషన్లలో ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఆగుతుంది. రైలు నంబరు 20677 ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ నుండి నర్సాపురం వరకు, అలాగే రైలు నంబర్ 20678 నర్సాపురం నుండి ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ వరకు నడవనుంది. చెన్నై లో 5.30 గంటలకు బయలుదేరి (20677 నెంబర్) రైలు రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి స్టేషన్లో ఆగుతూ విజయవాడలో 11.45 గంటలకు, మధ్యాహ్నం 12:34 గంటలకు గుడివాడ, 1:29 గంటలకు భీమవరం టౌన్ చేరుకుని మధ్యాహ్నం 2:10 గంటలకు నర్సాపురం చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో 20678 నంబర్ రైలు నర్సాపురం నుండి మధ్యాహ్నం 2:50 గంటలకు బయలుదేరి 3:19 గంటలకు భీమవరం టౌన్ చేరుకుని, 4:09 గంటలకు గుడివాడ చేరుకుని, 4:50 గంటలకు విజయవాడ కు చెన్నైకు రాత్రి 11.45 గంటలకు చేరుకుంటుంది. అధికారిక ప్రారంభ తేదీని రైల్వే శాఖ అతిత్వరలో తెలియజేయనుంది. నర్సాపురం తొలి వందే భారత్‌కు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలపడంతోపాటు ఈ రైలు సర్వీస్ ప్రారంభోత్సవానికిసంబంధించిన ఉత్తర్వులు జారీ చేయడం పట్ల నరసాపురం ప్రాంత ప్రజలు, ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నరసాపురం ప్రాంతానికి తొలి వందే భారత్ రైలు తీసుకురావడానికి కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ చేసిన కృషిని వారు అభినందిస్తున్నారు.

# ఆస్తులు ఇడి జప్తు

>> దర్యాప్తు సమయంలో వారి వాంగ్మూలాలు నమోదు చేసింది. అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన పలు కేసులను ఇడి ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నది. ఇలాంటి బెట్టింగ్ యాప్స్ చట్టవిరుద్ధ మార్గాలే కాకుండా పెద్ద ఎత్తున మనీలాండరింగ్‌కు దోహదపడతాయని కేంద్ర దర్యాప్తు సంస్థ భావిస్తున్నది. ఈ యాప్‌లో లక్షలాది మంది వ్యక్తులు, పెట్టుబడిదారులను రూ.కోట్లు మోసం చేశాయని, పెద్ద మొత్తంలో పన్ను ఎగవేస్తున్నట్లుగా ఆరోపణలున్నాయి. బెట్టింగ్ యాప్స్‌కు మద్దతుగా పలువురు ప్రముఖ సినీతారలు, క్రికెటర్లు ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే.

ఈ క్రమంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఇప్పటికే నమోదైన కేసుల ఆధారంగా రంగంలోకి విచారణ జరుపుతున్నది. ఇందులో భాగంగా పలువురు సినీ తారలు, మాజీ క్రికెటర్ల పాత్రపై ఇడీ దర్యాప్తు చేస్తున్నది. ఇప్పటికే పలువురు నటీనటులు, క్రికెటర్లకు నోటీసులు ఇచ్చి విచారణ జరిపింది. బెట్టింగ్‌ను ప్రోత్సహించేలా ఇద్దరు మాజీ క్రికెటర్లతో ఎండార్స్‌మెంట్ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లుగా ఇడీ దర్యాప్తులో తేలింది. ఈ ఇద్దరితో పాటు ఇదే బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో గతంలో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, నటీనటులు సోనుసూద్, ఊర్వశి రౌతేలా, మిమి చక్రవర్తి, అంకుష్ హజ్రాతో పాటు పలువురిని ప్రశ్నించిన విషయం తెలిసిందే.

# మోడీ, షా ల జంగిల్ రాజ్

>> గురించి మాట్లాడుతున్నారు, కానీ ప్రధాని మోదీ, షా ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా అలాంటి పరిస్థితిని తెచ్చారని ఆరోపించారు. ఇడి, సిబిఐ, ఐటి దాడులతో పాటు నిరుద్యోగం, విద్వేషాలు రెచ్చగొట్టి దేశంలో జంగిల్ రాజ్‌ను సృష్టించారని విమర్శించారు. బీహార్‌తో పాటు దేశ ప్రజల మధ్య ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారని అన్నారు.

**పారదర్శకంగా ఎన్నికల నిర్వహిస్తే ఎన్‌డీఎకు ఓటమే: ప్రియాంక గాంధీ**

బీహార్‌లో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తే ఎన్‌డిఎ కూటమి పరాజయం పాలవుతుందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఈస్ట్ చంపారన్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ప్రియాంక మాట్లాడుతూ, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ చోరీతో బిజెపి గెలిచిందని, రాహుల్ గాంధీ ఆరోపణలను సమర్థించారు.

బీహార్‌లో ఇటీవల ఎస్‌ఐఆర్ పేరుతో ఎన్నికల సంఘం దాదాపు 65 లక్షల ఓట్లను తొలగిం చిందని ప్రియాంక ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ఓట్ల దొంగతనానికి తావివ్వకుండా మహాకూటమి బూత్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రచారంలో ప్రజాస్పందన చూస్తే, మహాకూటమి ఖచ్చితంగా విజయం సాధించి, అధికారంలోకి వస్తుందనే ధీమా కనపడుతోందన్నారు.

# బస్సుకు మంటలు

>> లోని లొద్దవలస వద్ద అగ్ని ప్రమాదానికి గురైంది. బస్సు ఇంజన్‌లో ఏర్పడిన సాంకేతిక లోపం వలన బస్సులో మంటలు చెలరేగిన విషయాన్ని గ్రహించిన డ్రైవర్ రోడ్డు పక్కన ఆపి అప్రమత్తమయ్యారు. బస్సులో ఉన్న పది మంది ప్రయాణికులను అలెర్ట్ చేశారు. దీంతో ప్రయాణికులు కూడా హుటాహుటిన బస్సు నుంచి కిందకి దిగారు. అదృష్టవశాత్తూ ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. కాగా ఈ విషయం తెలుసుకున్న పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి రోడ్డవలస ఫైర్ ఆఫీసర్‌కి సంఘటన జరిగిన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. బస్సు డ్రైవర్ పాచి పెంట పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించా డని ఎస్ఐ వెంకట సురేష్ చెప్పారు. వెంటనే, అగ్నిమాపక కేంద్రానికి తెలియచేశామని, తక్ష ణమే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలా నికి చేరుకొని మంటలు ఆర్పేసినట్లు తెలిపారు.

# ఇడి సమన్లు

>> చిన విషయం తెలిసిందే. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)లో జరిగిన రుణ మోసంతో సంబంధం ఉన్న మనీలాండరింగ్ కేసులో నవంబర్ 14న విచారణకు హాజరు కావాలని అనిల్ అంబానీని కోరినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అంబానీ గ్రూప్ కంపెనీలపై దర్యాప్తులో భాగంగా ఈ ఏజెన్సీ ఇటీవల రూ.7,500 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. పలు సెక్షన్ల కింద సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి విచారణ జరుపు తున్నది. అనిల్ అంబానీ గ్రూప్‌లోని లిస్టెడ్ కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసిన ఆస్తుల్లో ఎక్కువ భాగం రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు చెందినవని తెలిపాయి. ఈ కంపెనీ ప్రస్తుతం రిజల్యూషన్ ప్రొఫెషనల్ (ఆర్‌పి), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వం లోని రుణదాతల కమిటీ నియంత్రణలో ఉందని గ్రూప్ పేర్కొంది.

## వారం - వర్జ్యం

07-11-2025, శుక్రవారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, కార్తీకమాసం, దక్షిణాయణం

శరద్ ఋతువు, కృష్ణ పక్షం

విదియ ఉ.11.07

రోహిణి రా.12.35, విశాఖ కార్తె

వర్జ్యం : తె.5.37-7.03

దు.ఉ.8.26-9.12, 2) మ.12.15-1.01

శుభసమయం : ఉ.5.30-6.30

రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా పూర్తి చేస్తారు. కొత్త పెట్టుబడులకు అనుకూల సమయం. ఆస్తి తగాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**వృషభం:** అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందుతారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మిథునం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల లోని వారికి అన్ని విధాలా ప్రోత్సాహం లభిస్తుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** ఆస్తి వివాదాలు పరిష్కార మవుతాయి. మానసిక ప్రశాంతత పొందుతారు. ఇంటాబయటా మీదే పైచేయిగా ఉంటుంది.

**సింహం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలుకువ పాటించండి. సన్నిహితుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు.

**కన్య:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కోప తాపాలకు దూరంగా వుండండి. రాజకీయరంగాల లోని వారికి యోగ దాయకమైన కాలం.

**తుల :** కొన్ని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. శ్రమకు తగిన ఫలితం ఉండదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృశ్చికం:** పాత మిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. వాహన సౌఖ్యం.ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**ధనుస్సు:** దూరపు బంధువుల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. హోదాలు, ఉన్నత పదవుల్లో ఉన్నవారితో పరిచయాలు.

**మకరం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఋణాలు తీరి ఉరటచెందుతారు. బంధువుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు.

**కుంభం:** భూములకు సంబంధించిన విషయా లలో నూతన నిప్పందాలు కుదురుతాయి. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**మీనం :** పదవులు, హోదాలు లభిస్తాయి. పొదుపు పథకాలు అవలంభిస్తారు. సంఘసేవా కార్య క్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



దగదర్తిలో మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి లోకేష్

# కార్యకర్తలకు అండగా టిడిపి

## దగదర్తిలో మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ చిత్రపటాల వద్ద నివాలళులర్పించిన మంత్రి లోకేష్

## కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి

**దగదర్తి (నెల్లూరు), నవంబరు 6, ప్రభాతవార్త :** నాడు, నేడు ఎప్పుడు కార్యకర్తలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీనే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తిలో ఇటీవల అనారోగ్యంతో మరనించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, ఆయన సోదరుని కుమారుడు భానుచందర్ చిత్రపటాలకు పూలదండ వేసి మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. సుబ్బానాయుడు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. కానీ కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీకే బలమైన కార్యకర్తలు ఉన్నారు. ఆ పసుపు జెండా చూస్తేనే తెలుగుదేశం కార్యకర్తలకు ఒక ఎమోషన్. మొన్నటి మహానాడులో కూడా కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. నాడు, నేడు ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలబడేది తెలుగుదేశం పార్టీ. 2014లో కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేశాం. ఇప్పటికే కార్యకర్తల సంక్షేమం కోసం రూ.135 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అంతే కాకుండా గతంలో ఫ్యాక్షన్ దాడుల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్‌లో ఓ మోడల్ స్కూల్ ఏర్పాటు చేసి కార్పొరేట్ విద్య అందిస్తున్నాం. అందులో చదువుకున్నవారు ప్రయోజకులుగా మారారు. నా యువగళం పాదయాత్రలో కూడా కళ్లారా చూశా. ఆనాడు ప్రభాకర్ అన్నను వారి పిల్లల ముందే నరికి చంపితే.. పిల్లలను పార్టీ చదివించింది. వారు డెలాయిట్‌లో, యాక్సెంచర్ కంపెనీల్లో పని చేసే పరిస్థితి ఉందన్నారు.

**క్రమశిక్షణ, పట్టుదలకు మారు పేరు మాలేపాటి సుబ్బానాయుడు:**

సుబ్బానాయుడు అన్న ఈరోజు మనమధ్యలేరు. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు సుబ్బానాయుడు. నేను ప్రత్యక్ష రాజకీయాల్లోకి 2013లో వచ్చాను. సుబ్బానాయుడు నాకు దగ్గరగా ఉండేవారు. ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడుకునే వాళ్లం. మొన్న కేబినెట్ మీటింగ్‌లో ఉన్నప్పుడు సుబ్బానాయుడు అన్నకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని, ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారని సమాచారం తెలిసిన వెంటనే వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించాను. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు చెప్పాను. ఆయన్ను కోల్పోవడం చాలా బాధాకరం. భానుని కూడా తెలుగుదేశం పార్టీ కోల్పోవడం చాలా బాధాకరం. రాష్ట్రంలో నియోజకవర్గంలో బలమైన నాయకుడిని కోల్పోయాం.ఆనాడు సుబ్బానాయుడు నాయకత్వంలో మేమందరం ఆ కుటుంబానికి అండగా నిలిచాం. ఎవరి దగ్గర భూమి పత్రాలు తాకట్టు పెట్టించారో దానిని సుబ్బానాయుడు సొంత నిధులతో విడిపించారు. తర్వాత చంద్రబాబునాయుడు నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చినా, ఏ కార్యక్రమం చేసినా పెద్ద ఎత్తున జయప్రదం చేసేందుకు ఒక ఇన్‌చార్జిగా ఆయన చాలా కష్టపడ్డారు. జిల్లాలో ఎక్కడ పాదయాత్ర చేసినా నాతో కలిసి నడిచారు. పది రోజులకు ఒక సారి వచ్చి పాదయాత్ర ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకునే వారు.

**సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలిచి రాజకీయంగా పైకి తీసుకుస్తాం:**

ఇది మాకో పరీక్ష, కుటుంబానికో పరీక్ష. మాకు దేవుడు జయించే శక్తిఇచ్చాడు. సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలబడటమే కాదు. కుటుంబాన్ని రాజకీయంగా పైకి తీసుకువచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నా బాధ్యతలు నిర్వర్తిస్తా. కుటుంబానికి అండగా నిలబడతాం. రాజకీయంగా పైకి తీసుకువచ్చే బాధ్యత వ్యక్తిగతంగా తాను తీసుకుంటానని చెప్పారు.

# తొలివిడత 64.66 శాతం పోలింగ్

>> నమోదయింది ఒకదశలో 1998లో కూడా ఒకసారి 64.6శాతం నమోదయింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ఈసందర్బంగా ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. భారీ సంఖ్యలో పోలింగ్‌కు హాజరయి తమ ఓటుహక్కు వినియోగించుకోవాలన్న బాధ్యతతో వచ్చారని ఆయన ప్రశంసించారు. ఓటర్ల జాబితాలోనిర్వహించిన ప్రత్యేక రివిజన్ కారణంగానే ఈ పోలింగ్‌పెరిగిందని చెపుతున్నారు. ఎన్నికలకు ముందు 47 లక్షల ఓటర్లను తొలగించిన సంగతి తెలిసిందే. సర్‌కుముందు 7.89 కోట్లు ఉంటే రివిజన్ తర్వాత 7.42 కోట్లు వచ్చాయి.

తొలివిడత ఎన్నికల్లో ఎన్డీయే కూటమినుంచి జెడియు 57స్థానాలు, బిజెపి 48 స్థానాలు, ఎల్జేపీ 14, ఆర్‌ఎల్‌పీ రెండుస్థానాల్లోపోటీచేస్తోంది. ఇక మహాఘటబంధన్ నుంచి ఆర్జేడి 73 స్థానాలు, కాంగ్రెస్ 24, సిపిఐఎంఎల్ 14 మంది అభ్యర్థులు పోటీచేసారు. ప్రశాంత్‌కిశోర్ స్థాపించిన జనసురాజ్‌పార్టీనుంచి 119 మంది పోటీలో ఉన్నారు. తొలిదశలో ఆర్జేడినేత తేజస్వియాదవ్, జనశక్తి జనతాదళ్‌నేత లాల్లూ యాదవ్ పెద్దకుమారుడు తేజ్‌ప్రతాప్ యాదవ్, ఉప ముఖ్యమంత్రి బిజెపినేత సామ్రాట్‌చౌదరి తదితరులున్నారు. తొలివిడతలో 3.75 కోట్లమంది ఓటుహక్కు వినియోగించుకోగా మొత్తం 1314 మంది అభ్యర్థులు బరిలోనిలిచారు. మొత్తం 45,341 పోలింగ్‌కేంద్రాల్లో తొలివిడత పోలింగ్‌ఝరిగింది. వీటిలో 36,733 గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి.

# ఇక 'వన్ విజన్.. వన్ డైరెక్షన్'

>> అన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నామని అన్నారు. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలని అన్నారు.అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి అన్నారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం అన్నారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉందన్నారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోంది అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదన్నారు.ఈ పరిస్థితి అంతా మారిపోవాలి, కేంద్రం తీసుకొచ్చిన డిజి లాకర్‌ను సమర్థంగా వినియోగించాలన్నారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయి అన్నారు,శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటి ప్రమాదం జరిగిందన్నారు. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉందన్నారు.ఓఎస్‌ఓపీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేకపోతున్నామన్నారు.పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి,.గత పాలకుల హయాంలో ఎక్సైజ్ లో తీవ్రమైన అవకతవకలు జరిగాయన్నారు.వాటన్నిటినీ సరిచేస్తుంటే మళ్లీ మనపై బ్లేమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు.పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలి పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలి అన్నారు. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. గ్రామాల్లో గ్రామ సచివాలయాలు, పట్టణాల్లో వార్డు సచివాలయాలను ఏర్పాటు చేశారు. వాటిలో ఒక్కో దాంట్లో పదమూడు మంది సిబ్బందిని నియమించారు. పంచాయతీ కార్యాలయాలు చేయాల్సిన పనులన్నీ గ్రామ, వార్డు సచివాలయాలు చేయడం ప్రారంభించాయి. అదే సమయంలో సిబ్బందికి పని ఉండటం కష్టమయింది. నియామకాలపైనా ఎన్నో వివాదాలు వచ్చాయన్నారు. ప్రభుత్వం మారినతరవాత సచివాలయ ఉద్యోగుల్ని ఎక్కువగాఎలా ఉపయోగించుకోవాలన్నదానిపై కసరత్తు జరిపామన్నారు. వివిధ శాఖల్లో సర్దుబాటు చేస్తూ వస్తున్నారు. కొంత మందితో పెన్షన్లు పంపిణీ చేయిస్తున్నారు. మిగిలిన వారికి కొత్త బాధ్యతలు అప్పగించాలని.. మొత్తం వ్యవస్థను సంస్కరించాలని నిర్ణయించారు. అందుకే విజన్ యూనిట్స్ గా మార్చాలని నిర్ణయించారు.

ఆర్టీజీఎస్ సమాచారం మేరకు వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో పౌరుల డేటా పొందుపరిచాం. పింఛన్లు సహా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల డేటా పొందుపరిచాం. అంగన్వాడీల్లోకి ఎంతమంది పిల్లలు వస్తున్నారో తెలుస్తుంది. పాఠశాలలు, రోడ్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మొత్తాన్నీ పొందుపరిచాం. వాతావరణ సమాచారం కోసం అవేర్ వెబ్‌సైట్ తీసుకువచ్చాం. 42 విభాగాల్లో డేటా మొత్తం అందుబాటులోకి తెచ్చాం. డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా తెలుసుకోవచ్చు అని చంద్రబాబు తెలిపారు. నీటి వనరుల విషయంలోనూ రియల్ టైమ్‌లోనే నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాం. రీఛార్జి చేయటంతో పాటు భూగర్భజలాలను పెంచుకుంటే కరవు అనే పరిస్థితే ఉండదు. ఉచిత విద్యుత్ నిమిత్తం రైతులకు రూ.9 వేల కోట్ల సబ్సిడీ ఇస్తున్నాం. భూగర్భజలాలు పెరిగితే విద్యుత్ వినియోగం తగ్గి రూ.4500 కోట్ల వ్యయం తగ్గించుకోవచ్చు. అలాగే వైద్యారోగ్య శాఖలోనూ వనరుల సమర్థ నిర్వహణ ద్వారా ప్రిడిక్టివ్ అనాలసిస్ ద్వారా వ్యయాన్ని గణనీయంగా తగ్గించుకునే అవకాశం ఉంది. భూ సంబంధిత వ్యవహారాల్లో లిటిగేషన్లు పెరుగుతున్నాయి. ఉన్నతాధికారులు సైతం కోర్టుకు వెళ్లే పరిస్థితులు వస్తున్నాయి. ఎఐ వాడితే జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చు. బాధ్యతగా పనిచేస్తూ ముందుకెళ్దాం. రాష్ట్ర అభివృద్ధి, విజన్ లక్ష్యాల సాధనలో అన్ని శాఖలూ సమన్వయంగా పనిచేయాలి. రాష్ట్ర స్థూల ఉత్పత్తిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందుకు సాగాలి. సామాజిక, శాంతిభద్రతల ఇండికేటర్లు కూడా విశ్లేషించి తగిన నిర్ణయాలు తీసుకోవాలి అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. టెక్నాలజీని వినియోగించుకుని... విశ్లేషణలు చేసుకోవడం ద్వారా జీఎస్టీ వసూళ్లు గణనీయంగా పెరిగాయని అధికారులు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఎగవేతలు లేకుండా పర్యవేక్షణ చేస్తుమ్మని వెల్లడించారు. ఇక ఈవేబిల్స్ ద్వారా ఎక్కడా ఎగవేతలు లేకుండా చూస్తున్నామని... రెవెన్యూ లాస్ లేకుండా సిసి కెమెరాలు వినియోగిస్తున్నామని చెప్పారు. గడచిన 25 రోజులుగా సురక్షా యాప్ స్కాన్ చేస్తూ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఇప్పటి వరకూ ఒక్క నకిలీ బాటిల్ కూడా లభ్యం కాలేదని చెప్పారు. మద్యం కొనుగోళ్లు చేసే సమయంలో యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకోవాలనే అంశాన్ని మరింతగా ప్రచారం చేస్తామని అధికారులు సిఎంకు వివరించారు. మైనింగ్ ఆదాయం మరింతగా వృద్ధి చేసుకునే విషయంలో టెక్నాలజీని అనుసంధానిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు.

# 'పరకామణి'పై వడివడిగా దర్యాప్తు

>> రామ్‌కుమార్‌ను వెంటబెట్టుకుని సిఐడి డిజి అవసరమైన సమాచారాన్ని సేకరిస్తున్నారు. లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వం, రాజీచేసుకోవడం వరకు సమగ్రంగా సమాచారం తెలుసుకున్నారు. అంతేగాక తిరుమలలోనే ఫిర్యాదిదారుడు శ్రీనివాసులును కూడా పిలిపించుకుని చోరీ కేసు విషయం ఎలా తెలిసింది, రాజీచేసుకోవడం వెనుక ఉన్న మతలబుఏంటి అనే విషయాలు రాబట్టినట్లు సమాచారం. తిరుమల,తిరుపతిలో ఐదు బృందాలు తొలిరోజు గురువారం రాత్రి వరకు పూర్తిగా నిమగ్నమయ్యారు. రవికుమార్‌కు సంబంధించి ఉన్న రికార్డుల మేరకు తిరుపతి, హైదరాబాద్, తమిళనాడు,కర్ణాటకలో 50కోట్లరూపాయలకుపైగా విలువైన ఆస్తులున్నట్లు సమాచారం రాబట్టారు. పరకామణిలో కొందరి సిబ్బంది విధుల విషయంలో పర్యవేక్షణ లోపం ఉందనేది స్పష్టంగా తెలుస్తోందని డిజి వ్యాఖ్యానించడం విశేషం. అన్ని కోణాల్లో దర్యాప్తు మొదలుపెట్టామని, డిసెంబర్ 2వతేదీకి హైకోర్టుకు నివేదిక సమర్పిస్తామని డిజి రవిశంకర్‌అయ్యన్నార్ మీడియాకు తెలిపారు. ఈ కేసులో విచారణ, దర్యాప్తుపై ఊహాగానాలు వద్దని, మరింతగా సమాచారం హైకోర్టుకు అందజేస్తామన్నారు. అయితే రవికుమార్ విషయంలో సహకరించిన విజిలెన్స్, టిటిడి పెద్దలు, గత అధికారులు, పోలీస్ అధికారుల పాత్రపై కూడా లోతుగా దర్యాప్తు జరుగుతుందని చెప్పారు.

మూడుసంవత్సరా క్రిందట జరిగిన ఈ చోరీ కేసులో తిరుమల వన్‌టౌన్ పోలీస్‌లు ఎఫ్ఐఆర్ చేయడం, ఆ తరువాత నిందితుడైన సివి రవికుమార్‌ను విచారణ చేయకపోవడం,గత టిటిడి బోర్డు పెద్దలు, ఉన్నతాధికారులు, పోలీస్ అధికారులు 2023 సెప్టెంబర్‌లో లోక్‌అదాలత్‌ద్వారా రాజీచేయడం, నిందితుడినుండి ఆస్తులను శ్రీవారికి కానుకగా ఇప్పించడం వంటివి జరిగిపోయాయి. వీటన్నిటిపై కొందరు పెద్దలు లబ్ధిపొందారనే ఆధారాలతో శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించడంతో ఇప్పుడు మళ్లీ దర్యాప్తు మొదటికొచ్చింది. తిరుమల పెద్దజీయర్ మఠంలో గుమస్తా అయిన రవికుమార్ 1985వ సంవత్సరం నుండి విధుల్లో ఉన్నాడు. పరకామణిలో ఆయన లెక్కలు రాసేవాడని టిటిడి సమాచారం. 2023 ఏప్రిల్‌లో 920 అమెరికన్ డాలర్లు చోరీ చేస్తూ అప్పట్లోనే విజిలెన్స్ ఏవిఎస్ఒకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడటం పెద్ద సంచలనంగా మారింది.ఇప్పుడు సిఐడి అధికారుల బృందం వారంరోజుల్లోనే మరింత సమాచారం సేకరించనుందనేది స్పష్టమవుతోంది.

**పరకామణి కేసు వివాదం ఎందరి మెడకో!? :**

భక్తులు మొక్కుబడుల్లో భాగంగా కానుకలుగా హుండీకి సమర్పించుకునే కరెన్సీ నోట్లు,నాణేలు వేరుచేసి లెక్కించే పరకామణిలో 2023లో జరిగిన చోరీ ఉదంతం, తదనంతరం పరిణామాలు సిఐడి రాకతో ఇప్పుడు ఎందరి మెడకు చుట్టుకోనుందనేది ఆందోళన సర్వత్రా మొదలైంది.

ఈ వ్యవహారంలో తొలినుండి అటు టిటిడి విజిలెన్స్, గత టిటిడి బోర్డుపెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొందరు పోలీసు అధికారులు కలసి క్రిమినల్ కేసును లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వం జరిపి రాజీకుదుర్చడం వెనుక పెద్ద తతంగమనే నడిచిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాదాపు వందకోట్లరూపాయలుపైగానే పరకామణిలోనుండి అమెరికా విదేశీ డాలర్లు చోరీ చేసి అక్రమంగా ఆస్తులు కూడగట్టినట్లు ఆరోపణలు వినిపించడం, ఇందులో కేవలం 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను నేరస్తుడి నుండి వేంకటేశ్వరస్వామికి విరాళంగా అందించినా, వాటి విలువ మార్కెట్లో 40కోట్లు చేస్తుందని సిఐడి డిజి మీడియాకు వెల్లడించడం విశేషం. దేవుని సోమ్ము కాజేసిన రవికుమార్‌కు వత్తాసు పలికిన గత టిటిడి వర్గాలు, పోలీసు అధికారులపై వేటు తప్పదా? అనేది అందరిలోనూ ఉత్కంఠరేపుతోంది.

# రెండేళ్లలో కీలక ప్రాజెక్టులు పూర్తి

>> గతిపై సంబంధిత అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష, సమావేశం నిర్వహించారాయన. గత 5 యేళ్ల వైఎస్సార్సీ పాలనలో ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా, నాడు 2014-19 టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు చేపట్టిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను సైతం జగన్ నిలిపేశాడు అని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎం చంద్రబాబు ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, రాబోయే రెండేళ్లలో రూ.2వేల కోట్లు పైగా ఖర్చు చేసి, కీలక ప్రాజెక్టులు పూర్తి చేయాలని సూచించారని తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు. బిఆర్ఆర్ వంశధార, తోటపల్లి, వంశధారనాగావళి లింక్, జంఝావతి రిజర్వాయర్, హిరమండలం లిఫ్ట్, నాగావళి చంపావతి, మహేంద్ర తనయ, తారకరామతీర్థసాగర్, మడ్డువలస రిజర్వాయర్, వంటి కీలకమైన ప్రాజెక్టులను పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నాం అని అన్నారు.

ఈ 9 ప్రాజెక్టులను ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా గుర్తించి, ఆయా ప్రాజెక్టుల పనులతో పాటు, ఆర్అండ్ఆర్ మరియు మిగిలిన పనులపై సైతం ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్రలో 1.24 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి రావడంతో పాటు, మరో 2.48లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమోతుంది అని గుర్తించామన్నారు. ఇలా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకురావడంతో పాటు, కరువుప్రాంతాలకు ప్రయోజనం కల్గించే ఈ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు సిఇ, ఎస్ఇలు, ఇఇలు మరియు ఉన్నతాధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతులకు ఆందోళన వద్దు

>> ఉల్లి కొనుగోలు ఒక్కటే రైతులుని ఆదుకోలేదని సీఎం చంద్రబాబు గ్రహించి గతంలో ఏ ప్రభుత్వం తీసుకోనటువంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని ప్రతి హెక్టారుకు 50 వేలు అందచేయాలని నిర్ణయించారని, దీనితో వేలాది మంది ముఖ్యంగా కర్నూలు,కడప రైతులు పంట పాడై భారీ నష్టాల బారిన పడకుండా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకుందని వివరించారు. ఈ నిర్ణయంతో కర్నూలు జిల్లాలో 15232 హెక్టార్లలో, 23316 మంది రైతులకు 76.16 కోట్లు, కడప జిల్లాలో 5681 హెక్టార్లలో, 6400 మంది రైతులకు 28.41 కోట్లు మొత్తంగా 20,913 హెక్టార్లలో, 29,716 మంది రైతులకు ..104.57 కోట్ల రూపాయల లబ్ధి పొందబోతున్నారని, త్వరలోనే డబ్బులను రైతులకు అందచేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఉల్లి పంటకు సంబంధించిన సమస్యలను ఆయా జిల్లాలో ప్రత్యేకంగా మానిటర్ చేయడానికి ప్రక్రియ మొదలుపెట్టామని అన్నారు. ఉల్లి రైతులు ధైర్యంగా ఉండాలి. మీ సమస్యలు మా సమస్యలే. పంటకు తగిన రక్షణ, సరైన ధర కల్పించేందుకు ప్రభుత్వం మీతో ఉంది అని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

2020లో వైఎస్సార్సీ ప్రభుత్వం ఉల్లి ధర పడిపోయినప్పుడు కేవలం క్వింటాకు ..770 మద్దతు ధర ప్రకటించి రైతులు దగ్గర ఉల్లి కొనుగోలు చేయకుండా మోసం చేశారు అని మంత్రి విమర్శించారు. గత ప్రభుత్వం క్వింటాకు 770 రూపాయలు నిర్ణయిస్తే , రైతుల శ్రేయస్సు కోసం సిఎం చంద్రబాబు ప్రత్యేక నిర్ణయంతో క్వింటాకు ..1200 పెట్టి మార్క్‌ఫెడ్ ద్వారా భారీగా కొనుగోలు జరిపించారని అది సరిపోదని హెక్టార్‌కి రూ.50,000 సహాయంగా ఇస్తున్నాము అని మంత్రి గుర్తుచేశారు.

07-11Pg3exHMNWJQEC 3 GNT_07-11Pg3exHMNWJQEC.qxd 07/Nov/25 12:30 AM Page 1





గ్రీన్ హైడ్రోజన్ అడ్వైజరీ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న ఏపిసిఎస్ విజయానంద్

# రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం: సిఎస్

**సచివాలయం,నవంబర్ 6,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు శరవేగంగా ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చెప్పా రు.ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వైజరీ బోర్డు మొదటి సమావేశం గురువారం ఏపి సచివాలయంలో జరిగింది.ఈ సమావేశంలో ఏపిలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలు అందుకు సంబంధించి చేపట్టిన ప్రాజెక్టులు తదితర అంశాలపై ఈ అడ్వైజరీ కమిటి చర్చించింది.ముఖ్యంగా 2030నాటికి ఏపిని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో భారతదేశాన్ని అగ్రగామిగా చేయాలనే లక్ష్యంతో ఏపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ ప్రకటించడంతో పాటు ప్రత్యేకంగా ఒక అడ్వైజరీ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. 2027నాటికి 2గిగావాట్ ఎలెక్ట్రోలైజర్ తయారీ సామర్థ్యం ఏర్పరచడం, 2029నాటికి సుమారు 1.5మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యంతో పనిచేయడం జరుగుతోంది. ఈ సందర్భంగా నీతి ఆయోగ్ సభ్యులు మరియు ఏపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ వి.కె.సరస్వత్ మాట్లాడుతూ ఏపి బయోమాస్ విషయంలో దేశంలో మొదటి స్థానంలో ఉందన్నారు.గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి బయోమాస్ ఎంతో ఉపయోగపడుతుందని తద్వారా రైతుల ఆదాయం పెరగడంతోపాటు ఉపాధి అవకాశాలు కూడా మరింత పెరుగుతాయని పేర్కొన్నారు.గ్రీన్ హైడ్రోజన్ ను స్థానికంగా గల స్టీల్ ప్లాంట్లు,ఎరువుల తయారీ పరిశ్రమలు,ఓడరేవులు పెద్ద ఎత్తున వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.గ్రీన్ హైడ్రోజన్ వినియోగానికి పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం కూడా నేషనల్ హైడ్రోజన్ మిషన్ కింద తగిన ప్రోత్సాహకాలను అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ఏపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు కో చైర్మన్ కె.విజయానంద్ మాట్లాడుతూ ఏపిని గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ ను చేయడం జరిగిందని తెలిపారు.ఏపిలో సోలార్, విండ్,పంప్డ్ ఎనర్జీ స్టోరేజీకి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని వివరించారు.అదేవిధంగా 974కిమీ ల సుదూర సముద్రతీరాన్ని కలిగి ఉండడం కూడా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఒక మంచి అవకాశంగా పేర్కొన్నారు.ఇప్పటికే కర్నూల్లో ఒక గిగావాట్ సామర్ధ్యంతో కూడిన పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ద్వారా విశాఖపట్నం సమీపంలోని "పూడిమడక" వద్ద హైడ్రోజన్ హబ్ రూపొందించబడుతోంది.రూ.1.85లక్షల కోట్ల పెట్టుబడితో 20 జీడబ్ల్యూ రీన్యూవబుల్ ఎనర్జీ సామర్థ్యంతో రోజుకు సుమారు 1,500టన్నుల "గ్రీన్ హైడ్రోజన్" ఉత్పత్తికి కృషి జరుగుతోందని పేర్కొన్నారు.గ్రీన్ హైడ్రోజన్‌ను దేశీయంగా ఉత్పత్తి చేయడం ద్వారా విదేశీ దిగుమతులు తగ్గి స్థానిక వినియోగం గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.అదే విధంగా రీన్యూవబుల్ ఎనర్జీ వనరులు అధికంగా ఉన్న రాష్ట్రంగా ఏపికి మరింత గుర్తింపు వస్తుందని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. ఏపి గ్రీన్ కో ఎయం డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ కాకినాడలో ఎన్ఎఫ్సిఎల్ ఎరువుల కర్మాగారాన్ని 1 మిలియన్ టన్నుల అమోనియా ప్లాంట్‌గా కన్వర్ట్ చేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా కాకినాడ కేంద్రంగా గ్రీన్ హైడ్రోజన్ హబ్ తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు.ఈనెల 14,15తేదీల్లో విశాఖలో జరిగే సిఐఐ సదస్సులో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి కొన్ని ఎంఓయులు జరుగనున్నట్లు చెప్పారు.

అంతకుముందు ఏపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ దాని రోడ్ మ్యాప్ (2025-29) గురించి మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ డి.నారాయణరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఇంధన ఉత్పత్తికి గల అవకాశాలు తదితర అంశాలను వివరించారు.సమావేశంలో అడ్వైజరీ బోర్డు సభ్యులు డాక్టర్ ఆర్కే మల్హోత్రా ,డాక్టర్ ఆశిస్ లెలే, సుజిత్ పిళ్లై,డెకె శ్రీవాస్తవ,తదితరులు హైడ్రోజన్ ఇంధన ఉత్పత్తికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

ఇంకా ఈ సమావేశంలో న్యూరెన్యూవబుల్ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఏపి (నెడ్‌క్యాప్) విసి అండ్ ఎండి డాక్టర్ కమలాకరంబాబు,రాష్ట్ర ఐ అండ్ ఐ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్,డిఎంఆర్ పాండా తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## పద్మావతిదేవికి సారె - ప్రయోగాత్మక పరిశీలన



**తిరుమల,నవంబర్ 6ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలేశుని బ్రహ్మోత్సవాల తరహాలో దేవేరి తిరుచానూరు పద్మావతిఅమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాలను టిటిడి అత్యంత వైభవంగా నిర్వహిస్తుంది. ఈనెల 17వతేదీ నుండి 25వరకు జరగనున్న పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చివరగా పంచమీతీర్ధంకు తిరుమల శ్రీవారి నుండి సారె తీసుకెళ్ళడం సాంప్రదాయం. ఇందుకు ముందుగానే టిటిడి అధికారులు సారేను అత్యంత భక్తితో,పవిత్రంగా తీసుకెళ్ళే ప్రయోగాత్మక పరిశీలన గురువారం చేపట్టారు. ఉదయం తిరుమల ఆలయం నుండి పట్టువస్త్రాలు, పసుపు,కుంకుమ, పండ్లు, గాజులు, పూలు తదితర వస్తువులతో సారేను ఏనుగులపై పెట్టుకుని వెళ్ళే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. తిరుమల నుండి తిరుపతికి చేరుకున్న సారె తిరుపతి చెన్నారెడ్డికాలనీలో వినాయకస్వామి ఆలయం నుండి తిరుపతి పురవీధుల్లో ఊరేగింపుగా తిరుచానూరు పసుపుమండపం వద్దకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, తిరుచానూరు ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, విఆర్ శాంతి, విఎస్ఒ గిరిధర్,ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## బాధ్యతతో విధులు నిర్వహించాలి

**తిరుమల,నవంబర్ 6ప్రభాత వార్తప్రతినిధి:** భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఈనెల 20,21 తేదీల్లో రెండురోజులు తిరుపతి,తిరుమల ఆలయాల సందర్శనార్థం విచ్చేస్తుండటం తో ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని టిటిడి అదనపు ఇఒ చిరు మామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. ఎక్కడా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు.రాష్ట్రపతి పర్యటన విషయంపై ఏర్పాట్లు వసతి,దర్శనం ,భద్రత పై గురువారం తిరుమల పద్మావతివిశ్రాంతి భవనంలో టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎస్వీబిసి సిఇఒ ఫణికుమార్‌నాయుడు, సిఇ సత్యనారాయణ, అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, విఎస్ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, సురేంద్రతో కలసి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమావేశం నిర్వహించారు. రాష్ట్రపతి రెండురోజుల పర్యటనతో ఎటువంటి లోపం లేకుండా, పూర్తిస్థాయిలో సమగ్ర ఏర్పాట్లుచేయాలని ఆదేశించారు.

## అమరావతి ఔటర్‌రింగ్ రోడ్ నిర్మాణంలో ప్రభుత్వం కీలక అడుగు

### - భూ సేకరణ ప్రక్రియకు పల్నాడు జిల్లాలో గ్రామాలు, సర్వే నెంబర్లతో గెజిట్ ప్రచురించిన కేంద్రం - నెలాఖరులోపు మిగిలిన 5 జిల్లాల గెజిట్

**విజయవాడ,నవంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. జిల్లాల వారీగా భూ సేకరణకు కేంద్రం గెజిట్‌లు ప్రచురిస్తోంది. తొలుత పల్నాడు జిల్లా లోని ఆయా మండలాలు,గ్రామాలు,సర్వే నెంబర్లు, రైతుల పేర్లతో గెజిట్‌ను ప్రచురించింది. ఓఆర్ఆర్ ప్రాజెక్ట్‌కు భూసేకరణ చేయనున్నామని, ఆయా సర్వే నెంబర్లలో భూమి అవసరమవుతుందని తెలిపేలా గెజిల్ నోటిఫికేషన్ (3ఏ)లో పేర్కొంది. పల్నాడు జిల్లాలోని 2 మండలాల్లోని 12 గ్రామాల పరిధిలో చేపట్టబోయే భూసేకరణకు సంబంధించిన వివరాలు అందులో ఉన్నాయి. జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులు ఒకటి,రెండు రోజుల్లో గెజిట్ ప్రకటన రూపంలో పత్రికల్లో ఇవ్వనున్నారు. కలెక్టర్,ఆర్టీఓ,తహసీల్దారు కార్యాలయాల్లోనూ కాపీలను అందుబాటులోకి తేనున్నారు. అభ్యంతరాలు ఉంటే 21 రోజుల్లో భూసేకరణ అధికారికి తెలియచేస్తే పరిశీలించి నిర్ణయం తీసుకోనున్నారు. నెలాఖరులోపు మిగిలిన జిల్లాల్లో భూసేకరణ చేస్తారు,. అమరావతి ఓఆర్ఆర్ 6 వరుసలతో 190 కి.మీ నిర్మించనున్నారు. ఓఆర్ఆర్‌లో తెనాలి సమీపం లోని నందివెలుగు నుంచి చెన్నై-కోల్‌కత్తా హైవేలో కాజా వరకు 17.5 కి.మీ ఓ లింక్ రోడ్డు,నారా కోడూరు నుంచి గుంటూరు శివారు లోని బుడంపాడు వరకు 5.5 కి.మీ మరో లింక్ రోడ్డు నిర్మిస్తాఇందుకు ఎన్టీఆర్,ఏలూరు,కృష్ణా, గుంటూరు,పల్నాడు జిల్లాల పరిధిలోని 23 మండలాల్లోని 121 గ్రామాల్లో భూసేకరణ చేయనున్నారు. ప్రస్తుతం పల్నాడు జిల్లా గెజిట్ రాగా...ఏలూరు జిల్లాది ఈ వారంలో,మిగిలిన జిల్లాలవి ఈ నెలాఖరు లోపు ప్రచురణ కానున్నాయి.గెజిట్‌లో గ్రామాల పేర్లు,సర్వే నెంబర్లు,రైతుల పేర్లు ఉంటాయి.

సప సర్వే నెంబరులో ఎంత విస్తీర్ణం సేకరిస్తారనేది మాత్రం క్షేత్రస్థాయిలో సర్వే చేసి, పెగ్ మార్కింగ్ వేశాక తేలనుంది.

ఆ వివరాలతోనే 3డి నోటిఫికేషన్ జారీ చేస్తారు. కేంద్రం అమరావతి ఓఆర్ఆర్ ప్రాజెక్ట్‌కు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులిచ్చిన తర్వాత...3డి నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.

## రాష్ట్రంలో ఎస్ఎఇఎల్ రూ.22వేల కోట్ల పెట్టుబడులు

### భాగస్వామ్య సదస్సులో ఎంఒయూ కుదుర్చుకోనున్నట్లు వెల్లడి

**విజయవాడ,నవంబరు 6,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు, బయోమాస్,డేటా సెంటర్లు,పోర్టుల రంగాల్లో రూ.22వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రత్యక్షంగా 7వేల మందికి,పరోక్షంగా 70వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంది. విశాఖలో ఈ నెల 14,15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సులో ప్రభుత్వంతో పెట్టుబడుల ప్రతిపాదనలపై ఒప్పందన్ని కుదుర్చుకోనున్నట్లు తెలిపింది. ఎట్టుబడుల ప్రతిపాదనలు. మేరకు కడప, కర్నూలు జిల్లాల్లో 1,750 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజి సిస్టం(బెస్) ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రతిపాదన ఉంది. ఎన్‌హెచ్‌పీసీ,సెకి లింక్డ్ టెండర్లలో వాటిని సంస్థ దక్కించుకుంది. ఒక్కొక్కటి 25 మెగావాట్ల సామర్థ్యంతో 8 బయోమాస్ ప్లాంట్ల ఏర్పాటు.వాటి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు. రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ అవకాశాలు వినియోగించుకొని రూ.3వేల కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు మారిటైం రంగంలో లాజిస్టిక్స్‌ను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్ల పెట్టుబడితో పోర్టు ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటారు.

## వెంగళాయపాలెంలో కేంద్ర ప్రతినిధుల రాక ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

గుంటూరు క్రైమ్ ప్రభాతవార్త నవంబర్ 6: వెంగళాయపాలెం గ్రామంలోని మంచినీటి చెరువు వద్ద ఈ నెల11వ తేదీన జరగనున్న జాతీయ వాటర్ షెడ్,అమృత్ సరోవర్ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతినిధులు రానున్న సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ గురువారం పరిశీలించి భద్రత ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమానికి విచేయుచున్న



అతిధులకు, గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా భద్రత చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలియజేశారు.బారికేట్లు ఏర్పాటు చేయడమే కాకుండా ఈ కార్యక్రమానికి హాజరయ్యేవారికి ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. అదేవిధంగా లయోలా పాఠశాలలో జరగనున్న కార్యక్రమానికి కూడా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెనువెంట సౌత్ డీఎస్పీ భానోదయ,నల్లపాడు సీఐ వంశీధర్, ళీతీ సీఐ రాంబాబు ఉన్నారు.

## పరిశ్రమల స్థాపనకు మంచి అవకాశాలున్న ఆలోచనలను గుర్తించేందుకు అవుట్ రీచ్ కార్యక్రమం

**విజయవాడ,నవంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యాపారం, వాణిజ్యం పరంగా పరిశ్రమల స్థాపనకు మంచి అవకాశాలున్న ఆలోచనలను గుర్తించేందుకు అవుట్ రీచ్ కార్యక్రమాలను నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాక్టర్ జి. లక్ష్మీశ సూచించారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ విజయవాడ నగరంలోని ఎనికేపాడులోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) స్పోక్ కార్యాలయాన్ని బుధవారం సందర్శించారు. స్పోక్ ద్వారా కొనసాగుతున్న ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్ కార్యక్రమాలను సమీక్షించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్యూచర్ ఫౌండర్స్ (ప్రీ ఇంక్యుబేషన్ ప్రోగ్రామ్), లీడర్స్ లెన్స్ కార్యక్రమాల గురించి స్పోక్ బృందం కలెక్టర్ లక్ష్మీశకు వివరించింది. ప్రారంభ దశ వ్యవస్థాపకులు, స్థానిక వ్యాపారాలను శక్తివంతం చేయడం లక్ష్యంగా త్వరలో ప్రారంభించనున్న స్పార్క్ (ఎక్స్‌ప్లోరేషన్ ప్రోగ్రామ్), రైజ్అప్ ఎంఎస్ఎంఈ ప్రోగ్రామ్ గురించి కూడా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త లక్ష్యాల సాధనకు కృషిచేయాలని సూచించారు.

## వీరేపల్లి వద్ద రోడ్డు ప్రమాదం - డ్రైవర్ మృతి

**ఉలవపాడు (నెల్లూరు), నవంబర్ 6, ప్రభాతవార్త :** కావలి వెళ్తున్న పాల వ్యాను ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో పాల వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం ఉలవపాడులోని వీరేపల్లి జాతీయ రహదారి వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే. సంతమాగులూరు నుంచి కావలికి వెళ్తున్న పాలు వ్యాను వీరేపల్లి వద్దకు వచ్చేసరికి ఆగి ఉన్న లారీని వెనకవైపు నుంచి ఢీకొట్టింది. ఈ సంఘటనలో డ్రైవర్ మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. పాల వ్యాన్ లో ఇరుక్కుపోయిన మహేష్ ను స్థానిక పోలీసులు బయటకు తీసి ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పజెప్పారు. జరిగిన ప్రమాదంపై ఎస్సై అంకమ్మ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## విధుల్లో నిర్లక్ష్యం... పోలీస్ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

గుంటూరు క్రైమ్ ప్రభాతవార్త నవంబర్ 6: పోలీస్ వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా క్రమశిక్షణా రాహిత్య చర్యలు,అధికార దుర్వినియోగానికి పాల్పడిన పోలీసులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, సంబంధితులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు.నగరం పాలెం పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఎస్సై సలాం , హెడ్ కానిస్టేబుల్ రమేష్ (HC 1638) తమ అధికారిక విధుల్లో ప్రైవేట్ వ్యక్తుల జోక్యాన్ని అనుమతించి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు తేలింది.

వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియమావళి లోని నియమం 3 ను ఉల్లంఘించినందున, వారిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.అదే విధంగా పెదకాకాని పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ . సురేష్ కుమార్,హోంగార్డు హరీష్ బహిరంగ మద్యపానం చేస్తున్న వ్యక్తుల వద్ద నుండి రూ.3,000/ డిమాండ్ చేసి స్వీకరించినట్లు విచారణలో తేలడంతో, అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు నిర్ధారించి, వారిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిజాయితీ, ప్రజాసేవ అనే విలువలకు ప్రధమ స్థానం ఇచ్చి ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందించేందుకు జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బంది కృషి చేయాలని ఎస్పీ స్పష్టం చేశారు.

## వసతి గృహాల విద్యార్థులకు నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్

**విజయవాడ,నవంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్, ఏపీ టీడబ్ల్యూఆర్, ఎస్‌డబ్ల్యూ, టీబ్ల్యూ గురుకులాలు, వసతి గృహాల్లో ఇంటర్మీడియెట్ చదివి, నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని, అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా డీసీవో ఎ.మురళీకృష్ణ ప్రకటనలో తెలిపారు.

## రెడ్‌క్రాస్, మనోబంధు సేవలు ప్రశంసనీయం: కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,నవంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏ ఒక్క మానసిక రోగీ నిరాశ్రయులుగా రోడ్లపై ఉండకూడదని.. అందరూ సురక్షితంగా ఆసుపత్రుల్లో లేదా షెల్టర్ హోమ్స్‌లో ఉండాలనే లక్ష్యంతో రెడ్‌క్రాస్‌సొసైటీ, మనోబంధు సంస్థలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. రెడ్‌క్రాస్ సొసైటీ, మనోబంధు ఫౌండేషన్ ప్రతినిధులు, అధికారులతో కలిసి మానసిక ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని.. ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలను సమాజం సానుకూల దృక్పథంతో చూడాలని.. బాధితులను ఆదరించడం, వినడం, ప్రోత్సహించడం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.

## హ్యాండ్ బాల్ పోటీల్లో గుంటూరుజిల్లా జట్టు విజయం

తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 6 (ప్రభాతవార్త): పట్టణంలోని అమరావతి ప్లాట్స్ లోగల అన్నాబత్తుని సత్యనారాయణ ఇండోర్ స్టేడియం నందు జరుగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు గురువారంతో ముగిశాయి.ఈ పోటీల్లో గుంటూరు జిల్లా బాలుర హ్యాండ్ బాల్ జట్టు ఆల్రౌండ్ ప్రతిభను చాటి విన్నర్ గా నిలిచింది.ఈ సందర్భంగా విజేతలను మహేంద్ర మోటార్స్ ఏండి మధుసూదన రాజు,హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు, ఫెడరేషన్ కార్యదర్శి గోపి, ఆర్గనైజింగ్ కార్యదర్శి వివి కిషోర్ క్రీడాకారులను అభినందించారు.



నవంబర్ 8న వెయిట్ లిఫ్టింగ్ సెలక్షన్స్:వెయిట్ లిఫ్టింగ్ సబ్ జూనియర్స్,జూనియర్స్!! సీనియర్స్ విభాగాల జిల్లా స్థాయి సెలక్షన్స్ నవంబర్ 8వ తేదీన పట్టణంలోని అన్నాబత్తుని సత్యనారాయణ ఇండోర్ స్టేడియం నందు నిర్వహించనున్నట్లు గుంటూరు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతా మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ యొక్క డేట్ అఫ్ బర్త్,ఆధార్ కార్డు,ఐడి కార్డులతో రావాలని,అలాగే అర్హత పొందిన అభ్యర్థులు రాష్ట్రస్థాయి సెలక్షన్ కు ఎంపిక అవుతారని తెలిపారు.

## సచివాలయంలో సిబ్బంది ఎక్కడ?: కమిషనర్ ఆగ్రహం



తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 6 (ప్రభాతవార్త): పట్టణంలోని 31వ వార్డులో ఉన్న 36వ నెంబర్ సచివాలయాన్ని మున్సిపల్ కమిషనర్ రామ అప్పల నాయుడు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఉదయం 11 గంటల సమయంలో సచివాలయానికి వెళ్లిన కమిషనర్,తాళం వేసి ఉండటాన్ని గుర్తించి సిబ్బందిని పిలిపించి ప్రశ్నించారు. సచివాలయ సిబ్బంది అందరూ ఫీల్డ్ వర్క్ లో ఉన్నట్లు చెప్పగా,కనీసం ఒకరిద్దరైనా సచివాలయంలో అందుబాటులో ఉండాలి కదా అని ప్రశ్నించారు. ఇలా అయితే సమస్యల గురించి వచ్చే ప్రజలకు ఏం సమాధానం చెబుతామని, మరోసారి ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరిస్తూ వారిని మందలించారు.

## గల్లంతైన యువకుడి మృతదేహం గుర్తింపు



తెనాలి టౌన్ నవంబర్ 6 (ప్రభాతవార్త): మండల గ్రామమైన కొలకలూరుకి చెందిన బిటెక్ విద్యార్థి షేక్ ఖాజావలి(20) మృతదేహం గురువారం సాయంత్రం లభ్యమయింది. బుధవారం సాయంత్రం కొలకలూరు సమీపంలోని కొమ్మమూరు కెనాల్ లో దూకి ఆత్మహత్య ప్రయత్నం చేసిన ఖాజావలి ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు పోలీసులు ముమ్మురంగా గాలింపు చేపట్టారు ఖాజావలి మృతదేహం గుడివాడ సమీపంలో కొమ్మమూరు కెనాల్ లో గుర్తించి వెలికి తీశారు. ఖాజావలికి తల్లి తండ్రి ఇద్దరు చెల్లెళ్ళు ఉన్నారు. అతని మృతదేహం చూసి కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.ఖాజావలి బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. కాగా అదే గ్రామానికి చెందిన షేక్ మస్తురున్నసా(20)కూడా బుధవారం తన ఇంట్లో ఉరేసుకుని చనిపోవడం పట్ల వీరిద్దరికీ ప్రేమ వ్యవహారం ఏమైనా ఉండొచ్చు అని గ్రామస్తులు అనుమానం.ఏది ఏమైనా ఇద్దరూ చిన్న వయసులోనే మృత్యువుని కోరి తెచ్చుకున్నారని, బంధువులు గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## పారిశుధ్ధ కార్మికులకు సమదుస్తులు పంపిణీ



తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 6 (ప్రభాతవార్త):పురపాలక సంఘం ఆధ్వర్యంలో, పట్టణ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 301 మంది పారిశుధ్య కార్మికులకి యూనిఫామ్ పంపిణీ చేశారు. గురువారం పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పట్టణంలోని అన్ని డివిజన్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు,మున్సిపల్ చైర్మన్ తాడిబోయిన రాధిక మరియు కమిషనర్ రామ అప్పలనాయుడు, హెల్త్ ఆఫీసర్ ఏసుబాబు,చేతుల మీదుగా ఒక్కొక్క కార్మికుడికి రెండు జతల చొప్పున యూనిఫాం పంపిణీ చేశారు. అనంతరం చైర్మన్ రాధిక మాట్లాడుతూ,స్వచ్ఛతెనాలి సాధనలో,పారిశుధ్య కార్మికుల కృషి ఎంతగానో ఉందని, పట్టణ పరిశుభ్రత స్వచ్ఛత కార్యక్రమాల్లో వీరి పాత్ర ఎనలేనిదని,వారులేని పట్టణాన్ని ఊహించలేమని తెలియజేస్తూ,వారిని అభినందించారు.

## పార్టీ వార్డు కమిటీలపై కౌన్సిలర్‌కు తెలపరా? వైసిపి కౌన్సిలర్ సంధ్యారాణి ప్రశ్న



తెనాలి టౌన్ నవంబర్ 6 (ప్రభాతవార్త): కౌన్సిలర్ కి సమాచారం లేకుండా వార్డుకమిటీలు ఏర్పాటు సమంజసమా అంటూ,వైసిపి కి చెందిన 32వ కౌన్సిలర్ మాట్లపూడి సంధ్యారాణి,ఆగ్రహం వ్యక్తం చేశారు.వార్డుకమిటీలు నియమించిన వారిపై చర్యలు లేకపోతే రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని,నాకు సమాచారం లేకుండా వార్డులోకి వచ్చి సమావేశం నిర్వహించడం ఎంతవరకు సమంజసమని కౌన్సిలర్ మట్లపూడి సంధ్యారాణి అన్నారు.ఈ మేరకు ఆమె గురువారం మీడియాతో మాట్లాడారు.సమావేశం నిర్వహించిన వారికి ఏ అర్హత ఉందని అన్నారు.ఇదే విషయమై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని కలసి చర్యలు తీసుకోవాలని ఇన్చార్జ్ అన్నాబత్తుని శివకుమార్ ని కోరినట్లు చెప్పారు.జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లకపోతే వైసీపీ ప్రభుత్వంలో వైసీపీ కార్యకర్తలకు ఇచ్చిన నకిలీ పట్టాల విషయం బట్టబయలు చేస్తామని హెచ్చరించారు.అదేవిధంగా రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని పేర్కొన్నారు.

pnb Housing Finance Limited Ghar Ki Baat

అనుబంధం-IV-A - స్థిరాస్తి/లు యొక్క ఇ-వేలం బహిరంగ విక్రయ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 [illegible]

B.O. గుంటూరు: జిబి ప్రైమ్ 31-4-363, 1వ అంతస్తు, అరండల్‌పేట, 4వ లేన్, గుంటూరు-522002 ల్యాండ్‌మార్క్: హిల్స్ హస్పిటల్ ప్రక్కన. B.O. విజయవాడ: ఫ్లాట్ నం.39-3, 2వ అంతస్తు, ఎం.జి. రోడ్, కళ్యాణి షోరూమ్ దగ్గర, విజయవాడ-500010, ఆంధ్రప్రదేశ్

[illegible] M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible] www.pnbhousing.com [illegible]

| రుణం నెం./రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత/హామీదారు/ చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం & తేది (B) | స్వాధీనత యొక్క స్వభావం (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు ధర (RP) (E) | బయానా (RP లో 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేది (G) | బిడ్ ఇంక్రిమెంటల్ రేట్ (H) | తనిఖీ తేది మరియు సమయం (I) | వేలం తేది మరియు సమయం (J) | తెలిసిన భారాలు/కోర్టు కేసులు ఏవైనా ఉంటే (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/GNTR/0921/913744, [illegible] కోటేశ్వరరావు/ [illegible] B.O: గుంటూరు | రూ. 3793127.00 & 23.03.24 | భౌతికంగా స్వాధీనం | DIV నం.443/1A1, ఇ.నం.5-10, ASST నం.410, బందారుపల్లి, నల్లపాడు, గుంటూరు, బ్లాక్ నం.05, సచివాలయం రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005, గుంటూరు, ఇండియా | రూ. 1800000 | రూ. 180000.00 | 25.11.25 | రూ. 10000 | 12.11.2025 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం. | 26.11.2025 మ.02.00 గం. నుండి మ.3.00 గం. | తెలియదు |
| HOU/VJWD/0319/660349, కొటగడ సుధాకర్ T లోకేశ్వరి & 9669 ప్రొడక్షన్ హౌస్, B.O: విజయవాడ | రూ. 3872426.79 & 09.01.25 | భౌతికంగా స్వాధీనం | ఫ్లాట్ నం.505, 4వ అంతస్తు, వసంత రెసిడెన్సీ, ఇ.నం. 136/A, మంగళగిరి మునిసిపాలిటీ, గుంటూరు, మంగళగిరి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా-522503 | రూ. 3039000.00 | రూ. 303900.00 | 25.11.25 | రూ. 10000 | 12.11.2025 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం. | 26.11.2025 మ.02.00 గం. నుండి మ.3.00 గం. | తెలియదు |

* దీనికి తదుపరి వడ్డీ @18% P.A. [illegible] PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible] PNBHFL [illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 [illegible] M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ [illegible] www.bankeauction.com [illegible] 9948562888/7428193765/9392320800, టోల్ ఫ్రీ నం.1800 120 8800, ఇ-మెయిల్: auction@pnbhousing.com లేదా www.pnbhousing.com సంప్రదించగలరు.

ప్రదేశము: గుంటూరు, తేది: 06.11.2025

సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


గొప్ప మనస్సుగలవారు ఆశయాల గురించి చర్చిస్తారు. మామూలు మనస్సున్నవారు సంఘటనలను గురించి చర్చిస్తారు. సంకుచిత మనస్కులు మనుషుల వ్యక్తిగత జీవితాలు, లోటుపాట్లు గురించి చర్చిస్తారు.

-ఐ.జాన్సన్

# పటిష్టమైన విత్తన చట్టమెప్పుడు?

బాధపడడమే తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాటలుపడుతున్నారు. తమ కెంతటి నష్టం జరిగినా ఎవ్వరు, ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లికుళ్లి మనసులో బాధపడి, చివరకు ప్రాణత్యాగం చేయడానికి అయినా సిద్ధపడతారు తప్ప తమను దగా చేసినవారిపై కక్ష కట్టి దాడులు చేసేందుకు సాహసించకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా, దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ కర్మకు తామే బాధపడుతూ మౌనరోదనతో ఇంటి ముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు,నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకుస్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అవి అక్కడక్కడ అప్పటికప్పుడు జరుగుతున్నాయే తప్ప సంఘటితంగా జరుగుతున్న సందర్భాలు లేవని చెప్పొచ్చు. ఆరుగాలం అష్టకష్టాలు పడి తెచ్చిన పంటలను అమ్ముకోవడంలో వారుపడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. దేశంలో చూసినా అధికశాతం మార్కెట్ యార్డుల్లో దళారులే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలను నిర్ణయించడంలో దగా, ఒక్కటేమిటి ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉంటున్నారు. రైతులు మోసాలకు గురవుతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్టే ఈదళారీ వ్యవస్థ ఉన్నంత కాలం రైతులకు ఈ బాధలు తప్పవు. విత్తే దగ్గర నుంచి విక్రయించేవరకు అన్ని స్థాయిల్లో దగా జరుగుతున్నది. దీనిని నిరోధించేందుకు పాలకులుఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా ఆశించినఫలితాలు కన్పించడం లేదు. వ్యవసాయానికి మూలం విత్తనాలు.ఆ విత్తనాలే నకిలీవో, నాసిరకం అయితే రైతులు కుప్పకూలిపోతారు. నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను నిలువునా మోసం చేసినవారిని ఏ పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తి లేదని, పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటలా వెనక్కి పంపేందుకు వెనుకాడమని హెచ్చరికల మీద హెచ్చరికలు పాలకులు చేస్తున్నా ఈ నకిలీ విత్తన వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో లేవు. యేడాది యేడాదికి నకిలీ విత్తనాల వ్యాపారం దేశవ్యాప్తంగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్లను దృష్టిలో ఉంచుకొని పత్తికి మంచి ధర వస్తుందనే అంచనాలతో ప్రభుత్వాలు కూడా పత్తి సాగును ప్రోత్సహిస్తున్నాయి. డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని రకరకాల విత్తనాలు భారీ ఎత్తున సరఫరా అవుతున్నాయి. రసీదులు, బిల్లులు ఎలాంటి ఆధారాలు లేకుండా వేలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెలుగు రాష్ట్రాలకు చేరుకుంటున్నాయి. వీటికి రైతులు అడిగిన ఎలాంటి రసీదులు కానీ, ఆధారాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ వ్యాపారం బాహాటంగా జరుగుతున్నా, అధికారులకు అందరికి తెలిసినా, మౌనంగా ఉండిపోతున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు అన్నదాతలనే సముదాయించి రాజీమార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఎక్కడో మారుమూల గ్రామాల్లో ఈ నకిలీ వ్యాపారం జరగడం లేదు. అన్ని నగరాల్లో, పట్టణాల్లోనూ బాహాటంగానే జరుగుతున్నాయి. ఈ ఖరీఫ్‌లో కూడా పెద్దఎత్తున నాసిరకం కూరగాయల విత్తనాల కొని రైతులు మోసపోయారు. రాబోయే రబీలో పరిస్థితి ఎలా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనికితోడు కృత్రిమ డిమాండ్‌ను సృష్టించి ఇష్టానుసారంగా రేట్లు పెంచుతున్నారు. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యా ఈ నాసిరకం విత్తనాల వ్యాపారంపై ఆధారపడక తప్పడం లేదు. ఈ వ్యాపారాన్నిఅడ్డుకునేందుకు గత రెండు,మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా, వ్యవసాయ అధికారు లన్నా పాలకులు చేసే హెచ్చరికలు అన్నా భయభక్తులు లేకుండాపోయాయి. ఎందుకు ఇతర కారణాల కంటే విత్తన చట్టమే రైతుల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉండడం వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తున్నది. కొత్త పటిష్టమైన చట్టం కావాలని ఏనాటి నుంచో రైతులు కోరుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. మనదేశంలో విత్తన చట్టం 1966 నాటిది. 1983లో విత్తన నియంత్రణ ఉత్తర్వులను అప్పటి కేంద్రప్రభుత్వం జారీ చేసింది. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు 1986లో మరొక చట్టాన్ని తీసుకువచ్చారు. ఇక నకిలీ,నాసిరకం విత్తనాలు పెద్ద ఎత్తున మార్కెట్లో వస్తున్న విషయాన్ని గుర్తించి ధృవీకరణ ప్రాధాన్యాన్ని గుర్తించిన పాలకులు 2016లో విత్తన సేంద్రీయ ధృవీకరణ ప్రాధికార సంస్థను ఏర్పాటుచేశారు. విత్తన పంటలను మూడు నుంచి నాలుగుసార్లు తనిఖీ చేయాలనే నిబంధనను విధించారు. పంట కోత తర్వాత పరిశ్రమల్లో శుద్ధి చేసిన విత్తనాలను, నమూనాలను తీసి ప్రయోగశాలలో నాణ్యతను పరిశీలించాలి. నాణ్యమైనవిగా తేలిన తర్వాత వాటికి ధృవీకరణ పత్రం ఇచ్చి విడుదల చేయాలి. కానీ ఈ ప్రక్రియ అంతా సక్రమంగా జరగడం లేదనే విషయం తెలియందికాదు. మనదేశానికి సేద్యమే జీవనాధారమన్న వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ మేరకు పాలకులు అడుగులు వేయాలి. ముందుగా అన్నదాతలను దగాచేస్తున్న ఈనకిలీ,నాసిరకం వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలి. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని వాచావాత్సల్యం చూపడం కావాల్సింది చేతల్లో చూపాలి.

చీకటిలో ఉన్నప్పుడు తచ్చాడి వెలుగు కోసం ప్రయత్నించాలి గాని, ఎవరో వెలుగును ప్రసాదిస్తారని ఉన్న చోటనే ఉండకూడదు.



జి.ముర్రే

దుష్టులకు బలం హింస, రాజులకు రక్షించడమే బలం, గుణవంతులకు సహనమే బలం.



హెచ్. లాంగ్‌ఫెలో

# డిజిటల్ మోసాలకు అప్రమత్తతే ఆయుధం

**సైబర్ మోసగాళ్లపై కఠిన మైన శిక్షలు విధిస్తూ, వారి ఆర్థిక లావాదేవీలను తక్షణం ఫ్రీజ్ చేసే చట్టపరమైన విధానాలు రూపొందించాలి. సిబిఐ, సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీలు కలిసి విభిన్న రాష్ట్రాల్లో జరి గిన కేసులను సమగ్రంగా దర్యాప్తు చేయాలి. చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. మోసానికి గురైన వెంటనే డయల్ 1930 లేదా 100 కు సమాచారం ఇవ్వాలి.గుర్తు తెలియని లింకులు క్లిక్ చేయకూడదు.వాట్సా ప్ లేదా మెయిల్ ద్వారా వచ్చిన తిశిరీ ఫైళ్లను తెరవకూడదు. సాంకేతిక సదుపాయా లు ఎంత పెరిగినా, మనజాగ్రత్తే చివరి రక్షక కవచం. డిజిటల్ అప్రమత్తత అనే ఈ సంస్కృతి ప్రతి ఇంటి నుంచి మొదలవ్వాలి. సైబర్ నేరాలు యుద్ధం మాదిరిగా మారు తున్నాయి. కానీ ఆయుధం అవసరం లేదు. అవగాహన, అప్రమత్తత, ధైర్యం చాలు. ప్రజలు తమ వ్యక్తిగత సమా చారం కాపాడుకుంటే, ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తే, ఈ మోసాలు ముగుస్తాయి. డిజిటల్ మోసాలపై అప్రమత్తతే అసలైన రక్షణ.**



మేకిరి దామోదర్

సైబర్ నేరాలు రూపాంతరం చెంది డిజిటల్ అరెస్ట్ పేరుతో దోపిడీలు తారాస్థాయికి చేరాయి. ఎంతగా అంటే? ఉన్నతవిద్యావంతులు, వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులు, చివరికి బ్యాంకు అధికారులు సైతం వారి వలలో పడి డబ్బులు కోల్పోయి విలవిలాడుతున్నారు. నేరగాళ్లు వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించి, మానసికంగా బెదిరిస్తూ బురిడీ కొడుతున్నారు. ఈ విధంగా డిజిటల్ అరెస్టుల ఘటనలు నానాటికి పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో సైబర్ నేరాలపై ప్రజాచైతన్యం, అవగాహన పెరగాలి. పోలీసులు ఎప్పుడూ వీడియో కాల్స్‌లో అరెస్టులు చేయరని, డబ్బులు బదిలీ చేయమని బెదిరించరని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండటం అత్యవసరం. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సైబర్ నేరాలపై ఉక్కు పాదం మోపాలి. అప్రమత్తతే ప్రజా ఆయుధం. మన దేశంలో జరుగుతున్న సైబర్ నేరాలు డిజిటల్ అరెస్టుల మోసాల తీవ్రత పరిశీలిస్తే ఆధునిక టెక్నాలజీ మూలంగా డిజిటల్ యుగం మన జీవితంలో సౌలభ్యాన్ని తెచ్చింది. కానీ అదే సాంకేతికత ఇప్పుడు మోసాలకు, ఆర్థిక నష్టాలకు కారణమవుతోంది. వాస్తవంగా ఆధునిక టెక్నాలజీ సామాన్యుడి ప్రగతికి, జీవన విధానం మెరుగుదలకు తోడ్పడితేనే దానికి సార్థకత. ప్రస్తుతం దీనికి విరుద్ధంగా టెక్నాలజీని వాడుకొంటూ నేరాలకు పాల్పడుతున్నారు. అలా సైబర్ నేరాల కొత్త రూపమే డిజిటల్ అరెస్టులు. మనసులనూ, మనీని కూడా కబళిస్తోంది. ఇలాంటి మోసాల నుంచి మనం రక్షించుకునే ఆయుధం ఒక్కటే అప్రమత్తత. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు భయానకర స్థాయికి చేరాయి. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ పేరిట జరుగుతున్న మోసాలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఖాకీ బట్టలు వేసుకొని వీడియో కాల్స్ చేస్తూ, మీరు ఉగ్రవాదులతో సంబంధం కలిగారు, మాదకద్రవ్యాల కేసులో పేరు వచ్చింది, మనీలాండరింగ్‌లో పాలుపంచుకున్నారు అంటూ భయపెట్టేముఠాలు పౌరుల బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నాయి. జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టలకు డిజిటల్ అరెస్టులపై




2022లో డిజిటల్ అరెస్ట్ మోసాలపై39,925 ఫిర్యాదులు నమోదైతే,2024లో అలాంటివి 1.23 లక్షలకు పెరిగాయి. బాధితులు కోల్పోయిన సొమ్ము విలువ రెండు సంవత్సరాల్లో 21 రెట్లు పెరిగింది. ఈ ఏడాది మొదటి రెండు నెలల్లోనే 17,718 కేసులు నమోదవడం చూస్తుంటే, నేరగాళ్ల ఎంతగా చెలరేగిపోతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఉన్నత విద్యావంతులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, బ్యాంక్ అధికారులు కూడా ఈ వలలో చిక్కుతున్నారు. నకిలీ గుర్తింపులు, ఫోర్జరీ పత్రాలు, వాయిస్ క్లోనింగ్, సాంకేతిక నైపుణ్యంతో ఈ ముఠాలు నేరాలను కొత్త రూపంలో తీవ్ర స్థాయికి తీసుకెళ్తున్నాయి. బాధితులు ఆర్థిక నష్టంతో పాటు మానసికంగా కూడా కృంగిపోతున్నారు. ప్రత్యేకించి పెన్షనర్లు పెద్దగా ప్రభావితమవుతున్నారు. లైఫ్ సర్టిఫికెట్, పింఛన్ వెరిఫికేషన్ పేరిట వివరాలు సేకరించి మోసాలు చేస్తున్నారు. టెక్నాలజీ అవగాహన తక్కువగా ఉండటంతో వారు సులభంగా వలలో పడుతున్నారు. ఈ డిజిటల్ మోసాలపై ప్రధాన ఆయుధం అప్రమత్తత. ప్రభుత్వం, పోలీసులు, ప్రజలు ముగ్గురి సమన్వయం ద్వారానే మూలాలు గుర్తించి దీన్ని సమూలంగా అరికట్టవచ్చు. టీవీ, రేడియో, సోషల్ మీడియా ద్వారా డిజిటల్ అరెస్టులు చట్టంలో లేవు అనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి. అపరిచిత నంబర్ల నుంచి వచ్చే కాల్స్, వీడియో కాల్స్, ఓటిపిలు, ఆధార్ వివరాలు పంచకూడదు. బ్యాంకులు, ప్రభుత్వాల సమన్వయంతో బ్యాంకులు తమ వినియోగదారులకు కాలానుగుణంగా సైబర్ సేఫ్టీ అలర్ట్స్ పంపాలి. ప్రభుత్వ సంస్థలు ప్రజా స్థాయిలో సైబర్ అవగాహన శిబిరాలు నిర్వహించాలి. సైబర్ మోసగాళ్లపై కఠినమైన శిక్షలు విధిస్తూ, వారి ఆర్థిక లావాదేవీలను తక్షణం ఫ్రీజ్ చేసే చట్టపరమైన విధానాలు రూపొందించాలి. సిబిఐ, సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీలు కలిసి విభిన్న రాష్ట్రాల్లో జరిగిన కేసులను సమగ్రంగా దర్యాప్తు చేయాలి. చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. మోసానికి గురైన వెంటనే డయల్ 1930 లేదా 100 కు సమాచారం ఇవ్వాలి.గుర్తు తెలియని లింకులు క్లిక్ చేయకూడదు.వాట్సాప్ లేదా మెయిల్ ద్వారా వచ్చిన తిశిరీ ఫైళ్లను తెరవకూడదు. సాంకేతిక సదుపాయాలు ఎంత పెరిగినా, మనజాగ్రత్తే చివరి రక్షక కవచం. డిజిటల్ అప్రమత్తత అనే ఈ సంస్కృతి ప్రతి ఇంటి నుంచి మొదలవ్వాలి. సైబర్ నేరాలు యుద్ధం మాదిరిగా మారుతున్నాయి. కానీ ఆయుధం అవసరం లేదు. అవగాహన, అప్రమత్తత, ధైర్యం చాలు. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం కాపాడుకుంటే, ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తే, ఈ మోసాలు ముగుస్తాయి. డిజిటల్ మోసాలపై అప్రమత్తతే అసలైన రక్షణ. •

# ఆడపిల్లలపై అరాచకాలను ఆపలేమా?

బి. మధుసూదనరెడ్డి

ఈ మధ్య కాలంలో అన్నెం పున్నెం ఎరుగని బాలికలపై అత్యాచారాల పరంపర నిరాటంకంగా కొనసాగిపోతుండటం ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ,తీవ్ర కళంకం వంటిది. మొన్నటికీ మొన్న తిరుపతి జిల్లాలో మూడున్నరేళ్ళ బాలికపై అత్యాచార ఘటనను మరువక ముందే సోమవారం నాడు మరో మైనర్ బాలికపై ఓ అత్యంత దారుణమైన ఘట్టం చోటు చేసుకోవడం అనేది ఎంతైనా తీవ్ర ఆందోళన కలిగించే విషయం. తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలం యల్లమంద దళితవాడకు చెందిన జెడ్పి హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న 14 ఏళ్ల బాలిక పాఠశాల ముగిసిన తరువాత ఇంటికి నడుచుకుంటూ బయలుదేరిన సందర్భంలో వెనుక వైపునుంచి పల్సర్ బైక్ పై వచ్చిన ఇద్దరు దుండగులు బాలికను అడ్డగించడమే కాదు ఆ బాలికను పొట్టపై కాలితో తన్ని, అపై చాకుతో దాడి చేసి మత్తు మందు కలిపిన నీటిని ఆ బాలికతో తాగించి ఆ తర్వాత ముళ్లపొదల్లోకి తీసుకెళ్లి ఆ బాలికపై లైంగిక దాడికి పాల్పడటం అనేది ఎంతటి దుర్మార్గపు, కిరాతక చర్యో తలుచుకుంటేనే ప్రతి మానవతావాది హృదయం తరుక్కుపోతుంది. వారి గుండెలు జలదరిస్తాయి అనే మాట ఎవ్వరూ కాదనలేని నగ్న సత్యం. అయితే ఈ ఘోర ఉన్మాద ఘటన జరిగిన విషయం ఏమి తెలియని ఆబాలిక తండ్రి పాఠశాల వదిలి సాయంత్రం అవుతున్నా తమకూతురు ఇంటికి రాకపోవడంతో అతను కంగారుపడి ఆ బాలిక కోసం పాఠశాల అంతా గాలించి ఎక్కడా లేకపోవడంతో వెతకడం ప్రారంభించి చివరకు గ్రామానికి సమీపంలోని ముళ్లపొదల్లోంచి మూలుగు వినిపించడంతోనే ఏదో కీడు తమ బాలికకు జరిగిందని అనుమానించి తక్షణమే లోనికి వెళ్ళి చూసేసరికి ఆ బాలిక తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో ఉండటాన్ని చూసి ఆ బాలిక తండ్రి అత్యంత తీవ్రంగా చలించిపోయిన తీరుతెన్నులు,ఓ తండ్రిగా ఆయన పడిన ఆవేదన,ఆ బాలికకు ఎదురైనా కడు దయనీయ పరిస్థితి మరే ఆడపిల్ల తండ్రికి కూడా రాకూడదు అనే మాటలో ఎంతో వాస్తవం దాగి వుంది.అదేమాదిరి అన్నెం పున్నెం ఎరుగని ఆ బాలికపై ఏ మాత్రం జాలి,దయ,కరుణ అనేవి



ఏ మాత్రం చూపకుండా అత్యంత అమానుషంగా, రాక్షసత్వంతో ఓ క్రూర మృగం కంటే హీనంగా వ్యవహరించిన ఆ ఇద్దరు నరరూప రాక్షసులను,కామాంధులను తక్షణమే అరెస్టు చేసి అత్యంత కఠినంగా శిక్షించాల్సిన గురుతర బాధ్యత అటు పోలీసు డిపార్ట్మెంట్ వారిపై,ఇటు న్యాయ శాఖ వారి భుజస్కందాలపై ఎంతైనా వుంది. ఏదిఏమైనా మన కేంద్ర ప్రభుత్వం వారు, న్యాయ శాఖ వారు మైనర్ బాలికలపై నిత్యం జరుగుతున్న ఇలాంటి అమానుష అత్యాచార ఘటనలకు,లైంగిక దాడులకు ఎలాగైనా చెక్ పెట్టడానికి, చరమ గీతం పాడేందుకు ఎన్ని కఠినమైన చట్టాలు అమలులోకి తెస్తున్నా అవి బూడిదలో పోసిన పన్నీరుగా మారిపోతుండటం ఈ యావత్ సమాజానికి సంబంధించి చాలా బాధాకరమైన విషయం. ఇలా జరుగడానికి ప్రధాన కారణం చట్టాలలో వున్న బలహీనతలు, లొసుగులే. ఎందుకంటే వీటిని ఆధారంగా చేసుకొని రేపిస్టులు తమకున్న రాజకీయ పలుకుబడి, పరపతి, డబ్బును ఉపయోగించి తమకు పడే శిక్షల నుంచి తప్పించుకొని యధేచ్ఛగా బయటపడుతుండటం కూడా ఇలాంటి క్రూర లైంగిక దాడులు పదే పదే జరుగడానికి కారణభూతమవుతున్నాయి అనే మాట అక్షర సత్యం. ఏమైనా ఇప్పటికైనా మన కేంద్ర ప్రభుత్వం వారు, పోలీసు, న్యాయశాఖ వారు మరింతగా అప్రమత్తంగా, అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించి బాలికలపై లైంగిక దాడులకు పాల్పడే వారిలో ఏ ఒక్కరూ కూడా చట్టం నుంచి తప్పించుకోకుండా వారికి కఠిన కారాగార శిక్షలు అమలు అయ్యేలా అత్యంత చిత్తశుద్ధితో,ఎనలేని అంకితభావంతో వారు అవిరళ కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. అలా చేయకపోతే మాత్రం ఆడపిల్లలను కన్న ప్రతి తల్లిదండ్రులు కూడా బడి ఈడు వచ్చిన తమ బాలికలను పాఠశాలలకు పంపించాలంటేనే తీవ్ర భయాందోళనకు గురయ్యే పరిస్థితులు ఉత్పన్నం అవ్వడం తథ్యం అనే మాట సత్య దూరం కాదు.ఎందుకంటే బాలికలపై ఇలాంటి కిరాతక, పైశాచిక చర్యలు పదే పదే జరగడం మూలాన ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని యావత్తు ప్రజలు ఇది ప్రజాస్వామ్యమా? లేక ఆరాచకస్వామ్యమా? అని తమలో తాము ప్రశ్నించుకుంటారు అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. మానవత్వం వర్ధిల్లాలి! రాక్షసత్వం నశించాలి!. •

# ప్రజావాక్కు



## మద్యనిషేధంపై అవగాహన పెంచాలి

**భారతదేశం** వంటి విభిన్న సాంస్కృతిక దేశంలో మద్యం వినియోగం ఎప్పటి నుంచో సామాజిక, ఆరోగ్య, ఆర్థిక సమస్యలకు మూలమై ఉంది. మద్యం తాగడం వ్యక్తిగత నిర్ణయమని కొందరు అంటారు,కానీ దానిప్రభావం సమాజంపైతీవ్రమైనది.గృహహింస, రోడ్డుప్రమాదాలు, ఆరోగ్య సమస్యలు, పేదరికం మద్యాసక్తి వల్లే పెరుగుతున్నాయి. మద్యం వ్యసనం మన సమాజాన్ని నిశ్శబ్దంగా కరిగిస్తున్న రుగ్మత. ప్రతి సంవత్సరం వేలాది మంది కాలేయ వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలతో మరణిస్తున్నారు.కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి, పిల్లలు విద్యకు దూరమవుతున్నారు. అయినా మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయం కారణంగా ప్రభుత్వాలు పూర్తిగా నిషేధించడంలో వెనుకడుగు వేస్తుంటాయి. కానీ ఆర్థిక లాభం కన్నా ప్రజల ఆరోగ్యం, సామాజిక శాంతి ముఖ్యమైనవి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఆర్భాటపు ప్రచారం

**జిఎస్టీ** తెచ్చి గత పదకొండేళ్ల నుంచి ప్రజల నుంచి పన్నుల రూపంలో 200 కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసినకేంద్రసర్కార్ ఏకారణంచేతనో హఠాత్తుగా వస్తువుల మీద పన్నులు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ప్రకటన వెలువడిన మరుసటి రోజు నుంచే ధరలన్నీ తగ్గిపోయినట్టు ప్రజలు తగ్గిన ధరలకే పెద్దఎత్తున నిత్యావసరాలు, మందులు కొనుగోలు చేస్తూ సంతోష పడుతున్నారని వారి మొహాలలో ఆనందపు వెలుగులు విరజిమ్ముతున్నాయని ప్రభుత్వం ప్రచారం చేయడం మొదలుపెట్టింది. అయితే ధరలు తగ్గిన మాట నిజమేనని కాని కొత్త సరుకు వచ్చే వరకు పాత ధరలకే విక్రయాలు చేస్తున్నారు.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## బస్‌పాస్‌ల జారీ వేళలు మార్చాలి

**బస్సుపాస్‌లుఇచ్చే** సమయపాలన ఉదయం 6 గంటలకు ప్రారంభం చేసి రాత్రి 9 గంటల వరకు ఇవ్వాలి. నిత్యం బస్సులలో ప్రయాణం చేసే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, కూలీలకు ఉపయోగం ఉండే సమయం ఉండాలి.వీరుప్రయాణం చేసేసమయంలోకౌంటర్ మూసి ఉండడం జరుగుతుంది. సమయ పాలన సరి చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## జాగ్రత్తే జీవరక్షణ

**మన దేశంలో** రోడ్డు ప్రమాదాల సంఖ్య, వాటి కారణంగా జరుగుతున్న ప్రాణనష్టం ఇటీవల మరింత విపరీతంగా మారింది. చిన్న తప్పిదం, ఒక క్షణిక నిర్లక్ష్యం కూడా ఒక కుటుంబం జీవితాన్ని మార్చివేయగలదు. రోడ్డు ప్రమాదాలు సాధారణంగా ఒక్కొక్క కారణం వల్లనే కాకుండా పలు అంశాల సమ్మేళనంతో కలిగే భయంకర పరిణామాలు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, భారతదేశంలో రోడ్డుప్రమాదాలు సంవత్సరం నుంచి సంవత్సరం పెరుగుతున్నాయి. 2022 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 1,68,491మంది ప్రాణాలు కోల్పోయారు. 2024 నాటికి ఈ సంఖ్య మరింత పెరిగి సుమారు 1,80,000మందికు చేరింది. ఈ సంఖ్యలు రోడ్డు ప్రమాదాలు ఒకజాతీయ సమస్యగా మారుతున్నాయని స్పష్టంగా చెబుతున్నాయి. రాష్ట్రాల వారీగా చూస్తే ఉత్తరప్రదేశ్‌లో 24,118మంది,తమిళనాడులో 2025 జనవరిలోనే 1,295 మంది రోడ్డు ప్రమాదాలలో చనిపోయారు. తెలంగాణలో కూడా ప్రతీ సంవత్సరం వందలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## మంచి వారికే టికెట్

**జూబ్లీహిల్స్** ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ గెలవకుంటే ఆ పార్టీపై విమర్శలు తారాస్థాయికి చేరుకుంటాయి. కె.టిఆర్ తన నోటికి మరింత పదును పెడతారు. ఉప ఎన్నికలో తన పార్టీని గెలిపించుకోలేకపోయిన అసమర్థుడు రేవంత్‌రెడ్డి అని ఇదేకాదు మరో పదిస్థానాలకు కూడా త్వరలో ఉప ఎన్నికలు జరుగుతాయని ఆ స్థానాల్లో కూడా ఇవే ఫలితాలు వస్తాయని ఓటమికి నైతిక బాధ్యత వహించి ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని కెటిఆర్ అనకుండా ఉండరు. అలా జరగకుండా ఉండాలంటే ప్రజల్లో మంచి వాడని పేరున్న వాడిని, నియోజక సమస్యలు క్షణంగా తెలిసి ఉన్న వారికి తప్పక గెలుస్తారనే అభ్యర్థినే ఎంపిక చేసి రంగంలోకి దించాలి.

-మిథునం, హైదరాబాద్

## నివారణ చర్యలు చేపట్టాలి

**రోడ్డు ప్రమాదాల** నివారణకు సత్వరమే రోడ్లపై గుంతలు పూడ్చాలి, వాహనాలకు స్పీడ్ లిమిట్ ఏర్పాటు చేయాలి. మూల మలుపుల దగ్గర సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. రోడ్ల విస్తరణ చేపట్టాలి. బస్సుల్లో కూడా సీటు బెల్టులు ఏర్పాటు చెయ్యాలి. అన్నిబస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఉండాలి.

-పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

# జీవిత పాఠాలను నేర్పుతున్న పేదరికం

డా. చిటికెన కిరణ్‌కుమార్

పేదరికం అనేది మనుష్య జీవితంలోని కఠినమైనసత్యం. అది ఒకరికి బాధగా, మరొకరికి బోధగా మారుతుంది. కానీ నిజంగా పేదరికం వెనుక దాగి ఉన్న గౌరవాన్ని గమనించగలిగితే,మనం జీవన విలువను మరో కోణంలో చూడగలుగుతాము. పేదరికం అనేది కేవలం ఆర్థిక లోపం కాదు, అది మనిషి మనసు ఏ స్థాయిలో సహనం, కృషి, నిబద్ధత చూపుతుందో పరీక్షించే దశ. ఆ పరీక్షను గెలిచినవాడు సంపద లేకపోయినా గొప్పవాడే. పేదరికం మనిషి జీవితంలో కొన్నిసార్లు గురువులా మారుతుంది.అది కష్టాన్ని నేర్పుతుంది, విలువను తెలియజేస్తుంది. ఆకలిని తట్టుకోవడం ద్వారా తృప్తి విలువ తెలుస్తుంది. అవసరాన్ని అర్థం చేసుకోవడం ద్వారా ఇతరుల బాధ కూడా మనసుకుతాకుతుంది. పేదరికం మనిషి మనసులో దయ అనే విత్తనాన్ని నాటుతుంది. ధనం లేకున్నా హృదయం ధనవంతమైపోయే అద్భుత శక్తిఅదే. మన గ్రామీణ జీవితంలో ఇలాంటి పేదరికపు గౌరవం తరచూ కనిపిస్తుంది. రోజంతా పొలంలో పని చేసి రాత్రి ఒక తృప్తి భోజనం చేసిన రైతు, కష్టంతో చదివి కుటుంబాన్ని నిలబెట్టిన విద్యార్థి, దుస్తులు చిరిగినా మనసు సజ్జనతతో నిండిన అమ్మాయి వీరంతా పేదరికంలో జీవిస్తూ గౌరవాన్ని కాపాడిన మనుషులు. వాళ్ల వద్ద విలాసం లేదు కానీ విలువ ఉంది. వాళ్లు ఎవరికి హాని చేయకుండా, ఎవరి హక్కు దోచుకోకుండా జీవిస్తారు. అది నిజమైన గౌరవం. ధనం ఉన్నవాడి దగ్గర గర్వం ఉంటే, పేదరికంలో ఉన్నవాడి దగ్గర గౌరవం ఉంటుంది. పేద మనిషి తల వంచకపోవడం అంటే అతనిలో ఉన్న ఆత్మగౌరవం. ఆకలిని తట్టుకుంటాడు కానీ అబద్ధం చెప్పడాన్ని తట్టుకోడు. కష్టంతో సంపాదించిన రొట్టె అతనికి మధురమైనది, ఎందుకంటే దానిలో అతని గౌరవం దాగి ఉంటుంది. దానం కోరడం కంటే శ్రమతో సంపాదించడం అతనికి ఆనందం. పేదరికం మనిషి మనసుని బలంగా చేస్తుంది. అది జీవితాన్ని అర్థం చేసుకునే పాఠం. ద్రవ్య సంపద లేకున్నా పేదమనిషి హృదయంలో మానవత్వం, నిబద్ధత, సహనం వంటి విలువలు మెదులుతాయి. అవే అతని అసలైన సంపద. ఈ ప్రపంచంలో పేదరికం తొలగిపోవాలని మనంకోరుకుంటాం, కానీ దాని ద్వారా పుట్టిన ఆత్మగౌరవం మాత్రం ఎప్పటికీ నిలిచి ఉండాలి. పేదరికం మనిషిని విలువైన అనుభవాలతో నింపుతుంది. ఎవరిపై ఆధారపడకుండా నిలబడటం, ప్రతి కూలతలోనూ మనసును నిలబెట్టుకోవడం, తక్కువలో సంతోషం కనుగొనడం ఇవి పేదరికం నేర్పిన పాఠాలు. దానికి గురైనవారే ఇతరుల కష్టాన్ని సులభంగా అర్థం చేసుకుంటారు. ధనవంతుడికి కావాల్సినది విలాసం అయితే, పేదవాడికి కావాల్సినది గౌరవం. ఆ గౌరవం అతనికి జీవితానుభవం ఇచ్చిన బహుమతి. ఒక తల్లి తన పిల్లలకు అరిటాకులో భోజనం పెట్టినప్పుడు, అది ప్రేమతో కలిసిన పేదరికపు సౌందర్యం. ఒక తండ్రి పగలంతా కష్టపడి ఇంటి ముందర చిరునవ్వుతో నిలబడినప్పుడు,అది గౌరవం. పేదరికం ఇలాంటి ప్రశాంతమైన గౌరవాన్ని కలిగిస్తుంది. ఈ గౌరవం నోట చెప్పలేనిది, అది కేవలం మనసులో అనుభూతి చెందవలసినది. పేదరికం అంటే కొంతమంది దురదృష్టంగా భావిస్తారు.కానీ నిజానికి అది మనిషి మానసిక సంపదనుపెంచే శక్తి. అది మనసును చైతన్యపరుస్తుంది. మనం కలలకోసం పోరాడటానికి ప్రేరణ ఇస్తుంది. ధనవంతుడు సుఖంతో



ఉండవచ్చు కానీ పేదవాడు ఆశతో జీవిస్తాడు. ఆ ఆశేఅతని జీవితాన్ని ముందుకు నడిపిస్తుంది. మన సంస్కృతిలో పేదరికం ఎప్పుడూ అవమానంగా చూడబడలేదు. పేదవాడికీ గౌరవం ఉండాలి అనే భావన మన పూర్వీకుల తాత్వికతలో ఉంది. పేదరికం అనేది మనిషిని మట్టిలో కలిపే కాదు,నేల వాసన నేర్పే అనుభవం. ఒక పేదవాడు కూడా సత్యంకోసం నిలబడి, తన కృషితో గెలవగలడని మన సాహిత్యం ఎన్నోసార్లు చూపింది.సంపద ఉన్నవాడి చేతిలో అధికారం ఉండొచ్చు కానీ పేదవాడి చేతిలో జీవన బలమే ఉంటుంది. ఆ బలం అతనికి అంతరాత్మ ఇచ్చిన శక్తి. రోజూ పోరాటం చేసే జీవితం అతనికి ధైర్యం నేర్పుతుంది. పేదరికం కారణంగా వచ్చే కన్నీటి చుక్కలు కూడా గౌరవంతో తడుస్తాయి. ఆ కన్నీరు అవమానానికి కాదు, ఆత్మగౌరవానికి సూచన. పేదరికంలో పుట్టినవారు పెద్దవారై ధనవంతులైనా, వారి మనసులో ఆ గౌరవపు విత్తనం నాటుకుపోయి ఉంటుంది. వాళ్లు చిన్నపుడు కష్టాన్ని చూసినందునే, తర్వాత ఇతరుల కష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తారు. పేదరికం ఇస్తే తాత్కాలిక బాధ కానీ జీవితాంతం నిలిచే విలువ.ఒక పేద విద్యార్థి రాత్రంతా దీపం వెలిగించి చదివి విజయాన్ని అందుకుంటాడు. ఒక కూలి కాళ్ల మీద నిలబడి పిల్లల భవిష్యత్తు తీర్చుతాడు. ఒక పేద కవి తన ఆకలి బాధల్లో కూడా మానవత్వం గురించి రాస్తాడు. వీళ్లందరిలో పేదరికం ఉంది, కానీ దాని వెనుక గౌరవం మరింత వెలుగుతుంది. ఆ గౌరవమే మన సమాజానికి స్ఫూర్తి. సంపదను కొలవడానికి మనం గణాంకాలు వాడతాం, కానీ గౌరవాన్ని కొలవడానికి గుండె కావాలి. పేదరికం వెనుక ఉన్న గౌరవం అటువంటి హృదయాలతోనే కనిపిస్తుంది. అది కష్టాన్ని గౌరవంగా మార్చే మానసిక శక్తి. దానిని పొందినవాడు ఎప్పటికీ దాన్ని కోల్పోడు. ప్రపంచం మొత్తం పేదరికం తొలగించాలని కోరుకుంటున్నా, మనం దాని వెనుక ఉన్న మానవత్వాన్ని కూడా గుర్తుంచుకోవాలి. దయ, సహనం, శ్రమ ఈ మూడు పేదరికం నేర్పిన వరాలు. ఈ విలువలు ఉన్నచోటే సమాజం స్థిరంగా ఉంటుంది.చివరికి పేదరికం మనిషిని నేర్పిన ముఖ్యమైన పాఠం ఇదే. గౌరవం అనేది డబ్బుతో కొనలేనిది. అది మన కర్మలో, మన ఆలోచనలో, మన మనసులో ఉంటుంది. మనం పేదవారైనా, మన గౌరవాన్ని కాపాడుకుంటే మనం జీవితంలో ఓడిపోలేదు. పేదరికం తాత్కాలికం, కానీ గౌరవం శాశ్వతం. అదే మనిషి సొంత వెలుగు. పేదరికం మనిషి జీవితంలో ఒక అద్దం లాంటిది. అందులో మనిషి తన అసలు రూపాన్ని చూసుకుంటాడు. ఆ అద్దం ముందు అహంకారం నిలవదు. స్వార్థం నిలవదు. పేదరికం మనసును మలుస్తుంది. హృదయాన్ని వినమ్రతతో నింపుతుంది. కానీ ఆ వినమ్రత వెనుక దాగి ఉన్నది అసలైన గౌరవమే. ఆ గౌరవం మాటల్లో కాకుండా జీవన విధానంలో ప్రతిబింబిస్తుంది. మన సమాజంలో చాలామంది పేదవారే కానీ వారి మనసులు సంపన్నంగా ఉంటాయి. తాము తిన్నా తినకపోయినా ఇతరులకు పంచే స్వభావం వారిలో సహజం. ఆ దానం ధనంతో కాకుండా హృదయంతో జరుగుతుంది. ఒక పేద తల్లి పొలంలో కష్టపడి సంపాదించిన కొద్దిపాటి అన్నం పక్కింటి ఆకలిగొన్న పిల్లకు ఇస్తే అది గౌరవానికి నిదర్శనం. ఆమె ఇవ్వగలిగింది తక్కువైనా, ఆమె మనసు ఇచ్చింది ఎక్కువ. ఆ తేడానే పేదరికంలోనూ సౌందర్యం. పేదరికం అనేది మనిషి మనసును వాస్తవానికి దగ్గర చేస్తుంది. ధనం ఉన్నవారు ప్రపంచాన్ని చూడగలరేమో కానీ పేదవాడు జీవితం లోతును అనుభవిస్తాడు. ఒక కూలి చెమటతో కూడిన ప్రతి చుక్కలో గౌరవం ఉంటుంది. ఆ చెమటనే అతని పతకం.ఆ చెమట వాసనే అతని విజయగాథ.పేదరికం మనిషిని కష్టపడే శీలంతో నింపుతుంది. పేదవాడు ఎప్పుడూ ఎదగాలనే తపనలో ఉంటాడు. కానీ ఆ తపనలో అతను ఎవరిహక్కును లాక్కోవాలనుకోడు.మన కవులు, కళాకారులు, రైతులు,కార్మికులు వీళ్లంతా జీవితంలో పేదరికాన్నిచూసినవారే.కానీ ఆ పేదరికమే వారి సృజనాత్మకతకు ప్రేరణ అయింది. ఆకలి తెలుసుకున్నవాడే పరమానందాన్ని అర్థం చేసుకుంటాడు. కన్నీరు తుడిచినవాడే చిరునవ్వు విలువ తెలుసుకుంటాడు. పేదరికం ఇచ్చిన ఈ అనుభవమే మానవత్వాన్ని గొప్పదనం వైపు నడిపిస్తుంది. •

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

గుంటూరు వార్త

# ఏఎన్‌యులో 10నుంచి ఆలిండియా ఎన్‌సిసి ఇన్నోవేషన్ పోటీ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్6, (ప్రభాతవార్త): ఏఎన్‌యులో ఈనెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు అఖిలభారత ఎన్‌సిసి ఐడియా అండ్ ఇన్నోవేషన్ పోటీ-2025 జరుగనున్నాయి. 1 ఆంధ్ర ఈఎంఈ కంపెనీ ఎన్‌సిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. కాకినాడ ఎన్‌సిసి హెడ్‌క్వార్టర్స్, ఎన్‌సిసి డైరెక్టరేట్ (ఏపీ-తెలంగాణ) ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలకు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి సుమారు 340మంది ఎన్‌సిసి కేడెట్‌లు పాల్గొననున్నారు. యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచన, సాంకేతిక, వ్యవస్థాపక నైపుణ్యాల అభివృద్ధి ద్వారా ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తిని ప్రోత్సహించడం, వికసిత్ భారత్-2047 లక్ష్యానికి తోడ్పడటమే ప్రధాన ఉద్దేశ్యంతో ఈ పోటీలు జరుగనున్నాయి. ఈ వేదిక ద్వారా కేడెట్‌లు సృజనాత్మక, ఆత్మవిశ్వాసం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం, సమాజపరమైన, సాంకేతిక అభివృద్ధికి దోహదపడే వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించనున్నారు. ఈ పోటీని విస్తృత ఏర్పాట్లు చేయాలని ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధరరావు, రెక్టార్ ఆచార్య శివరాంప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు ఆదేశించారు. ఈ మేరకు వర్సిటీ ఎన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ వి.బాలాజీ, అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## స్టార్టప్‌లకు విస్తృత ప్రోత్సాహకాలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్6, (ప్రభాతవార్త): యువత స్టార్టప్‌పై దృష్టిసారించాలని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం టిబిఐసిని కోఆర్డినేటర్ డాక్టర్ పి.జోత్స్న సూచించారు. వర్సిటీలోని టిబిఐసి- ఐక్యూఏసి విభాగాలు సంయుక్తంగా డిఎస్ఐఆర్-ప్రిజమ్ స్కీమ్స్ ప్రమోషన్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అంశంపై గురువారం వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌కు వర్సిటీ ఐక్యూఏసి విభాగం ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.కృష్ణసత్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ వర్క్‌షాపులో డాక్టర్ జోత్స్న మాట్లాడుతూ టిబిఐసిని-ప్రిజమ్ స్కీమ్స్, స్టార్టప్‌ల ద్వారా విస్తృత ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. విద్యార్థులు ఇన్నోవేటివ్ ఆలోచనలతో, సొంత కంపెనీల స్థాపనకు ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేందుకు పలు స్కీమ్స్ ఉన్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ వర్క్‌షాపులో వర్సిటీ బయోటెక్నాలజీ విభాగం అధ్యాపకులు డాక్టర్ కె.కస్తూరి, డాక్టర్ డి.శ్రీనివాసరావు, డాక్టర్ నస్రీన్ సుల్తానా, కుమార్, బయోకెమిస్ట్రీ, ఫుడ్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎల్ఎల్‌బి రీవాల్యూయేషన్ ఫలితాలు విడుదల**

వర్సిటీ పరిధిలో 3 ఇయర్స్ ఎల్ఎల్‌బి 3వ సెమిస్టర్, 5ఏళ్ళ ఎల్ఎల్‌బి 7వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాదరావు విడుదల చేశారు.

# వివిఐటియు బాలోత్సవ్ కు సర్వం సిద్ధం

గుంటూరు విద్య,నవంబర్ 6,(ప్రభాతవార్త) : వివిఐటియు బాలోత్సవ్ 2025 సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ ప్రాంగణం పూర్తిగా సిద్ధమైంది.ప్రఖ్యాతిగాంచిన వివిఐటియు బాలోత్సవ్ వేడుకల్లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా 650పాఠశాలల నుండి 13000 మంది విద్యార్థులు ఇప్పటికే నమోదు చేసుకున్నారు.20అంశాలు,61 విభాగాల్లో పోటీలు నిర్వహించే బాలోత్సవ్ కు వివిఐటియు ప్రాంగణంలో 32వేదికలను ఏర్పాటుచేశారు.ఇతర రాష్ట్రాలు,దూరప్రాంతాల నుండి విచ్చేసే



విద్యార్థులకు మార్గనిర్దేశం కొరకు గుంటూరు,విజయవాడ నగరాల్లో బస్టాండ్,రైల్వే స్టేషన్ నందు సేవా కేంద్రాలను ఏర్పాటుచేసి యూనివర్సిటీకి చెందిన బస్సుల ద్వారా బాలోత్సవ్ ప్రాంగణానికి తరలించడం జరుగుతుంది.ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్కులు సమాచారం కొరకు డాక్టర్ పుట్టా నాగేశ్వరరావు సెల్ 9949001586 ను సంప్రదించాల్సిందిగా కోరారు.వసతి కొరకు ఇప్పటివరకు 1900మంది బాలురు,2800మంది బాలికలు నమోదు చేసుకోగా అదనంగా 1500మందికి వసతిని ఏర్పాటుచేసేందుకు బాలోత్సవ కమిటీ సన్నద్ధంగా ఉంది.వసతిని వినియోగించుకునే విద్యార్థులు దిండు,దుప్పట్లు,జనరల్ మెడిసిన్స్ తమ వెంట తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.వసతి కొరకు 7386225336 ను సంప్రదించాలని,గుంటూరు,కృష్ణా జిల్లాలకు చెందిన విద్యార్థుల కొరకు వివిఐటి యూనివర్సిటీకి చెందిన బస్సులు ఈ రెండు జిల్లాల్లో 43రూట్లలో అందుబాటులో ఉండగా వాటిని వినియోగించుకోవచ్చని తెలిపారు.పోటీల్లో పాల్గొనేందుకు బాలోత్సవ్ ప్రాంగణానికి చేరుకున్న విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు ఉచిత వసతి,భోజన సౌకర్యాలను అందజేయనున్నారు.ఆయా రంగాల్లో నిష్ణాతులైన నిపుణులను న్యాయనిర్ణేతలుగా నియమించి పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు తగు సూచనలు అందించడం జరుగుతుంది.బాలోత్సవ్ ప్రాంగణంలో వివిఐటి యూనివర్సిటీకి చెందిన స్టూడెంట్ యాక్టివిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో 600మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బాలోత్సవ్ కు విచ్చేసిన వారికి అవసరమైన సేవా కార్యక్రమాలను అందిస్తారు.180మంది ఎన్‌సిసి క్యాడెట్స్ రక్షణ,భద్రత కొరకు కేటాయించడం జరిగిందని తెలిపారు.వేల సంఖ్యలో విద్యార్థులు పాల్గొంటున్న నేపథ్యంలో ప్రాథమిక చికిత్స కొరకు పెదకాకాని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ క్యాంప్ నిర్వహించనుంది.గుంటూరు కిమ్స్,శ్రేష్ఠ హాస్పటల్ ఆధ్వర్యంలో ఆరోగ్యకేంద్రం,అధునిక అంబులెన్స్ లను ఏర్పాటు చేస్తున్నారు.పోటీల్లో విజేతలుగా నిలిచినవారికి బహుమతులుగా కొండపల్లి విశిష్ట జోడెడ్ల బొమ్మలను అందించనున్నట్లు వివిఐటి విశ్వవిద్యాలయం ప్రోఫెసర్ చాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు.

## భారతనారీశక్తి ప్రభంజనానికి మహిళల వన్డే నిదర్శనం ప్రపంచకప్ విజయం

గుంటూరు కల్చరల్,నవంబర్ 6,(ప్రభాతవార్త) : 4దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ మహిళల వన్డే ప్రపంచ కపొగెలవడం భారత మహిళా క్రికెట్‌లో ఒక గొప్ప అధ్యాయమనేని నాంది పలికినట్లయిందని అవగాహన సంస్థ హర్షం వ్యక్తంచేస్తుంది.ఆట ఏదైనా విశ్వక్రీడావనిలో తమదైన ప్రతిభ ప్రదర్శనతో అబ్బురపరుస్తుండడం భారతనారీ శక్తి ప్రభంజనానికి నిదర్శనమని అవగాహన సంస్థ ప్రశంసిస్తుంది.ప్రపంచ క్రికెట్‌లో భారత జట్టుని నిలబెట్టిన మన అమ్మాయిలు ఆట ప్రశంసనీయమని అవగాహన సంస్థ అభినందిస్తుంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మహిళా క్రికెటర్లను ప్రోత్సహించి,సౌకర్యాలు మెరుగుపరచాలని దృష్టి సారించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.


## పోటీపరీక్షల్లో విద్యార్థులు రాణించాలి

పెదనందిపాడు నవంబర్ 6 (ప్రభాతవార్త)నాట్స్ సహకారంతో అందించిన ఎన్.ఎం.ఎం.ఎస్. మెంటల్ ఎబిలిటీ పుస్తకం ద్వారా విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో అర్హత పరీక్ష సాధించాలని మాజీ ఎమ్మెల్సీ. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కే.ఎస్. లక్ష్మణరావు విద్యార్థులను కోరారు .గురువారం పెదనందిపాడులోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో నాట్స్ వారి సహకారంతో లక్ష్మణరావు ఆధ్వర్యంలో ముద్రింపబడిన ఎన్.ఎం.ఎం.ఎస్ .మెంటల్ ఎబిలిటీ పుస్తకాల ఆవిష్కరణ సభలో లక్ష్మణరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సభకు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు అధ్యక్షత వహించారు.



తొలుతపుస్తకాలను నాట్స్ పూర్వ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి తల్లిదండ్రులు నూతి సుబ్బారావు, నూతి లక్ష్మీదేవి లు ఆవిష్కరించారు.లక్ష్మణరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ నాట్స్ చైర్మన్ పిన్నమనేని ప్రశాంత్,నాట్స్ అధ్యక్షులు శ్రీ కాంత్ మందాడి ఈ పుస్తకాలను ముద్రించడానికి ఎనలేని సహకారం అందించారని ,వారికి అందుకు కృషి చేసిన నాట్స్ పూర్వ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల లో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్ష వ్రాసేందుకు అర్హులని అన్నారు.ఈ పుస్తకాన్ని తయారు చేసి దాతల సహకారంతో కృష్ణా గుంటూరు జిల్లాలలో ఈ పరీక్ష వ్రాస్తున్న విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా అందించనున్నట్లు వారి పేర్కొన్నారు .ఈ పరీక్షలో అర్హత సాధిస్తే ఇంటర్ మీడియట్ రెండవ సంవత్సరం వరకు సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం స్కాలర్ షిప్ అందిస్తుందని తెలిపారు. డిశంబరు చివరిలో పెదనందిపాడు లో పెదనందిపాడు, కాకుమాను మండలాల కు కలిపి బాలోత్సవం నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.సభలో ప్రముఖ పారిశ్రామిక వేత్త దాసరి శేషగిరిరావు, అర్వపల్లి కృష్ణ మూర్తి,ముద్దన రాఘవయ్య, గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు, మండల విద్యా శాఖాధికారులు కె.ఎఫ్.కెనడీ,పోపూరి జాకబ్,కాకుమాను నాగేశ్వరరావు లు మాట్లాడారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులుకు ఎన్.ఎమ్.ఎమ్.ఎస్.పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు.సభలో మాజీ ఎం.పి.పి.నర్రా బాలకృష్ణ, స్థానిక పి.ఎ.ఎస్.కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్. గుర్రం వీరరాఘవయ్య,రిటైర్డ్ టీచర్ మక్కెన జవహర్ రాణి,ఎస్.టి.యు. రాష్ట్ర నాయకులు గేరా మోహనరావు,విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ జంపని రామారావు, బాధ్యులు ముద్దన వెంకటేశ్వర్లు, కాపు వెంకట సుబ్బారావు, షేక్ షమ్మి, మర్రి లక్ష్మి, అన్నలదాసు ఆశీర్వాదం,పసుపులేటి శేషగిరిరావు, పోపూరి సురేంద్ర, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



నరసరావుపేట,నవంబరు6 ప్రభాతవార్త : పట్టణంలోని అన్నా క్యాంటీన్‌ను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడఅరవిందబాబు ఆకస్మికంగా తనిఖీ చేసారు. క్యాంటీన్‌లోని అల్పాహారం నాణ్యతను పరిక్షించి, స్వయంగా తీసుకున్నారు. సిబ్బందికి రుచిలో సూచనలు చేసారు. పరిసరాల పరిశుభ్రత పై మాట్లాడారు. సియం చంద్రబాబు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నారని తెలిపారు. అన్నా క్యాంటీన్లలో సేవలు మరింత మెరుగు పరిచే విధంగాచర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. పార్టీ నాయకులు కపలవాయి విజయకుమార్, క్రాంతికుమార్, చౌదరి తదితరులు ఉన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు. సదస్సుకు హాజరైన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీలు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సదస్సుకు హాజరైన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు. (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)



# ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో 'అంటుంటే... 'డ్రగ్స్ తీసుకో బ్రో' అని యువతను నాశనం చేస్తున్న వైసీపీ

## హోం మంత్రి అనిత

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, నవంబర్ 6: నేటి యువతే రేపటి భవిష్యత్తు అని నమ్మిన సిద్ధాంతంతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ యువత భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు, రాష్ట్ర ప్రజాప్రతినిధులంతా ఏకమై విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయిని సమూలంగా అంతమొందించాలని కట్టుబడి ఉన్నారని హోం మంత్రి అనిత తెలిపారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది, అందుకే గత ఒకటిన్నర సంవత్సరంగా ఈ దిశలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తల్లిదండ్రులు ఒక పూట తిని మరొక పూట తినకుండా పిల్లలను చదివించి భవిష్యత్తు బాగుండాలని ఆశపడతారు. వారికి భరోసా, ధైర్యం కల్పించడమే ఎన్డీఏ కూటమి లక్ష్యం. ఇందులో భాగంగా ఈగల్ వ్యవస్థను స్థాపించాం, దీని ఫలితంగా గంజా సాగును జీరో స్థాయికి తగ్గించాం. ముఖ్యమంత్రి దిశానిర్దేశంతో"డ్రగ్స్ వద్దు బ్రో" నినాదాన్ని స్కూల్ స్థాయికి తీసుకెళ్లాం. 50 వేల స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, డ్రగ్స్ నష్టాలు, ఎన్డీపీఎస్ చట్టాల గురించి విద్యార్థులకు తెలియజేశామని వివరించారు. యువగళం పాదయాత్ర సమయంలో చిత్తూరు జిల్లాలో ఒక తల్లి మొహం ముసుగు వేసుకొని తన ఆడబిడ్డను తీసుకొచ్చి, గంజా అలవాటు కారణంగా స్కూలు దూరమై లైంగిక దాడులు ఎదుర్కొంటున్న విషయం వెల్లడించి,"నా బిడ్డను కాపాడండి" అని వేడుకుంది. ఆ ఆవేదన చూసి రాష్ట్రంలో డ్రగ్స్ పేరు కూడా వినిపించకుండా చేయాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని వివరించారు. ఈగల్ సంస్థను ఐజీ స్థాయి అధికారితో ఏర్పాటు చేసి పూర్తి అధికారాలు కల్పించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం"డ్రగ్స్ వద్దు బ్రో" అంటుంటే,"డ్రగ్స్ తీసుకో బ్రో" అని యువతను నాశనం చేస్తున్నది వైసీపీ అని దుయ్యబట్టారు. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చి, పాఠశాల విద్యార్థుల బ్యాగుల్లోకి డ్రగ్స్ కల్చర్ తీసుకొచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత భవిష్యత్తు గురించి మాట్లాడే అర్హత లేని పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి ఏ మొహం పెట్టుకొని యువతతో ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని ప్రశ్నించారు. వైసీపీ విద్యార్థి విభాగం విశాఖ జిల్లా అధ్యక్షుడు పులగం కొండారెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులను టార్గెట్ చేసి డ్రగ్స్ దందా నడిపిస్తూ ఈగల్ విభాగానికి పట్టుబడ్డాడు. ఇది జగన్‌కు తెలియదా? ఆయనకు తెలియకుండానే విద్యార్థి విభాగాధ్యక్షుడు దందా నడిపాడా అని ప్రశ్నించారు. విశాఖ కాలేజీల్లో తల్లిదండ్రులు కడుపు కట్టుకొని చదివిస్తుంటే, విద్యార్థి సంఘాల ముసుగులో డ్రగ్స్ అలవాటు చేస్తున్న వైసీపీ నాయకులతో మీటింగ్ పెడుతున్న జగన్మోహన్ రెడ్డికి సిగ్గు లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క రోజైన యువత భవిష్యత్తు కోసం ఆలోచించాడా జగన్మోహన్ రెడ్డి అని ప్రశ్నించారు. రాష్ట్ర యువతపై ప్రేమ ఉంటే డ్రగ్స్ దందాలో దొరికిన కొండారెడ్డిని ఎందుకు సస్పెండ్ చేయలేదు? కొండారెడ్డి జగన్మోహన్ రెడ్డికి దగ్గరి వ్యక్తి కాదా అని దుయ్యబట్టారు. ఇలాంటి వారితోనే గంజాయిని పెంచి పోషిస్తున్నారు. సిగ్గులేకుండా యువతతో మీటింగ్ పెట్టుకుంటున్నాడా జగన్ అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండేవి. ఐదేళ్లలో డ్రగ్స్ మీద ఒక్క రివ్యూ మీటింగ్ కూడా నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అంగరంగ వైభవంగా సాయి మందిరంలో కోటి దీపార్చన

పెదనందిపాడు నవంబర్ 6 (ప్రభాతవార్త) పెదనందిపాడు సాయి మందిర్ వారి ఆధ్వర్యంలో రాత్రి కోటి దీపార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా కన్నుల పండుగలా జరిగింది. తొలుత అర్చక స్వాములు ఉదయ్ కుమార్ శర్మ. నాగ శరత్ కుమార్ శర్మ.





గణేష్ శర్మలు అరవపల్లి కృష్ణ లక్ష్మీ నాగేంద్రం. దాసరి లక్ష్మీ శివరాం ప్రసాదు సుజాత. కొల్లా సాంబశివరావు అన్నపూర్ణ. దాసరి సత్యనారాయణ వసుంధర దేవి దంపతులచే గణపతి. శివలింగాలకు ప్రత్యేక పూజలు చేయించారు. ఈ పూజ కార్యక్రమాల్లో 127 మంది దంపతులకు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కోటి దీపోత్సవం కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది. అనంతరం సాయి మందిర్ నిర్వాహ కమిటీ ఉపాధ్యక్షులు తడవర్తి సురేష్ బాబు. నున్న రవిచంద్ర. దాసరి శివ. సకల వీరేంద్ర గుప్తా. రాయపూడి అర్జునరావు. పెద్ది శ్రీనివాసరావు. నాగేశ్వర స్వామి. కిషోర్. శ్రీరామ్ నాగేశ్వరరావు ల సహకారంతో కొల్లా సాంబశివరావు అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కోటి దీపోత్సవ కార్యక్రమంలో పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన మహిళలు భజన సంఘాలు వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ కమిటీల ఏర్పాటు,'రచ్చబండ' కార్యక్రమం



కాకుమాను నవంబర్ 6( ప్రభాతవార్త) మండలంలోని గరికపాడు, తెలగాయ పాలెం, కోతివాణిపాలెం, బోడిపాలెం , రేటూరు, అప్పపురం, కొండ పాటూరు,కాకుమాను, కొమ్మూరు ,పెద్దివారి పాలెం, గార్లపాడు గ్రామాలలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు, గౌరవ వై.యస్.ఆర్ సీ.పీ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, గ్రామ కమిటీల ఏర్పాటు మరియు రచ్చబండ కార్యక్రమంలో, ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బలసాని కిరణ్ కుమార్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులు పాల్గొన్నారు.

# తమిళనాడు డిఎంఏ సందర్శన

గుంటూరు నగరపాలక సంస్థ,నవంబర్ 6,ప్రభాతవార్త : ఘన వ్యర్థాలను పర్యావరణ హితంగా నిర్వమించేందుకు నగరాల్లో డంపింగ్ యార్డులు లేకుండా చేయడానికి వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లు దోహదపడతాయని తమిళనాడు మున్సిపల్ శాఖ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడిమినిస్ట్రేషన్ (డిఎంఏ) పి.మధుసూదన్‌రెడ్డి అన్నారు.సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ స్టడీ టూర్‌లో భాగంగా గురువారం గుంటూరు



వచ్చిన తమిళనాడు మున్సిపల్ విభాగం డీఎంఎ,మధురై కార్పొరేషన్ కమీషనర్ చిత్ర విజయన్,హోసూర్ కార్పొరేషన్ ఈఈ విక్టర్ జ్ఞానరాజ్,ఏఈ(డిఎంఏ) రవి చంద్రన్‌లు జీఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు తో కలసి నాయుడుపేటలోని జిందాల్ అరబన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్,గుంటూరు నగరంలోని ఎంఆర్ఎఫ్,వెట్,విండ్రో,వర్మికంపోస్టు యూనిట్స్‌ను పరిశీలించారు.అనంతరం పర్యావరణ అంశాలు తదితర వివరాలను జిందాల్ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.పర్యటనలో ఎస్ఈ ఇన్‌చార్జ్ సుందర్రామిరెడ్డి,సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ స్పెషలిస్ట్ అనిల్‌కుమార్,జిందాల్ ప్లాంట్ ఏపి ప్రెసిడెంట్ ఏంవి చారి బృందం పాల్గొన్నారు.

## ఫార్మసీ విద్యార్థులకు ఉత్తమ ఉపాధి అవకాశాలు

గుంటూరు విద్య,నవంబర్ 6,ప్రభాతవార్త : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూఫార్మసీ కళాశాల్లో హైదరాబాద్‌లోని విజిన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో మెడికల్ కోడింగ్,ఫార్మకోవిజిలెన్స్,క్లినికల్ శాస మరియు క్లినికల్ రీసెర్చ్ రంగాల్లో ఉపాధి అవకాశాలపై



సెమినార్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన విజన్‌టెక్ సంస్థ సిఈవో వినయ్ తేజ మాట్లాడుతూ నూతన ఔషదాల ఆవిష్కరణలో నిర్వహించే ప్రీ క్లినికల్ ట్రయిల్స్,క్లినికల్ ట్రయల్స్,డేటా కలెక్షన్,నూతన ఔషధాల ప్రవేశాల కొరకు చేయాల్సిన దరఖాస్తు మొదలైన శాఖల్లో ఉత్తమ ఉపాధి అవకాశలు ఉన్నాయన్నారు.ఈ సందర్భంగా వినయ్ తేజా ని కళాశాల యాజమాన్యం తరపున దుశ్శాలువా,పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ఫార్మాడి,బి.ఫార్మసి విద్యార్థులు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ప్రత్యూష,ఫార్మాడి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య,హెచ్ఓడి డాక్టర్ ఎన్.హేమకుమారి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రాచీన భరతఖండం నుండి ఆధునిక భారతదేశం.. పుస్తక ఆవిష్కరణ

పెదనందిపాడు నవంబర్ 6 (ప్రభాతవార్త) పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీర రాఘవయ్య రచించి పబ్లిష్ చేసిన పుస్తకం " ప్రాచీన భరత ఖండం నుండి ఆధునిక బారతదేశంగా: ఒక సామ్రాజ్యాతీత చరిత్ర" అనే పుస్తకాన్ని పెదనందిపాడు ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు శ్రీ కాళహస్తి సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ శ్రీ నర్రా బాల వెంకట రామ కృష్ణ, పలువురు అధ్యాపకులు చేతులు మీదుగా ఆవిష్కరించి, రచయిత వీర రాఘవయ్యకు



అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.వీర రాఘవయ్య మాట్లాడుతూ ఈ పుస్తకం మన భారతదేశం యొక్క గొప్ప మరియు సంక్లిష్టమైన ప్రయాణానికి ఒక సమగ్ర మార్గదర్శి. ఈ పుస్తకం లో 5000 సంవత్సరాల నాటి భరతఖండం నేటి ఆధునిక భారతదేశంగా ఎలా రూపాంతరం చెందినదో తెలుసుకొనవచ్చు. ముఖ్యంగా సింధూ నది నాగరికత ఆవిర్భావం, ప్రాచీన నాగరికతలు, మధ్యయుగ సామ్రాజ్యాలు, యూరోపియన్, బ్రిటిష్ వలస పాలన, భారత స్వాతంత్రోద్యమం, దేశ విభజన స్వాతంత్ర పరిపాలన ద్వారా నేటి ఆధునిక గణతంత్ర పునరుద్భావం, అలాగే ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారాధ్యంలో భరతదేశం, ఆంధ్రప్రదేశ్ లు ఏ విధంగా అభివృద్ధి బాటలో పనిచేస్తున్నాయో వివరించారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కే. ప్రతాప్ కుమార్, ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్. పాతూరి శ్రీనివాస్, అసోసియేట్ ప్రొఫెసర్ డి రాజేష్ కుమార్, ఫిజిక్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి గీతాలక్ష్మి, కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఎల్ ఎస్ రెడ్డి, సివిక్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓడి కె శ్రీనివాసమూర్తి. అధ్యాపకులు శరత్ కుమార్, కె వినోద్ కుమార్. అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 8331011695. ఇ-మెయిల్ : armvij@canarabank.com

**స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ఏ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది.25.11.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు ఆకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం : తేది.25.11.2025, మ॥ 2.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 25.11.2025, మ॥ 12.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 25.11.2025, మ॥ 12.00 గం.లలోగా పొందుపరచి జమ చేయాలి.

| ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్నీ ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనవి) | ఆస్తి వివరములు | రిజర్వు ధర (రూ.లలో) | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
|---|---|---|---|
| ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ మెస్సర్స్ వంశీకృష్ణ కాటన్ మిల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు : 1. శ్రీ అమిరినేని రమేష్ బాబు, 2. శ్రీ కటకం శివ రామ్ ప్రసాద్, 3. శ్రీ గొల్లపూడి శ్రీరామ శర్మ బకాయి మొత్తం : రూ.5,22,52,575/- + వడ్డీ + ఇతర ఖర్చులు | ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, ఎడ్లపాడు మండలం, తిమ్మాపురం గ్రామం, డి.నెం.48 & 48/1 వద్ద ప్లాట్ నెం.లు 1 నుండి 15,17,18 మరియు 23 నుండి 26 ల లోని ఎ.2.00 సెంట్లు లేదా 3867.23 చ॥మీ॥ల ఖాళీ స్థల విస్తీర్ణంతో గల యావత్తు ఆస్తి సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2506/2011, తేది.21.03.2011 ప్రకారం శ్రీ గొల్లపూడి శ్రీరామ శర్మ గారి పేరున కలదు. హద్దులు: డీడ్ ప్రకారం. | రూ. 118.64 లక్షలు | రూ. 12.00 లక్షలు |
| | ఆస్తి నెం.2: ప్రకాశం జిల్లా, మార్టూరు మండలం మరియు సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి టెక్స్‌టైల్స్ రోడ్డుకు వెనుక వైపు, బొబ్బేపల్లి రోడ్డు, జొన్నతాలి గ్రామం, డి.నెం.లు 81-2 మరియు 81-3 వద్ద ఎ.3.52 సెంట్లు లేదా 1.426 హెక్టార్లు విస్తీర్ణం గల ఖాళీ భూమి యావత్తు ఆస్తి సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8557/2019, తేది.16.09.2019 ప్రకారం శ్రీ అమిరినేని రమేష్ బాబు గారి పేరున కలదు. హద్దులు: డీడ్ ప్రకారం. | రూ. 57.00 లక్షలు | రూ. 5.70 లక్షలు |
| | ఆస్తి నెం.3: ప్రకాశం జిల్లా, మార్టూరు మండలం మరియు సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి టెక్స్‌టైల్స్ రోడ్డుకు వెనుక వైపు, బొబ్బేపల్లి రోడ్డు, జొన్నతాలి గ్రామం, డి.నెం.లు 81-2 మరియు 81-3 వద్ద ఎ.3.10 సెంట్లు లేదా 1.255 హెక్టార్లు విస్తీర్ణం గల ఖాళీ భూమి యావత్తు ఆస్తి సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8555/2019, తేది.16.09.2019 ప్రకారం మెస్సర్స్ వంశీకృష్ణ కాటన్ మిల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ అమిరినేని రమేష్ బాబు గారి పేరున కలదు. హద్దులు: డీడ్ ప్రకారం. | రూ. 50.00 లక్షలు | రూ. 5.00 లక్షలు |
| | ఆస్తి నెం.4: ప్రకాశం జిల్లా, మార్టూరు మండలం మరియు సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి టెక్స్‌టైల్స్ రోడ్డుకు వెనుక వైపు, బొబ్బేపల్లి రోడ్డు, జొన్నతాలి గ్రామం, డి.నెం.లు 81-2 మరియు 81-3 వద్ద ఎ.1.19 సెంట్లు లేదా 0.482 హెక్టార్లు విస్తీర్ణం గల ఖాళీ భూమి యావత్తు ఆస్తి సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8556/2019, తేది.16.09.2019 ప్రకారం శ్రీ అమిరినేని రమేష్ బాబు గారి పేరున కలదు. హద్దులు: డీడ్ ప్రకారం. | రూ. 19.00 లక్షలు | రూ. 2.00 లక్షలు |

ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.18.11.2025, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్న వాటికి రూ.10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 50 లక్షల వరకు ఉన్న వాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 50 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్న వాటికి రూ.50,000/- గుణింపులో హెచ్చించవలెను. 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ.1,00,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. ఇ-వేలం విధానం, నియమ నిబంధనలు కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి : మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet). వెబ్‌పోర్టల్ : "https://baanknet.com/eauction-psb" , హెల్ప్ డెస్క్ : 7046612345/6354910172/8291220220/ 9892219848/8160205051, ఇ-మెయిల్ : support.baanknet@psballiance.com

తేది : 05-11-2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## దశాబ్దాల కాలం నాటి కల.. నెరవేరింది!

విజయపురిసౌత్, నవంబరు 6 ప్రభాతవార్త: మా కాలనీవాసులు అటువైపుగా వెళ్లాలంటే రోడ్లు గోతులమయం, వర్షాలు పడితే అక్కడక్కడా చెరువులను తలపించే విధంగా ఉన్న మా కాలనీ రోడ్డు ఎప్పుడు బాగు పడుతుందా అని ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్నాం. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి



బ్రహ్మానందరెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయల చొరవతో స్థానిక సాగర్ క్యాంపు మత్స్యకారుల కాలనీ రోడ్లకు మహర్దశ పట్టిందని మత్స్యకారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎరిపల్లి నరసింహులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముళ్లకంపలు, గోతులతో కూడిన ఈ మట్టి గుంతల రహదారిని సీసీ రోడ్డుగా నిర్మించేందుకు, అలాగే విజయపురిసౌత్ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి నేడు గ్రామాన్ని అభివృద్ధి పథంలో, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్న తరుణంలో జూలకంటి బ్రహ్మానందరెడ్డికి లంకమోడు, సాగర్ క్యాంపు, డౌన్ మార్కెట్ నుంచి ప్రత్యేకంగా మత్స్యకారులంతా కృతజ్ఞతలు తెలిపారు. మత్స్యకారులను గుర్తుపెట్టుకొని వారి సంక్షేమానికి పాటుపడుతున్న ఏకైక నాయకుడు బ్రహ్మానందరెడ్డి అని కొనియాడారు. ఈ సందర్భగా ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## నేడు వేమూరు టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్

వేమూరు నవంబరు 5 (ప్రభాతవార్త) : వేమూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా ఫిర్యాదుల దినోత్సవ కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేశారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో ఉదయం 10.30గంటలకు ప్రజా ఫిర్యాదుల దినోత్సవం జరుగుతుందన్నారు. మండల గ్రామాల ప్రజలు ఈ ప్రజావాణిలో తమ అర్జీలను ఎమ్మెల్యే ఆనందబాబుకు అందజేసి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రకటనలో తెలియజేశారు.

## గర్భిణీలకు పిఎంఎంవివై ఆసరా



కొల్లూరు, నవంబరు 6 (ప్రభాతవార్త) : కాన్పు ఖర్చులు పోషకాహారానికి సంబంధించి గర్భిణీలకు ఆర్థికంగా ఆసరా కల్పించే ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజనలో గర్భిణీలు తమ పేర్లు అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకుంటున్నారు. వారికి మొదటి కానుపులో రూ.5000లు నగదు అందజేశారు. రెండో కాన్పులో ఆడబిడ్డ పుడితే రూ.6వేలు అందిస్తారు. ఈ మొత్తాన్ని రెండు దఫాలుగా అందిస్తారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం మాత్రమే కాకుండా ప్రభుత్వ వైద్యశాలలో కాన్పు జరిగితే శిశువు అవసరాల కోసం 13వస్తువులు కలిగిన బేబీ కిట్లు అందజేస్తున్నారు.

**అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీల పేర్లు నమోదు :**


ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ పిఎంఎం వికి గాను గర్భిణీల నమోదు కార్యక్రమం జరుగుతుంది. అంగన్‌వాడీ కార్యకర్తల నుంచి సూపర్‌వైజర్ లాగిన్‌కు వివరాలు వస్తాయి. అక్క ఏమైనా తేడాలు ఉంటే సరిచూసుకుని ప్రాజెక్ట్ అధికారికి చేరతాయి. జిల్లా అధికారులకు సమాచారం వెళ్ళిన తరువాత నగదు పంపిణీకి తదుపరి చర్యలు ఉంటాయి. గర్భిణీ సమయంలోనూ బాలింతలుగా ఉన్నపుడు ఆరోగ్యంగా ఉండేందుకు ఆర్థిక పరమైన ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తుంది.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న 9 ట్రాక్టర్లు సీజ్



కొల్లిపర,నవంబరు 6 ప్రభాతవార్త: మండల పరిధిలోని అన్నవరం..వల్లభాపురం.. మున్నంగి..కొల్లిపర. .బొమ్మువానిపాలెం గ్రామాల పరిధిలోని ఇసుక రీచ్‌లలో ఎస్ఐ కోటేశ్వరరావు తన సిబ్బందితో గురువారం దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో కృష్ణానది నుండి ఎటువంటి బిల్లులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 9 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్లను తహశీల్దార్ కార్యాలయానికి తరలించటంతో తహశీల్ధార్ సిద్ధార్థ ఒక్కోక్క ట్రాక్టరుకు రూ.5 వేలు చొప్పున జరిమాన వేసినట్లు తెలిపారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



కొల్లిపర,నవంబరు 6 ప్రభాతవార్త: సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీఓ విజయలక్ష్మీ అన్నారు.గురువారం మండల పరిధిలోని అన్నవరం..బొమ్మువానిపాలెం.. దావులూరు సచివాలయాలను ఆమె తనిఖీ నిర్వహించి సిబ్బందికి తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ ప్రజల నుండి ఎటువంటి సమస్యలు రాకుండా చూచుకోవాలన్నారు.తనిఖీలో డిప్యూటి ఎంపీడీఓ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు ప్రయోజనం
## రూ.15 కోట్లు చెల్లింపులు


రేపల్లె(ప్రభాతవార్త):పేద,మధ్య తరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రయోజనకరంగా మారింది.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రాతినిధ్యం వహిస్తున్న రేపల్లె నియోజకవర్గంలో రూ.15 కోట్ల మేర సిఎం రిలీఫ్ ఫండ్ పేద,మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనాన్ని చేకూర్చింది.ఎవరైతే దీర్ఘకాలిక,ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతుంటారో అటువంటి వారు సిఎం సహాయ నిధి పథకం నిబంధనల ప్రకారం ఆరోగ్య సమస్యల చికిత్సకు అనంతరం లబ్ది పొందవచ్చు.వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం పొందే



వెసులుబాటు లభిస్తుంది.తెల్ల రేషన్ కార్డుదారులు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారు మాత్రమే ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద లబ్ది పొందడానికి అర్హులని ప్రభుత్వం నిర్దేశించింది.ఈ పథకం గురించి ప్రజల్లో అవగాహన పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.అలాగే సిఎం సహాయ నిధి పథకం కోసం ఏవిధంగా దరఖాస్తు చేసుకోవాలో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. తెలియని వారికి అర్థమయ్యేలా చెప్పాలి. ఆరోగ్యప్రమాణాలు దెబ్బతిన్నప్పుడు వ్యాధులతో బాధపడుతూ నిర్ధనులు, అవసరమైన వైద్యం పొందడానికి ఆర్థిక భారం ఎదుర్కొంటుంది.ఆరోగ్యశ్రీ పథకంలో అన్ని రకాల వ్యాధులకు వైద్యం చేసుకునే అవకాశం లేదు.ఇటువంటి పరిస్థితులలో ప్రైవేట్ వైద్యశాలలకు వెళ్ళి చికిత్స చేయించు కోవాలంటే తగిన ఆర్థిక స్తోమత లేని వారి పరిస్థితి అగమ్యగోచరమే.అటువంటి వారి కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది.వైద్యశాలల్లో వ్యాధుల నివారణ చికిత్స పొందిన తరువాత ఖర్చుకు సంబంధించిన బిల్లులను సమర్పించుకుంటే ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరవుతుంది.ఈ పథకానికి విధిగా హాస్పిటల్ రిజిస్ట్రేషన్ ధృవీకరణ పత్రం, పేషెంట్ డిశ్చార్జ్ పత్రం, బ్యాంకు ఖాతా నెంబరు,ఇన్ పేషెంట్ వివరాలు, రేషన్ కార్డు వివరాలతో పాటు స్థానిక శాసనసభ్యుని సిఫారసు లేఖను జతచేసి దరఖాస్తు చేసుకోవాలి.శాసనసభ్యుడి కార్యాలయం లేదా ఆన్ లైన్లో వెబ్‌పోర్టల్‌లోని ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కార్యాలయానికి దరఖాస్తు పంపుకోవాలి.ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరిన స్థాయి పరిశీలన అనంతరం సిఎం సహాయ నిధి మంజూరవుతుంది.పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జులై 23 మంది లబ్దిదారులకు రూ.64 లక్షల 32 వేలు ఆర్థిక సహాయాన్ని సిఎం సహాయ నిధి పథకం కింద రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పంపిణీ చేసిన విషయం రేపల్లె నియోజకవర్గం ప్రజలకు విదితమే. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత అర్హులైన వారిపై ఉంది.

## చేనేత కార్మికులకు బియ్యం పంపిణీ

రేపల్లె, నవంబరు 6, (ప్రభాతవార్త): ఇసుకపల్లిలోని చేనేత సహకార సంఘం వద్ద గురువారం తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన 86 మంది చేనేత కార్మికులకు 50 కిలోల బియ్యం, కిలో వంతున నూనె,కందిపప్పు,పంచదార,బంగాళా దుంపలు తదితర నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ నిత్యావసర



సరుకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఆకురాతి గంగమ్మ, ఇసుకపల్లి చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు కొతరపు వెంకట నాంచార రావు,అడిగొప్పుల వీరశంకర్,తాతా ఏడుకొండలు,యానాది రావు,ఇసుకపల్లిచేనేత సొసైటీ అధ్యక్షుడు కొతరపు శోభన్ బాబు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎం లో ఫుడ్ పాయిజన్ ఘటనపై సబ్‌కలెక్టర్ సంజనా సిన్హా విచారణ

### 300 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై చికిత్స పొందడం నిజమే

మంగళగిరి, నవంబర్ 6, ప్రభాతవార్త: అమరావతిలోని మంగళగిరి మండలం నీరుకొండ పరిధి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ హాస్టల్‌లో చోటు చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటనపై గురువారం గుంటూరు జిల్లా సబ్ కలెక్టర్ సంజనా సిన్హా విచారణ చేపట్టారు. నేరుగా ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలోని మెస్ ను, పరిసరాలను తనిఖీ చేశారు. ఫుడ్ పాయిజన్ కు గల కారణాలపై



ఆరా తీశారు. అనంతరం ఆమె మంగళగిరి తహసిల్దార్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 300 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురైనట్లు విచారణలో వెల్లడైందని ఆమె తెలిపారు. ఫుడ్ పాయిజన్ ఘటనపై వాస్తవాలను నిర్ధారించి, చర్యలకు ఉపక్రమించేందుకు జిల్లా కలెక్టర్ ఆరుగురితో కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. తెనాలి సబ్ కలెక్టర్, ఎడ్యుకేషన్ ఆర్జెడి, డీఎస్ఓ, ఫుడ్ ఇన్స్పెక్టర్, డి.ఎస్.పి తో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థుల్లో కొంత మందికి డయేరియా లక్షణాలు, మరికొందరికి వాంతులు, విరోచనాలు, కడుపులో నొప్పి ఉన్నట్లు వైద్య బృందాలు నిర్ధారించాయి" అని అన్నారు.ఈ ఘటనకు కారణం ఏమిటి అన్నది ఖచ్చితంగా తెలుసుకునేందుకు పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోంది అని అన్నారు. సిఆర్డిఏ పరిధిలోని గ్రామాల నుంచి సరఫరా అవుతున్న నీటి వలన సమస్య తలెత్తిందా అనే కోణంలో కూడా విచారిస్తున్నామన్నారు. ఆహారం, ఆహారం ఉండేందుకు వినియోగిస్తున్న నీరు, త్రాగు నీరు శాంపిల్స్ ను సేకరించి ప్రయోగశాల కు పంపినట్లు చెప్పారు. వీటిలో ఎక్కడ లోపం తలెత్తిందో గుర్తించే పనిలో కమిటీ సభ్యులు నిమగ్నమయ్యారని ఆమె పేర్కొన్నారు. యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులకు ఆర్వో వాటర్‌నే సరఫరా చేస్తున్నట్లు తెలియజేసింది అని వివరించారు. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని అన్నారు. పూర్తి నివేదిక అందిన వెంటనే నిర్లక్ష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని తెలిపారు.

## ఎస్ఆర్ఎమ్‌లో ఆహారం బాగాలేని మాట వాస్తవమే..

### డిఎంఅండ్‌హెచ్ఓ విజయలక్ష్మి



మంగళగిరి, నవంబర్ 6, ప్రభాతవార్త: ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో ఆహారం బాగాలేని మాట వాస్తవమేనని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. అమరావతిలోని మంగళగిరి మండలం నీరుకొండ పరిధి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో ఫుడ్ పాయిజన్ కారణంగా 300 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం విధితమే. ఈ నేపథ్యంలో అధికారులు గురువారం యూనివర్సిటీని సందర్శించి, వంట గది, పరిసరాలను తనిఖీ చేశారు. తనిఖీ నిర్వహించిన అనంతరం యూనివర్సిటీ గేటు బయట ఆమె మీడియాతో మాట్లాడారు. గత నెల 29 వ తేదీ నుంచి సరఫరా చేస్తున్న ఆహారం తిన్న తర్వాత విద్యార్థులు అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్నట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. ఫుడ్, వాటర్ శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపామని అన్నారు. గతంలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై తమకు సమాచారం రాలేదని పేర్కొన్నారు. ఇకపై తనిఖీలు నిర్వహిస్తుంటామని ఆమె స్పష్టం చేశారు. **.మీడియాకు నో ఎంట్రీ..** ఎస్ ఆర్ ఎమ్ విశ్వవిద్యాలయం లో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యాలను చిత్రీకరించేందుకు మీడియాను యాజమాన్యం లోనికి అనుమతించక పోవడం విశేషం. దీంతో మీడియా ప్రతినిధులు యూనివర్సిటీ గేటు బయట వేచి ఉండి న్యూస్ కవరేజ్ చేయవలసి వచ్చింది. పలు శాఖల అధికారులు వేరువేరుగా విశ్వవిద్యాలయాన్ని సందర్శించి తనిఖీలు నిర్వహించే ప్రక్రియ కొనసాగుతోంది.

## ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థులకు న్యాయం చేయాలి

### యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై మంత్రి లోకేష్ స్పందించాలి: ఎస్ఎఫ్ఐ

మంగళగిరి, నవంబర్ 6, ప్రభాతవార్త : ఎస్ఆర్ఎం విద్యార్థుల కు మద్దతుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ఎస్ఆర్ఎం యూనివర్శిటీ యాజమాన్యం నిరక్ష్యం కారణంగా 300 మంది విద్యార్థులు హాస్పటల్లో ఉండవలసి వచ్చిందని అన్నారు. గత మూడు నెలలుగా రాష్ట్ర




రాజధాని అమరావతి లోని ఎస్ఆర్ఎం, విట్, యూనివర్సిటీలో భోజనం బాగోటం లేదని విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. వారి ఆందోళన యూనివర్సిటీ యాజమాన్యాలు బెదిరింపులతో అణిచివేస్తున్నారు. దాని ఫలితంగా తీవ్రంగా భోజనం లో కలుషితం అవడం వల్ల విద్యార్థులకి ఆరోగ్యం పాడైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందే ఆ యూనివర్సిటీల పైన తగిన చర్యలు తీసుకొని ఉంటే ఈరోజు విద్యార్థుల హాస్పటల్ పాలావాల్సిన అవసరం ఉండేది కాదని అన్నారు. లక్షల రూపాయలు ఫీజులు కడుతున్న మంచి ఆహారం పెట్టకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఆహారం బాగోటలేదని విద్యార్థులు ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా ఆస్వాస్పదమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో విద్యార్థులతో మాట్లాడటానికి సమయం కేటాయించి వెళ్తారు గాని, వారు భోజనం బాగా లేదని ధర్నాలు చేస్తుంటే కనీసం పట్టించుకోవటం లేదని విమర్శించారు విద్యార్థులతో ముచ్చట్లు చెప్పడానికే కాదు వారి సమస్యలు వినేందుకు కూడా అధికారులు మంత్రులు వెళ్లాలని ఆయన అన్నారు. నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా ఉండి రాష్ట్ర రాజధానిలో వేలాది మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు ఇప్పటికైనా నారా లోకేష్ వెంటనే స్పందించి దీనిపైన విచారణ కమిటీ వేయాలని కోరారు. విచారణ కమిటీ వేసి యూనివర్సిటీ పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు సమస్యలను ఎవరికి చెప్పనివ్వకుండా నిర్బంధిస్తున్నారని ఈ విషయాల పైన తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో రాజధాని లోని ప్రైవేట్ యూనివర్సిటీలను బంద్ కు పిలుపునిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే పవన్ కుమార్, ఎస్కే సమీర్, జిల్లా సహాయ కార్యదర్శి బి సౌమ్య, స్థానిక ఎస్ఎఫ్ నాయకులు రాజశేఖర్, వంశీ, మున్నా, ఎం బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## 7 నుంచి రెండు వారాలపాటు ఎస్ఆర్ఎం వర్సిటీకి సెలవులు

మంగళగిరి, నవంబరు 6, ప్రభాతవార్త: ఏపీ ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీకి ఈనెల 7వ తేదీ నుంచి 23 వరకు సెలవులు ప్రకటించినట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని, వారి శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని యూనివర్సిటీ అంతటా సమగ్రంగా శానిటైజేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ప్రకటన లో పేర్కొన్నారు. ఈ రోజుల్లో మెస్ తో పాటు వంట గదులు, హాస్టళ్లు మొత్తం పరిశుభ్రం చేయడం జరుగుతుందన్నారు. సెలవులు ప్రకటించిన నేపథ్యంలో హాస్టల్ విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ సూచించారు.

## కెఎల్‌యు లో నైతిక విలువలు-భావోద్రేకాల నియంత్రణపై అవగాహన సదస్సు

తాడేపల్లి,నవంబర్ 6,ప్రభాతవార్త : విలువలు పాటించినప్పుడే విజయం సాధించవచ్చని ప్రముఖ సోషల్ ఆక్టివిస్ట్,కౌన్సిలర్ మాలతీ అన్నారు.గురువారం కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన కేఎల్‌యు లో నైతిక విలువలు-భావోద్రేకాల నియంత్రణపై అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ,ప్రతి విద్యార్థి నైతిక విలువలు కలిగి ఉన్నప్పుడు ఉన్నతమైన లక్ష్యాలను అధిరోహించడానికి అవకాశం ఉంటుందన్నారు.అదేవిధంగా యువతను పెడద్రోవ పట్టించే స్నేహాలకు,బంధాలకు దూరంగా ఉన్నప్పుడే కోరుకున్న ఆశయాలను చేరుకుంటారని తెలియజేశారు.కార్యక్రమంలో విసి డాక్టర్ జి.పార్థసారథి వర్మ,ఆచార్య డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్,డాక్టర్ రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జ్ డీన్ కె.ఆర్.ఎస్.ప్రసాద్,కెఎల్ ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ క న్వీనర్ రూత్ రమ్య,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్ శ్రీలక్ష్మీ,విజయరత్నం,సిఈసి విభాగం సైకాలజిస్టులు కిషోర్,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సహకారం కోసం కెఎల్‌యు ను సందర్శించిన రట్జర్స్ బిజినెస్ స్కూల్ అసిస్టెంట్ డీన్





తాడేపల్లి,నవంబర్ 6,ప్రభాతవార్త : ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ది చెందిన రట్జర్స్ లో భాగమైన ది స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ న్యూజెర్సీలో భాగమైన రట్జర్స్ బిజినెస్ స్కూల్ అసిస్టెంట్ డీన్ థామస్ హిల్ గురువారం కెఎల్‌యు ని సందర్శించారు.ఇది టాప్ 15యుఎస్ పబ్లిక్ యూనివర్సిటీల్లో ఒకటిగా నిలిచింది.తన పర్యటన సందర్భంగా,మిస్టర్ హిల్ తన ప్రపంచ కేరీర్ ట్రెండ్‌లు,అభివృద్ధి చెందుతున్న యుఎస్ జాబ్ మార్కెట్ మరియు బిజినెస్ అనలిటిక్స్,క్వాంటిటేటివ్ ఫైనాన్స్,హెల్త్‌కేర్ అనలిటిక్స్ వంటి రంగాల్లో మాస్టర్స్ ప్రోగ్రామ్‌లు వృత్తిపరమైన వృద్ధిని ఎలా వేగవంతం చేయగలవో అనే దానిపై చివరి సంవత్సరం విద్యార్థులకు ఆకర్షణీయమైన ప్రసంగం చేశారు.కెఎల్ వర్సిటీ రట్జర్స్ బిజినెస్ స్కూల్ మధ్య సహకారానికి గల సంభావ్య రంగాలను చర్చించడానికి మిస్టర్ హిల్ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మతో కూడా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కెఎల్‌యు రట్జర్స్ ఇండియా టూర్‌లో చేర్చడాన్ని సూచిస్తుంది.ఇది ఇప్పటికే ఐఐఎం ఇండోర్,ఎక్స్‌ఎల్ ఆర్ఐ జంషెడ్‌పూర్ వంటి అగ్ర సంస్థలను కలిగి ఉంది.డాక్టర్ జి.పి.సారథివర్మ అతిథిని సత్కరించారు.డాక్టర్ పివిఆర్ ప్రసాద్‌రావు,డాక్టర్ అనుష,జమీందార్ వంటి సీనియర్ అధ్యాపకులు ఈ సంభాషణలో పాల్గొన్నారు.

## మునగ పంట వేయండి, ప్రభుత్వ ప్రోత్సాహం అందుకోండి

పెదనందిపాడు నవంబర్ 6,(ప్రభాతవార్త) మునగ పంట సాగు, ప్రోత్సాహం కొరకు ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రాయితీ ఇస్తుందని ఎంఎస్ఆర్జిఎస్ ఏపీఓ సాంబశివరావు తెలిపారు. గురువారం పెదనందిపాడు మండలం వరగాని గ్రామంలో రైతులకు మునగ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ పెరటి మొక్క నుండి వాణిజ్య పంట వరకు



మునగ సాగు పెరిగిందన్నారు. మునగ కాయలకే కాకుండా ఆకులకు కూడా విపరీతంగా గిరాకీ పెరిగిందని తెలిపారు. విటమిన్ ఎ, సి, కాల్షియం, ఐరన్ అంటే పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాకుండా రోగనిరోధక శక్తి పెరగడానికి రక్తపోటు నియంత్రించడానికి మధుమేహం బరువు తగ్గటం జుట్టు పెరుగుదలకు మునగ తోడ్పడుతుందన్నారు. తమిళనాడు వంటి ప్రాంతాలలో మునగాకు పొడిని కూరలలో ఎక్కువగా వినియోగిస్తూ పిండి వంటకాల తయారీలో కూడా వినియోగిస్తారని తెలిపారు. అలాంటి ప్రాంతాల నుండి పీకే ఎమ్ వన్ వెరైటీ విత్తనాలను రైతులకు పెదనందిపాడు వ్యవసాయ మరియు అనుబంధ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా సమీకృత వ్యవసాయంలో భాగంగా మునగ విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వీటి నిర్వహణకు రెండు సంవత్సరముల పాటు ప్రభుత్వం లక్ష రూపాయలకు పైగా సహకారం అందిస్తుందని తెలిపారు. 25 సెంట్లు నుండి ఒక ఎకరం విస్తీర్ణం వరకు రైతులు సాగు చేసుకోవచ్చని, అంతరపంట, ఎరువులు, తోట నిర్వహణకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా డ్రయ్యర్లు, డ్రిప్ ఇరిగేషన్ వంటి పరికరాలు రాయితీపై పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్సి యాంకర్ పర్సన్ కె చారుశ్రీ, ఎంపీఈవో శ్రావణి, రైతు సోదరులు పాల్గొన్నారు.

## కట్రపాడులో రూ.6 లక్షల నిధులతో అంగన్వాడి కేంద్రాల ఆధునీకరణ



పెదనందిపాడు నవంబర్ 6 (ప్రభాతవార్త )పెదనందిపాడు మండలంలోని కట్రపాడు లో ఎస్సీ, మరియు ఓసి, అంగన్వాడీ కేంద్రాలను, జిల్లా పరిషత్ నిధుల ఆరు లక్షల గ్రాంటుతో, గ్రామ సర్పంచ్ కొమ్మినేని దుర్గాప్రసాద్ అంగన్వాడీ కేంద్రాలను రీ మోడలింగ్ చేయించిన సందర్భంగా. గురువారం ఐసిడిఎస్,సి డి పి ఓ,జి విజయలక్ష్మి ్మ , సూపర్వైజర్ ఎండి జరీనా లు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు . అనంతరం వారు ఎంపీటీసీ చెల్లి లక్ష్మి ్మ , ఉప సర్పంచ్ రుద్రపాటి సులోచన ల తోపాటు అంగన్వాడి కార్యకర్తలు తమ అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి సహకరిస్తు చేయూతనిస్తున్న, సర్పంచ్ దుర్గాప్రసాదను పట్టు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.

## డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలకు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికలు

కారంపూడి, నవంబరు 6 ప్రభాతవార్త: జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు దుర్గి జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం జరిగాయి. పోటీలకు కారంపూడి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు





పాల్గొన్నారు. అండర్-17 కబడ్డీ పోటీలకు జిల్లా స్థాయికి ఇద్దరు బాలికలు ఎంపికయ్యారు. జి.పూజ, పి.స్వాతిబాయి ఎన్నికవడంతో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ సరస్వతి ప్రత్యేక అభినందనలు తెలిఎపారు. స్వాతి రెండోస్థానంలో ఎంపికవడం గర్వకారణమని అభినందించారు. క్రీడల్లో బాలికలు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుంచి క్రీడల్లో మంచి స్థాయికి రావడం అభినందనీయమని పీఈటీ పరిమళ అన్నారు.

## సీఐను మర్యాదపూర్వకంగా కలిసిన ఫైనాన్స్ వ్యాపారస్తులు

కారంపూడి, నవంబరు 6 ప్రభాతవార్త: ఆటో ఫైనాన్స్ వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఎంప్లాయిస్ ఆటో ఫైనాన్స్ వ్యాపారస్తులు గురువారం సీఐ శ్రీనివాసరావు దృష్టికి



తీసుకెళ్లారు. పోలీసు స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐను సన్మానించారు. ప్రస్తుతం వ్యాపారుల పరిస్థితి సక్రమంగా లేదని ఫైనాన్స్ తీసుకొని ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. సమస్యలను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని సీఐ శ్రీనివాసరావును కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో ఎంప్లాయిస్ ఫైనాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొగ్గవరపు శ్రీనివాసరావు, గనిది శివనాగేశ్వరరావు, సూర్య కోటేశ్వరరావు, ముచ్చర్ల రామకోటేశ్వరరావు, పయ్యావుల శ్రీనివాసరావు, బండారు వీరేశ్వరరావు, రాజు పాల్గొన్నారు.

## జాబ్ కార్డు కలిగిన ప్రతిఒక్కరికీ ఉపాధి

కారంపూడి, నవంబరు 6 ప్రభాతవార్త: జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ ఉపాధి హామీ పథకం కింద పని కల్పించడం జరుగుతుందని ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉపాధి హామీ గ్రామసభలు కారంపూడి మండలం వేపకంపల్లి గ్రామంలో గురువారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలంలోని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి కావలసిన పనులను గుర్తించామన్నారు. పనికి తగిన వేతనం కూడా



లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాణావత్ సరస్వతిబాయి, ఏపీఓ కట్టా నాగేశ్వరరావు, కార్యదర్శి కసిన్యానాయక్, రవీంద్ర, కూటమి నేతలు, ఉపాధి సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గుండెపోటుతో టీడీపీ కార్యకర్త మృతి




కారంపూడి, నవంబరు 6 ప్రభాతవార్త: గుండెపోటుతో తెలుగుదేశం పార్టీ కార్యకర్త మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది. ఎన్టీఆర్ బొమ్మ సమీపంలో నివాసం ఉంటున్న కొండా సత్యనారాయణ వయసు (31) గత రాత్రి తీవ్రంగా గుండెనొప్పి రావడంతో సమీపంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షలు జరిపి గుండెపోటుగా గుర్తించి మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలిస్తుండగా అక్కడికక్కడే మృతి చెందాడు. తొలి నుంచి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించాడు. తన తండ్రి వెంకటేశ్వర్లు అడుగుజాడలో టీడీపీ నేతగా ఉన్నారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## ప్రైవేటీకరణతో పేదలకు వైద్యవిద్య దూరం

### వైసీపీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు తాడి వెంకటేశ్వరరెడ్డి

వెల్దుర్తి, నవంబరు 6 ప్రభాతవార్త: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల పేదలకు వైద్యవిద్య దూరం కావడమే కాకుండా పేదలకు వైద్యం దూరం అవుతుందని వైసీపీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు తాడి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పిలుపు మేరకు రచ్చబండ కార్యక్రమం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ బుధవారం వెల్దుర్తి మండలం రచ్చమలపాడు గ్రామంలో తాడి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో





నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగు గ్రామాల అదనస్ఎన్ పరిశీలకులు కుర్ర పోతురాజు, గ్రామ వైసీపీ మాజీ సర్పంచ్ పార్లపల్లి గాలయ్య, తోట వెంకటేశ్వర్లు, తోట శ్రీనుబాబు, పెన్నబోయిన మార్కొండయ్య, పార్లపల్లి చిన్న గాలయ్య, తోట వెంకయ్య, తోట వెంకటనారాయణ, తోట వెంకటేశ్వర్లు, కాకునూరి వెంకటేశ్వర్లు, తోట వీరయ్య, గార్లపాటి వెంకటరామయ్య, గార్లపాటి వెంకటయ్య, కందుల సుబ్బారెడ్డి, మునుకూరు పెదమార్కొండారెడ్డి, హనుమల రామస్వామిరెడ్డి, కుక్కమూడి కనకాంబరం, కుక్కమూడి దాసు, కుక్కమూడి రాంబాబు, రెంటాల ఆంజనేయులు, షేక్ జానీబాష, షేక్ పాషా, జెవిశెట్టి లింగయ్య, పులగం నారపరెడ్డి, తోట నాగరాజు, రెంటాల చిన్న మల్లయ్య, బిల్లా గాలయ్య, గజ్జల పెదవెంకయ్య, కర్పూరపు కోటిరెడ్డి, కనకచెన్నయ్య, జిల్లా సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చల్లా శివారెడ్డి, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మురుగు నీటి సమస్యతో సతమతం!

రేపల్లె, నవంబరు 6, ప్రభాతవార్త: పట్టణంలో మురుగునీటి పారుదల వ్యవస్థ అధ్వాన్నంగా తయారైంది.భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాల్లో నీరు తిష్టవేస్తోంది.దుర్గంధం వెదజల్లుతుంటే



ప్రజలు భరించలేక పోతున్నారు.దోమలు విజృంభించటంతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోతోంది.ప్రజలు రోగాలబారిన పడుతున్నారు.లోతట్టు ప్రాంతాల్లోని నీటిని తొలగించాలంటే మోటార్లను వినియోగించాల్సి వస్తోంది.ప్రభుత్వ కార్యాలయాల ప్రాంతాల్లో సైతం వర్షపు నీరు నిల్వ ఉండటం దుర్గంధం వెదజల్లటం పరిపాటిగా మారింది.రేపల్లె అగ్నిమాపక శాఖ కార్యాలయం వద్ద మోటార్ల ద్వారా వర్షపు నీటిని అగ్నిమాపక శాఖ సిబ్బంది తొలగిస్తున్నారు.పేదలు నివసించే కాలనీలు డ్రైనేజీ సమస్యను ఎదుర్కొంటున్నాయి.మురుగునీటి పారుదల వ్యవస్థపై రేపల్లె మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరాన్ని ప్రజలు గుర్తుచేస్తున్నారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఆనందబాబు

రేపల్లె, నవంబరు 6, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నదని రాష్ట్ర మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు.గురువారం భట్టిప్రోలు శివారు అద్దేపల్లిలో జరిగిన సభకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, ఐలవరంలో జరిగిన సభకు గ్రామ కమిటీ అధ్యక్షుడు దీపాల శివప్రసాద్ అధ్యక్షత వహించారు.ఈ సభల్లో పాల్గొన్న ఆనందబాబు మాట్లాడుతూ తుఫాన్ బాధితులను ఆదుకోవడంలో



కూటమి ప్రభుత్వం విజయవంతమైందని స్పష్టం చేశారు.తుఫాన్ సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో వ్యవహరించడం వలన ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదన్నారు.వైసీపి హయాంలో తుఫాన్ వస్తే ఎటువంటి సహాయాన్ని బాధితులకు అందించలేదని ఆయన విమర్శించారు.భట్టిప్రోలులో 170 మంది చేనేత కార్మికులకు,ఐలవరంలో 616 మంది చేనేత కార్మికులకు 50 కిలోల వంతున బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేసినట్లు ఆనందబాబు చెప్పారు.తుఫాను పునరావాస కేంద్రాలకు వచ్చిన ప్రతి ఒక్కరికీ రూ.1000 ఆర్థిక సహాయం అందించటం జరిగిందన్నారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంస్లాయిబాబా మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు నిత్యవసరాలు అందించే విధంగా శాసనసభ్యుడు ఆనందబాబు చేసిన కృషి అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్,వైస్ చైర్మన్ లు గొట్టిపాటి జయ వెంకటపూర్ణ కుమారి,అమ్మిశెట్టి కిషోర్,తహసీల్దార్ ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్.వెంకటరమణ,ఊసా రాజేష్,మాచర్ల నాగరాజు,తిరువీధుల బాలాజీ,డొక్కు శ్రీనివాసరావు, వై.జయశీలరావు,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభకు ప్రతిఫలం..!



రేపల్లె, నవంబరు 6, ప్రభాతవార్త:ప్రతిభకు తగిన ప్రతిఫలం లభించిందని నగరం మండలంలోని సజ్జావారిపాలెంకు చెందిన ప్రముఖ కళాకారుడు వల్లభనేని సత్యసాయి బాబు చెప్పారు.గురువారం ఆయన మాట్లాడుతూ 350 కళాఖండాలు రూపొందించిన తనకు లభించిన యుఎస్ఎ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అవార్డును రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదుగా అందుకోవడం సంతృప్తికరంగా ఉందన్నారు.మంత్రి సత్యప్రసాద్ ప్రశంసలు లభించడం తనలో మరింత ఉత్సాహాన్ని పెంచిందని సత్యసాయి బాబు పేర్కొన్నారు.

## సూర్యలంక తీరానికి ఆర్‌డివోకు అనుమతి లేదా?

### గేటుకు వేసిన తాళం ఎవరివద్ద ఉంది?

బాపట్ల,నవంబర్ 6,ప్రభాతవార్త: బాపట్ల సూర్యలంక సముద్రతీరానికి భక్తులు,పర్యాటకులకు అనుమతిలేదు.వీరికే కాదు బాపట్ల ఆర్డీవోకు కూడాఅనుమతి లేదనేది అక్కడ పరిస్థితులను బట్టి అర్థం చేసుకోవాల్సి వస్తుంది.సూర్యలంక సముద్రతీరంలో ఇటీవల సంభవించిన మొంథాతుఫాను ప్రభావంతో తీరంలో నెలకొన్న పరిస్థితులను దృష్ట్యా తీరంలో సముద్రస్నానాలకు అనుమతిని నిలుపుదల చేశారు.దీనిలో భాగంగా తీరంలో ఉన్న పెద్ద గేటుకు తాళం వేశారు. అంత వరకు బాగానే ఉంది.కాని గురువారం బాపట్ల ఆర్డీవో గ్లోరియా తీరంలోని పరిస్థితులను గమనించడానికి తీరానికి వెళ్లారు.అయితే తీరంలో ఉన్న గేటుకు వేసి ఉన్న తాళం కనపడకపోవడంతో ఎవరివద్ద ఉందో తెలియ సుమారు 20 నిమిషాలకు పైగా ఆర్డీవో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.చివరకు గేటుకు వేసిన తాళాన్ని పోలీసులు పెద్దసుత్తితో పగలగొట్టి తాళాన్ని తీశారు..తీరంలో పర్యవేక్షణ ఏవిధంగా ఉందో అధికారులకే తెలియాలి. గేటుకు తాళం ఎందుకు వేశారు.నిత్యం మెరైన్ పోలీసులు,రూరల్ పోలీసులు, రెవిన్యూ,పంచాయితీ సిబ్బంది తీరంలో విధులు నిర్వహిస్తూ ఉంటారు. పర్యాటకులు తీరానికి చేరుకోకుండా నిత్యం పర్యవేక్షణ జరుగుతుంది.అయినప్పటికి తాళం వేయాల్సిన అవసరం ఎందుకు వచ్చింది.వేసిన తాళాలు ఎవరి వద్ద ఉన్నాయో కూడా పర్యవేక్షణ లేదు.చివరికి తాళాన్ని పోలీసులు పగలగొట్టడంతో ఆర్డీవో గ్లోరియా,తహశీల్దార్ సలీమా తమసిబ్బందితో తీరంలోని పరిస్థితులను గమనించారు.



సూర్యలంక సముద్రతీరంలో గేటుకు వేసిన తాళాన్ని పగల గొడుతున్న పోలీసులు



తీరంలో పరిస్థితులను గమనించి సిబ్బందికి సూచనలు అందిస్తున్న ఆర్డీవో గ్లోరియా

## భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవం

పొన్నూరు, నవంబరు 6,ప్రభాతవార్త: గుంటూరు పట్టణంలోని లాలాపేటలో వేంచేసియున్న శ్రీ పద్మావతి ఆండాళ్ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా జరిగింది. ప్రత్యేకంగా పెదమాక తిరునామాన్ని ఏర్పాటు చేసి ప్రమిదలతో ఆకర్షణీయంగా నిలిపారు. ఈ కార్యక్రమానికి తొలుత దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ తల్లాప్రగడ సుభద్ర వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున



దేవాలయానికి తరలి వచ్చారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు తీర్థప్రసాద వినియోగం జరిగింది. అసిస్టెంట్ కమిషనర్ సుభద్ర పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# బాపట్ల జిల్లా వార్త



## ఓటర్ల ప్రక్షాళన జాబితా రూప కల్పనపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించాలి

బాపట్ల,నవంబర్ 6,ప్రభాతవార్త: ఓటర్ల ప్రక్షాళన జాబితా (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) రూప కల్పనపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించాలని ఏపీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. ఓటర్ల ప్రక్షాళన జాబితా తయారీపై అన్ని జిల్లాల కలెక్టర్లకు గురువారం వర్చువల్ విధానంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏపి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితా రూపకల్పనకు బిఎల్ఓ లు సర్వే చేయాలన్నారు.. 2002 సంవత్సరం నాటి ఓటర్లు, 2025 ఓటర్ల జాబితాతో పోల్చి విచారణ చేయాలన్నారు. ఇంటింటా ఓటర్ల సర్వే





విచారణ జరిపించాలన్నారు. 2002 సంవత్సరంలో ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారు ఆధారాలు చూపించాల్సిన అవసరం లేదని 1987 నుంచి 2004 వరకు ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్ల ను తండ్రి పేరుతో అనుసంధానిం చాలన్నారు. 2004 తర్వాత ఓటర్లుగా నమోదైన వారంతా తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యుల ధ్రువీకరణ తప్పనిసరిగా ఉండాలన్నారు. బి ఎల్ ఓ లు ఇంటింటా సర్వే చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకుని ,ఓటర్ల ధ్రువీకరణ పత్రాల పరిశీలన తప్పనిసరిగా చేపట్టేలా అధికారులు శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ ప్రక్రియను రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో చేపట్టాలన్నారు. నూతనంగా ఓటు హక్కు పొందిన వారికి ఓటర్ల గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. వేమూరు నియోజకవర్గానికి ఈఆర్వో పోస్ట్ ఖాళీ అయిందని, తక్షణమే ఉప కలెక్టర్ ను నియమించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఉప కలెక్టర్ నాగిరెడ్డి వేరొక జిల్లాకు బదిలీపై వెళ్లారని, ఆ స్థానంలో మరొకరిని నియమించాలని కోరారు, ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎస్.కె షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఏటీఎం, అరకు కాఫీ సెంటర్ ఏర్పాటు చేయాలి

బాపట్ల,నవంబర్6,ప్రభాతవార్త: కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఏటీఎం, అరకు కాఫీ సెంటర్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయం వెనుక వైపు ప్రహరీ గోడ తక్షణమే నిర్మించాలన్నారు.సమీకృత



కలెక్టరేట్ భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంతర్గత రహదారుల నిర్మాణం త్వరగా ప్రారంభించాలని ఆర్ అండ్ బి డిఈ అరుణకుమారి ని ఆదేశించారు. కార్యాలయం ప్రాంగణంలో ఏటీఎం యంత్రం ఏర్పాటు చేయాలని ఎల్డీఎం శివకృష్ణ కు సూచించారు. కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు, వివిధ ప్రాంతాల నుంచి కలెక్టరేట్ కు వచ్చే ప్రజల కొరకు అరకు కాఫీ సెంటర్ ఏర్పాటు చేయాలని మెప్మా పిడిని ఆదేశించారు. పోలీస్ కవాతు మైదానాన్ని ఎత్తు పల్లాలు లేకుండా సమతుల్యం చేయాలని, పక్కనే మురుగునీటి కాల్వ నిర్మించాలన్నారు. మైదానంలో నీరు నిల్వ లేకుండా చక్కని ప్రణాళికతో నిర్మించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయన వెంట డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జున రావు, ఈ టి సి ప్రిన్సిపాల్, పాల్గొన్నారు.

## 13న యూనిట్ మార్చ్



బాపట్ల,నవంబర్06,ప్రభాతవార్త:దేశ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఈనెల 13వ తేదీన యూనిట్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ గురువారం స్థానిక కలెక్టరేట్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ సమైక్యత భావంతో నేటి యువత ముందుకు సాగాలన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువతతో ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. యువతను చైతన్యపరిచి దేశ సమైక్యతను చాటి చెప్పాలన్నారు. యువతను సమీకరించాలన్నారు. బాపట్ల జిల్లాలో ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జున్ రావు, నెహ్రూ యువ కేంద్రం ఉప సంచాలకురాలు కిరణ్మయి, ఐటీసీ ప్రిన్సిపాల్, తదితరులు పాల్గొన్నారు.


## పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ





కర్లపాలెం,నవంబర్06,ప్రభాతవార్త: నిరుపేదలకు నిత్యావసర సరుకులను డైలీ బ్రెడ్ మిషన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రతినెలా పంపిణీ చేస్తున్నామని సంస్థ అధ్యక్షులు జిడుగు రాజరత్నం అన్నారు.కర్లపాలెం మండలం లోని యాజలి పంచాయతీ పరిధిలో గల అక్కిరాజు దిబ్బ కాలనిలో నివసిస్తున్న నిరుపేదలకు గురువారం సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రాజరత్నం నిత్యావసర సరుకుల ను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు ముక్కాల జోసఫ్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం



బాపట్ల,నవంబర్6,ప్రభాతవార్త: బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.అతి వేగం రెండు ప్రాణాలను బలికొంది.ఈ ప్రమాదం చూపనులను సైతం భయభ్రాంతుకు గురిచేసింది. వివరాల్లోకి వెలితే పట్టణంలోని గడియార స్దబం ప్రాంతంలో బుధవారం రాత్రి 3గంటల సమయంలో అతివేగంగా వచ్చిన బైక్ లారీని ఢీకొట్టింది.చీరాల నుంచి పొన్నూరు వైపు వెలుతున్న లారీని సూర్యలంక రోడ్డునుంచి వస్తున్నద్విచక్రవాహనం వేగంగా ఢీ కొంది.ఈ ఘటనలో ఇద్దరు యువకులు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందారు.మృతులు గుంటూరు జిల్లా కొరిటపాడుకు చెందిన షేక్ రిజ్వాన్ (21), చింతల నాని (21) సూర్యలంక బీచ్‌కి వెళ్లారు. అయితే బీచ్ మూసివేయడంతో తిరిగి గుంటూరుకి బయల్దేరారు.ఈ క్రమంలో అర్ధరాత్రి 3గంటల సమయంలో బాపట్ల గడియారం స్తంభం కూడలి వద్ద చీరాల నుంచి గుంటూరు వైపు వెళ్తున్న లారీని ఢీకొట్టారు. దీంతో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు అమాంతం ఎగిరిపడి ఘటనా స్థలంలోనే మృతిచెందారు. మృతులతో పాటు గుంటూరు నుంచి మొత్తం 6గురు యువకులు మూడు ద్విచక్రవాహనాలపైబాపట్ల వచ్చినట్లు సమాచారం.

## భక్తిశ్రద్ధలతో స్వామివారి గ్రామోత్సవం



పొన్నూరు, నవంబరు 6,ప్రభాతవార్త: పట్టణంలో వేంచేసియున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహోత్మవాలు ముగిశాయి. ముగింపు సందర్భంగా గురువారం రాత్రి శ్రీ స్వామివారి ఉభయ దేవేరిలతో స్వర్ణపురి పట్టణ పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్సవంలో దర్శనమిస్తున్న స్వామివారికి భక్తులు బిందెలతో తెచ్చిన నీటిని వారగా పోసి కథలీఫలాలు, నారికేళాలు సమర్పించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. గ్రామోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ధర్మకర్తల మండలి ఛైర్మన్ కోట రవిశంకర్, కొల్లిపర రమేష్‌బాబు, అవ్వారు ఆంజనేయులు నేతృత్వంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## 38.282 కిలోల వెండి ఆభరణాలు బహూకరణ

పొన్నూరు, నవంబరు 6,ప్రభాతవార్త: గుంటూరుకు చెందిన శర్వాణా నరేంద్ర అనే భక్తుడు పట్టణంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామివారికి 38.282కిలోల వెండి ఆభరణాలను సమర్పించారు. గురువారం స్వామివారి సన్నిధిలో దేవాలయ కార్యనిర్వహణాధికారికి వెండి ఆభరణాలను స్వాధీనం చేశారు. ముందుగా వాటికి సంప్రోక్షణ, తదితర



పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. సమర్పించిన ఆభరణాల్లో నామం, కళ్ళు, యజ్ఞోపవీతం, తమలపాకులు, మకరతోరణం, ఉత్సవమూర్తి కిరీటాలు,గంట, సీతారాముల విగ్రహారములు, కుంభహారతి, తీర్థం గిన్నె, ఉద్ధరిణి, దీపహారతి, గ్లాసులు, కలశం, శఠగోపురం, హారం, నాన్‌తాడు పచ్చలు, కెంపులు ఉన్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా శ్రీ వీరాంజనేయస్వామివారికి తమలపాకుల పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొని దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ గుప్తా, సభ్యులు కలపాల విజయలక్ష్మి, కత్తుల రవికిరణ్ తదితర సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొర్రు రామారావు,మాదల వెంకటేశ్వరరావు, ఆరెప్రసాద్, తోట ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## దాతల దాతృత్వాన్ని గుర్తిస్తాం

**-భక్తులకు జవాబుదారీగా పాలన అందిస్తాం**

**-దేవాలయాల పవిత్రను కాపాడుతాం -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

పొన్నూరు, నవంబరు 6,ప్రభాతవార్త: దాతల దాతృత్వాన్ని గుర్తించేవిధంగానూ, దాతలు అందించిన దాతృత్వానికి జవాబుదారీగానూ ధర్మకర్తల మండలి సభ్యులు, దేవాలయ సిబ్బంది మసలుకోవాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కోరారు. స్థానిక దేవాలయం ధర్మకర్తల మండలి సమావేశ



మందిరంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడారు. దేవాలయాల అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని చెప్పారు. దాతలు ఇచ్చిన ప్రతిపైసాకు జవాబుదారీగా ఉండాలన్నారు. దేవాలయాల పవిత్రతను కాపాడాలన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేవిధంగా చూడాల్సిన బాధ్యత పాలక మండలి, అధికారులు, సిబ్బందిపై ఉందన్నారు. దాతలు ముందుకు రావాలని, దేవాలయాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. శర్వాణా నరేంద్ర దంపతులు ఉదారంతో స్వామివారిపై ఉన్న అభిమానంతో వివిధ రకాల వెండి ఆభరణాలను సమర్పించి మత భక్తిప్రపత్తులు చాటుకున్నారన్నారు. దాతలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతులు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అర్చకస్వాములు కూడా ఆగమ శాస్త్రం ప్రకారం, దేవాలయాల ఆచారాన్ని దెబ్బతీయకుండా పవిత్రంగా ఉండేవిధంగా కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. దాతలు అందజేసిన దానికి జవాబుదారీగా ఉంటేనే దాతలు ముందుకు వస్తారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తాము ఎప్పుడూ దేవాలయాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. సమావేశంలో కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్. ధర్మకర్తల మండలి ఛైర్మన్ గుప్త, సభ్యులు కత్తుల రవికిరణ్, కలపాల విజయలక్ష్మి తదితర సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సీఏ పట్ల మక్కువ చూపాలి

పొన్నూరు, నవంబరు 6,ప్రభాతవార్త: విద్యార్థులు సాఫ్ట్‌వేర్, డాక్టర్, ఇంజనీరింగ్‌పైనే కాకుండా సీఏ(చార్టెడ్ అకౌంట్) పట్ల కూడా మక్కువ పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా సూచించారు. అమీన్ సప్లయిర్స్ అధినేత పఠాన్ ఖాదర్‌ఖాన్ కుమార్తె పఠాన్ ఫర్జానా సీఏకి అర్హత సాధించిన సందర్భంగా



పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ బాషా, అంజుమన్ కమిటి గౌరవాధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), మైనార్టీ నాయకులు షేక్ జహీర్, పఠాన్ మునీర్‌ఖాన్ తదితరులున్నారు.

## నాణ్యతా ప్రమాణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**-జాయింట్ కలెక్టర్ అవుతోష్ శ్రీవాస్తవ**

పొన్నూరు, నవంబరు 6,ప్రభాతవార్త: టెక్నికల్ సిబ్బంది నాణ్యతా ప్రమాణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, రైతుల్లో కూడా నాణ్యత పట్ల అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సూచించారు. స్థానిక లయన్స్‌పాలీ సర్వీస్ సెంటర్‌లో గురువారం జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టెక్నికల్ అసిస్టెంట్లు నాణ్యత అనే విషయంలో చాలా జాగరూకతతో ఉండాలన్నారు. ధాన్యం తేమశాతం నిర్ధిష్ట ప్రమాణాలలో ఉండేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతు సేవా కేంద్రం వద్ద నియమించిన టెక్నికల్ అసిస్టెంట్, ధాన్యం తేమ శాతం పరిశీలించి, తద్వారా కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోనె సంచులు ముందస్తుగానే రైతు సేవ కేంద్రంలో ఏర్పాటు చేయాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ఈ సంవత్సరం ప్రారంభించిన ఇ-బ్యాంకు గ్యారంటీ పద్ధతిని దృష్టిలో పెట్టుకొని, వీలయినంత త్వరగా ఇ-బ్యాంకు గ్యారెంటీ తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలులో మిల్లలర్లు తమ పాత్రను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలు కార్యకలాపాలలో జీపిఎస్ అమర్చిన వాహనాలు మాత్రమే ధాన్యం రవాణా కోసం ఉపయోగించాలన్నారు. వాహనాల వివరాలను ముందస్తుగా పోర్టల్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు తహశీల్దార్లు, వ్యవసాయాధికారులు జిపిఎస్ అమర్చిన వాహనాలను సక్రమంగా ఉపయోగించి రవాణ ప్రక్రియను సులభతరం చేసి, ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పౌరసరఫరాల సంస్థ మేనేజర్ కె.తులసి మాట్లాడుతూ టెక్నికల్ అసిస్టెంట్లకు ధాన్యం సేకరణ విధానాన్ని, దానిలోని మెళకువలను వివరించారు. కార్యక్రమంలో జీడీసీఎమ్మెస్ బిజినెస్ మేనేజర్ హరిగోపాలం, పొన్నూరు, చేబ్రోలు తహశీల్దార్లు మహ్మద్ జియావుల్ హక్, శ్రీనివాసశర్మ, మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్య పేదలకు దూరం....



పొన్నూరు, నవంబరు 6,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత, ప్రజా వ్యతిరేక విధానాల వల్ల వైద్య విద్య పేదలకు దూరమవుతుందని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి ఎందేటి వెంకట సుబ్బయ్య ఆందోళన వ్యక్తం చేశారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రానికి ఎన్నడూ లేని విధంగా 17మెడికల్ కళాశాలలను తెస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమన్నారు. వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయడం ద్వారా పేదలకు వైద్య విద్య అందదన్నారు. ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి, వారి ద్వారా సంతకాలు సేకరించే కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. కోటి సంతకాలు పూర్తి అవగామనే రాష్ట్రపతి, గవర్నర్‌లకు అందజేయున్నట్లు చెప్పారు. పట్టణంలోని19,20వార్డుల్లో ఎందేటి వెంకటసుబ్బయ్య నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, వైకాపా పట్టణాధ్యక్షుడు ఎంఎ మహమూద్, అంజుమన్ కమిటి గౌరవాధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), నాయకులు పీర్‌సాహెబ్, ఇండ్ల రాజేశ్వరి, వెంకట పార్వతి, అద్దూరి మణికంత, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**బహిరంగ వేలం ప్రకటన**

గుంటూరు జిల్లా కొల్లిపర మండలం, కొల్లిపర గ్రామంలోని శ్రీ మునగాల వారి ధర్మ చెరువు సర్వే నెంబరు 824/7లోని సుమారు 12 ఎకరాల విస్తీర్ణంలో రెండు చెరువులలో చేపలు పెంచుకుని పట్టుకొను హక్కును 2 సంవత్సరాల కాలపరిమితికి అనగా ది.22 112025 నుండి ది.21112027 వరకు చేపలు పెంచుకుని పట్టుకొను హక్కును ది.11112025 మంగళవారం ఉదయం 11 గంటలకు పాటు శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం కొల్లిపర (పెద్దదేవుని గుడి) శివాలయం ఆవరణలో ఎండోమెంట్ డిపార్టుమెంటు అధికారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహిస్తాము.పాటలో పాల్గొనేవారు పాటకు ముందే రూ.20 వేలు డిపాజిట్ చేయాలి.హెచ్చు పాటదారుని డిపాజిట్ మినహా మిగిలిన వారి డిపాజిట్లు తిరిగి చెల్లిస్తాము.కాలపరిమితి ముగిసిన వెంటనే చెరువులను తిరిగి స్వాధీనం చేసుకొంటాము.పాట వాయిదా వేయుటకు గాని,అపుటకు గాని,షరతులు మార్పు,చేర్పులకు సంబంధించి చెరువు యాజమాన్యంనకు అధికారం కలదు.పూర్తి వివరములకు పాట నిర్వహణా సమయంలో అధికారులను సంప్రదించగలరు.

కొల్లిపర
తేదీ:01.11.2025

ఇట్లు
మునగాల కృష్ణమూర్తి
వ్యవస్థాపక ధర్మకర్త,
మునగాల వారి ధర్మ చెరువు
కొల్లిపర-522304
సెల్: 6305697272

# పట్టణ సుగాలీ కాలనీలో స్మశాన వాటిక ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

## రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి

చిలకలూరిపేట, నవంబర్ 6, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలో అర్ధ శతాబ్ది కాలానికి పైగా జిల్లాలోని వివిధ తండాల నుండి జీవనాధారం కోసం వలస వచ్చి స్థిరనివాసం ఏర్పరచుకుని జీవనం సాగిస్తున్న పదివేల మందికి పైగా గల షెడ్యూల్డ్ తెగలకు చెందిన సుగాలీలకు కనీస అవసరమైన ప్రత్యేక స్మశాన స్థలాన్ని కేటాయించాలని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్నలు విజ్ఞప్తి చేశారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు సుగాలీల సమస్యను పరిష్కరించాలని కోరుతూ మండల డిప్యూటీ తహసీల్దార్ గారికి వినతి పత్రం సమర్పించారు.



సుదీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని సుగాలీలకు ప్రత్యేక స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించి సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మానవుని కనీస అవసరాలలో ఒకటైన స్మశానం లేక నిరుపేద సుగాలీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాలకులు మారినా ప్రభుత్వాలు మారినా సుగాలీల సమస్య పరిష్కారం కాకపోవడం దురదృష్టకరమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సుగాలీలకు స్మశాన వాటిక స్థలాన్ని ఏర్పాటు చేయాలని చిరకాల అపరిష్కృత సమస్యకు పరిష్కారం చూపించాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేసింది. సుగాలీల స్మశాన వాటిక ఏర్పాటు కు స్థలం కేటాయించేంతవరకు కాంగ్రెస్ పార్టీ దశలవారీ పోరాటాన్ని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న రిటైర్డ్ హవల్దార్ మేజర్ కేతావతు మంత్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం నాయకులు కేతావతు సాంబశివ నాయక్ కేతావత్ భీమా నాయక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ చిలకలూరిపేట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు షేక్ ఖాజాబుడే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పాల బాబు, కె ఆంజనేయులు షేక్ షరీఫ్, షేక్ సునీల్ బాబు, షేక్ ఇస్మాయిల్, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట బైపాస్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

## ఇద్దరు మహిళలు దుర్మరణం



చిలకలూరిపేట, నవంబర్ 6, ప్రభాతవార్త: పట్టణ శివారులోని బైపాస్‌పై బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో రెండు కార్లు బలంగా ఢీకొన్న కారణంగా ఇద్దరు మహిళలు మృత్యువాత పడ్డారు. ప్రమాదంలో నుజ్జునుజ్జైన షిఫ్ట్ కారులో ప్రయాణిస్తున్నవారికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని చిలకలూరిపేట పట్టణంలోని ఆర్కే హాస్పటల్ వైద్యశాలకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మహిళలు దుర్మరణం చెందారు. మృతులను ఈపూరి వారి పాలెం గ్రామానికి చెందిన కనపర్తి వరలక్ష్మి (70), అన్నం బొట్ల వారి పాలెం గ్రామానికి చెందిన చెరుకూరి జయలక్ష్మి (65)గా గుర్తించారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వితంతు పింఛన్ల పంపిణీ

చిలకలూరిపేట, నవంబర్ 6, ప్రభాతవార్త: నాదెండ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో వితంతు పింఛన్లను (పింఛను తీసుకునే భర్త మరణిస్తే భార్యకు ఇచ్చేది) పంపిణీ చేసిన ఎంపీడీవో స్వరూప రాణి, నాదెండ్ల పిఏసిఎస్ అధ్యక్షులు నల్లమోతు హరిబాబు, జూనియర్ అసిస్టెంట్ శివా రెడ్డి, గ్రామ సంక్షేమ సహాయకులు శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.



ఈ నెల నూతనంగా 5 మందికి వితంతు పింఛన్లు మంజూరు కాగా వారందరికీ వాటిని నేడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారంతా తమకు పింఛను రావడానికి సహకరించిన గ్రామ నాయకులు నల్లమోతు హరిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు

# గణపవరంలో బిజెపి మండల ప్రవాస్ యోజన కార్యక్రమం

చిలకలూరిపేట, నవంబర్ 6, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆదేశాలు మేరకు పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ సూచనలు తో పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో మండల ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తున్న బిజెపి నాయకులు పాల్గొన్నారు కార్యక్రమానికి నాదెండ్ల మండలం ప్రోగ్రామ్ ఇంచార్జ్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు విచ్చేసి నాదెండ్ల మండలం బిజెపి మాజీ మండల అధ్యక్షులు పిన్నింటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని నిర్వహించారు




వాటితో పాటు బూత్ కమిటీలు వేయ్యటం కూడా జరిగింది రావిపాటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీలోకి నూతనంగా 50 మంది కొత్తవారిని కూడా ఆహ్వానించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డు ప్రతి బూతులో కమిటీల బలోపేతానికి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ అనే నినాదంతో ప్రతి గడపకు స్వదేశీ ఈవస్తువులని కొనండి అని బిజెపి నాయకులు తో కలిసి నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో స్టిక్కర్లు అంటించడం మరియు పాంప్లెంట్లు పోస్టర్లు గణపవరం గ్రామంలో ప్రజల అందరికీ తెలిపారు ప్రతి ఒక్కరు ఇంటిలో కి స్వదేశీ వస్తువులనే కొనుక్కుంటే మన దేశానికి వచ్చే లాభం మీద అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నాదెండ్ల మండలం ప్రోగ్రాం ఇంచార్జ్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా సెక్రెటరీ గట్ట హేమ కుమార్, పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సింగిరేసు పోలయ్య, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి బండారు నాగరాజు, బీజేవైఎం అధ్యక్షులు పులిగుజ్జు మహేష్, పట్టణ మీడియా ఇంచార్జ్ రావికింది రామకృష్ణ, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ సుభాని, బిజెపి నాయకులు రావిపాటి కోటేశ్వరరావు, మండల్ నేడి కొండలరావు, కాటా శ్రీనివాసరావు, కుమ్మరి అనంతయ్య, రావిపాటి శివకృష్ణ మున్నంగి శ్రీరాం బాబు, షేక్ బాజీవలి తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగాల పేరుతో సుమారు రూ. 5కోట్లు వసూలు: కేసు నమోదు: సిఐ వెల్లడి



చిలకలూరిపేట, నవంబర్ 6, ప్రభాతవార్త: ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల వద్ద నుంచి సుమారు 5 కోట్ల నగదు వసూలు చేసిన ఘటనకు సంబంధించి చిలకలూరిపేట రూరల్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసిన చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బా నాయుడు కేసు నమోదు చేసిన వారి పేర్లు బత్తుల శ్రీ గణేష్, కుమార స్వామి, దొడ్డ రామకృష్ణ, మానుకొండ శ్రీకాంత్ రెడ్డి ల పై కేసు నమోదు చేసిన పోలీసులు సిఐ సుబ్బా నాయుడు బృందం కేసు విచారణ చేపట్టారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విజయం సాధించిన విద్యార్థినులు



యడ్లపాడు, నవంబర్ 6, ప్రభాతవార్త : జాతీయ రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26 సందర్భంగా నిర్వహించిన పోటీలలో యడ్లపాడు జెడ్పీ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. చిలకలూరిపేట నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పోటీలలో వక్తృత్వంలో 9వ తరగతి విద్యార్థిని కె శాంతి ప్రథమస్థానాన్ని కైవసం చేసుకుంటే తృతీయ క్విజ్ విభాగంలో వి నవీన్, కె హసన్, వి లాస్య టీం తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. అదేవిధంగా మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి ఎ యాకోబు, 9వ తరగతి విద్యార్థులు పి జ్యోతి, షేక్ అసియా టీం ద్వితీయ బహుమతిని సాధించారు. దీంతో అయా విజేతలతో పాటు వీరికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు భాస్కర్, మహేష్‌లను పాఠశాల హెచ్ఎమ్ విజయభారతి అభినందించారు.

# వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన

యడ్లపాడు, నవంబర్ 6, ప్రభాతవార్త : వ్యక్తిగత పరిశుభ్రత మరియు మంచి అలవాట్లపై విద్యార్థులకు నరేంద్ర సువర్ణ కుమారి పౌండేషన్ అధ్యక్షురాలు అవగాహన కల్పించారు. గోపాలపురం ఎంపిపిఎస్ మరియు ఎంపియూపిఎస్ చెంఘీస్ఖాన్‌పేట, దింతెనపాడు గ్రామంలోని ఎంపిపిఎస్, తిమ్మాపురం గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో నిర్వహించారు. చెవి, ముక్కు గొంతు మరియు దంతముల సంరక్షణపై అవగాహన కల్పించారు. అయా పాఠశాలలో నిర్వహించిన సమయంలో వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిన విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్స్ అందజేసారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు ఎందేటి ప్రసాదరావు, అయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



## పట్టణంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

నరసరావుపేట, నవంబరు6 ప్రభాతవార్త : పట్టణంలో గురువారం వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి భూమిపూజా కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, వాసిరెడ్డి రవి, బాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మున్సిపల్ డిఈ రఫీ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుమాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో రూ.62లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయటం జరిగిందన్నారు. పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ గ్రాంటు రూ. 25లక్షలు, బీపీఎస్ఎల్ఆర్ఎస్ గ్రాంటు రూ. 30లక్షలతో కలిపి మొత్తం రూ. 55లక్షల వ్యయంతో సీసీ డ్రైయిన్లు , రోడ్డులు నిర్మించటం జరుగుతుందన్నారు. ప్రతి వీధిలో నీరు నిల్వ లేకుండా ఉండే కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అదే విధంగా స్థానిక 15వ వార్డులోని కొండలరావుపేటలో జనరల్ ఫండ్‌లో రూ. 7లక్షలతో నిర్మించిన 400మీటర్ల సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జస్వంతరావు, డిఈ షేక్ మహమ్మద్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా టిడిపి కార్యాలయంలో కొమ్మాలపాటి జన్మదిన వేడుకలు

నరసరావుపేట, నవంబరు6 ప్రభాతవార్త : స్థానిక జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో గురువారం అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, యువ నాయకులు కడియాల లలిత్, పార్టీ సీనియర్ నాయకులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయ గుప్తా, వాసిరెడ్డి రవి, గట్టుపల్లి సత్యనారాయణ, కొట్టా కిరణ్ తదితరులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. కొమ్మాలపాటి నాయకత్వంలో జిల్లాలో టిడిపి ఎంతో బలోపేతం అయ్యిందన్నారు. సియం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన వారి ఇంటింటికి తీసుకెళ్లేందుకు టిడిపి శ్రేణులు పనిచేస్తున్నట్లు వారు తెలిపారు. భవిష్యత్‌లో కొమ్మాలపాటి శ్రీధర్ ఆటు పార్టీలోనూ, ప్రజా సేవలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించి, భగవంతుని ఆశీస్సులు వారిపై మెండుగా నిండు నూరేళ్ళు లభించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడతో పాటు నాయకులు అన్నారు.



## సెల్‌ఫోన్‌ల చోరీ కేసులలో రికవరీ చేసిన వన్ టౌన్ పోలీస్‌లు



నరసరావుపేట క్రైం, నవంబరు6 ప్రభాతవార్త : పట్టణ పరిధిలో చోరీకి గురైన సెల్‌ఫోన్‌లను సిఐ షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో రికవరీ చేసారు. వివరాలను గురువారం స్టేషన్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో తెలిపారు. మొత్తం 11సెల్‌ఫోన్‌లను తిరిగి యజమానులకు అందించారు. డిఎస్పీ హనుమంతురావు ఆధ్వర్యంలో దొంగిలించిన ఫోన్‌లు గుర్తించి చర్యలు తీసుకున్నారు. సిఈఐఆర్ పోర్టల్ అనే నూతన టెక్నాలజీ ద్వారా ఫోన్లు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టారు. ఈ సందర్భంగా సి.ఐ ఫిరోజ్ మాట్లాడుతూ సైబర్ మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అదే విధంగా మొబైల్ ఫోన్ పోయిన వెంటనే పోలీస్‌లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు వంశీకృష్ణ, అరుణరెడ్డి వారి సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో వ్యభిచార స్థావరంపై దాడులు

నరసరావుపేట క్రైం, నవంబరు6 ప్రభాతవార్త : పట్టణంలోని వ్యభిచార స్థావరాలపై గురువారం పట్టణ వన్ టౌన్ సిఐషేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో ఎస్ఐ అరుణరెడ్డి వారి సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించారు. వివరాలను వారు తెలిపారు. జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాల మేరకు రావిపాడు రోడ్డులోని ఏ9 బ్యూటీస్ స్పా సమీపంలోని గృహంలో వ్యభిచారం నిర్వహిస్తున్నారని సమాచారంతో దాడులు నిర్వహించారు. రైడ్ సందర్భంగా ఇరువురు పురుషులు, ముగ్గురు మహిళలు పట్టుబడ్డారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు పోలీస్‌స్టేషన్‌కు తరలించటం జరిగిందని పోలీస్ అధికారులు తెలిపారు. పట్టణంలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను సహించేది లేదన్నారు.



## నేషనల్ ఐపి యాత్ర కాంపిటీషన్‌లో సత్తా చాటిన ఎన్ఈసీ విద్యార్థులు




నరసరావుపేట, నవంబరు6 ప్రభాతవార్త : నేషనల్ ఐపి యాత్ర కాంపిటీషన్‌లో ఎన్ఈసీ విద్యార్థులు సత్తా చాటారు. వివరాలను గురువారం విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఛైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు తెలిపారు. అక్టోబర్24, 25తేదీలలో మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ ఐపి యాత్ర 2025 కాంపిటేషన్‌లో తమవిద్యార్థులు విష్ణువర్ధన్, నాని బెస్ట్ ఇన్నోవేషన్ ప్రాజెక్ట్ అప్రీసియేషన్ అవార్డ్స్ సాధించారని తెలిపారు. తమ విద్యార్థులు కొత్త ఆవిష్కరణలతో ముందుకు వెళుతున్నారని పేర్కొన్నారు. కొత్త ఉత్పత్తుల సేవలు సృష్టించటం వాటినిఅమలు చేయటం విశేషమని కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్ పేర్కొన్నారు. అభినందన కార్యక్రమంలో కళాశాలవైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి , ప్రిన్సిపాల్ డా. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## శకుంతల హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

రొంపిచర్ల, నవంబరు6 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ముప్పాళ్ళ గ్రామంలో గురువారం నరసరావుపేట శకుంతలహాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వివరాలను హాస్పిటల్ ఎండీ డాక్టర్ ఐలా శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలోని పెద్దల సహకారంతో పాఠశాలలో వైద్యశిబిరం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. 100మంది గ్రామస్తులు శిబిరంలో పాల్గొని తమ అనారోగ్య సమస్యలను వివరించారని పేర్కొన్నారు. వారికి షుగర్, బిపి, థైరాయిడ్ వంటి వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణిజరిగిందన్నారు. తమ శకుంతల వైద్యశాలలో అందిస్తున్న ఆధునిక వైద్య పరీక్షలు, సేవలు వివరించి సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఐలా శ్రీనివాస్ కోరారు.



## ఆన్‌లైన్ వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళ అరెస్టు



యడ్లపాడు, నవంబర్ 6, ప్రభాతవార్త : అన్‌లైన్ ద్వారా వ్యభిచారం నిర్వహించుతున్న మహిళను అరెస్ట్‌చేయటం జరిగిందని సిఐ సుబ్బనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ తన నేతృత్వంలో గురువారం ఉదయం యడ్లపాడు పరిధిలో అన్‌లైన్ ద్వారా వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళను గుర్తించటం జరిగిందని, అమెది చిలకలూరిపేట మండలం పసుమర్రు గ్రామం అని అమె ఉంటున్న అద్దె ఇంటి వద్దనే అమెను అదుపులోకి తీసుకోవటం జరిగిందన్నారు. సర్కిల్ పరిధిలో వ్యభిచారం, కోడి పందాలు, కోతముక్కలు వంటి అసాంఘీక మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలను గుర్తించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై టి శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## చోరీకి యత్నించిన దొంగలు

యడ్లపాడు, నవంబర్ 6, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండవీడు కోట గ్రామంలో బుధవారం రాత్రి చోరీకి విశ్వ ప్రయత్నం చేసిన సంఘటన చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై టి శివరామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మొల్లా యాసిన్ నివాసంలో దొంగలు చోరీకి విశ్వ ప్రయత్నం చేయటం జరిగిందని, ఎటువంటి వస్తులువుగాని నగదు గాని చోరీ జరగలేదన్నారు. అయితే క్లూస్ టీమ్‌ను సంఘటన ప్రాంతములో అధారాలు సేకరించటం జరిగిందన్నారు. సంఘటపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించటం జరుగుతుందన్నారు.

# ఆలయాల్లో కార్తీక మాసం ప్రత్యేక పూజలు

వినుకొండ, నవంబర్6, ప్రభాతవార్త: కార్తీకమాసం పురస్కరించుకొని పట్టణంలోని శ్రీనివాసనగర్ నందు గల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు శ్రీనివాసల శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆకాశదీపం సహస్ర దీపోత్సవం నిర్వహించారు. సహస్రనామార్చన అనంతరం కోలాటం





తదితర సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య, సెక్రటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు, ట్రెజరర్ కాళ్ళ రామకోటేశ్వరరావు, కమిటీ సభ్యులు గుడిపాటి కోటేశ్వరరావు, అన్నవీరబ్రహ్మం, కొత్తమాస్ పెద్ద రాములు, అన్నా సుబ్బారావు, చితిరాల పుల్లారావు, ఆలయ సిబ్బంది నరేంద్ర, వాసు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**కాశీ విశ్వేశ్వర ఆలయం:** స్థానిక సురేష్ మహల్ రోడ్డు నందు గల కాశీ విశ్వేశ్వర ఆలయం నందు భక్తులు కార్తీక మాస గురుపౌర్ణమి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో రంగులతో దీపాలతో శివలింగ అర్చన కార్యక్రమం, జ్వాలా తోరణం కనుల పండుగగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సిహెచ్ఎల్ఎన్ మూర్తి, సైదారావు, లాయర్ చంద్రం భావనమోహన్‌రావు, నక్క రమణారావు, మల్లికార్జునరెడ్డి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థాల నిర్వహణపై శిక్షణా తరగతులు

వినుకొండ, నవంబర్6, ప్రభాతవార్త: స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఆల్ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలోని మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు ఘన వ్యర్థాల నిర్వహణపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయం నందు గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఛైర్మన్ షకీలా దస్తగిరి, మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్‌లు పాల్గొని మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుంచి వచ్చిన శిక్షకులు వెంకటేశ్వరరావు, తిరుపతిరావు, శివపార్వతి, నాయక్‌లు ఘన వ్యర్థాల నిర్వహణ పద్దతులను తెలియజేశారు. అనంతరం మున్సిపల్ ఆరవణలో మొక్కలు నాటారు.



# నేడు చీఫ్‌విప్ జీ.వీ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్

వినుకొండ, నవంబర్6, ప్రభాతవార్త: నేడు ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్తపేట నందు గల కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజా వినతులను జీ.వీ స్వీకరిస్తారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.



# పత్తిలో అంతర సాగు పద్ధతిపై క్షేత్ర దినోత్సవం

అచ్చంపేట, నవంబర్ 6 (ప్రభాతవార్త): పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం పెద్దపాలెం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి ఆధ్వర్యంలో పత్తిలో దగ్గర అంతర సాగు పద్ధతిపై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీకే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. జి. రమేష్ మాట్లాడుతూ, సాలు మధ్య 90 సెం.మీ., మొక్కల మధ్య 30 సెం.మీ. దూరం పాటిస్తే ఎకరానికి సుమారు 14,000 మొక్కలు పడతాయని తెలిపారు. మొక్కల 4550 రోజుల వయసులో, వాతావరణాన్ని బట్టి మెపిక్వాట్ క్లోరైడ్ (చమత్కార్) నుఎకరానికి 150 మొదటిసారి, 15 రోజుల తర్వాత 200 రెండోసారి పిచికారి చేయడం వల్ల మొక్క ఎత్తు తగ్గి, కాయలు ఒకే సమయానికి లావుగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ పద్ధతితో సాధారణ సాగుతో పోల్చితే సుమారు 25 అధిక దిగుబడి వస్తుందని ప్రత్యేకంగా పేర్కొన్నారు. అలాగే, ఈ దగ్గర అంతర పద్ధతిలో ప్రత్తి 2-3 తీతల్లో పూర్తయ్యేందున, రెండవ పంట వేసుకునే అవకాశమున్నదని చెప్పారు. రెండో పంటగా మొక్కజొన్న, వరి, శెనగ వేసుకోవచ్చని సూచించారు.



**పురుగుకుళ్ళు నివారణపై సూచనలు:** పచ్చదోమకు: ఫ్లోనికామిడ్ 50జూబి 0.4గ్రా లేదా డైనోటెఫ్యూరాన్ 20శీబి 0.3గ్రా లేదా ఇమిడాక్లోప్రిడ్ 17.8శీలి 0.3 మి.లీ./లీ నీటికి పిచికారి. కాయకుళ్ళుకు: కాపర్ ఆక్సీక్లోరైడ్ 50జూశి 3గ్రా + స్ట్రెప్టోసైక్లిన్ 0.1గ్రా లీటరు నీటికి పిచికారి చేయాలి. ఈ కార్యక్రమంలో డా. టి. వెంకటేశ్వర రెడ్డి, వ్యవసాయ సహాయ అధికారి పి. మస్తానమ్మ, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, కేవీకే సిబ్బంది కె. భవ్య, ఎం. వెంకటేశ్వర్లు నాయక్, వివేక మరియు రైతులు పాల్గొన్నారు. తుఫాను తరువాత వచ్చే పురుగు నష్టం నివారణపై రైతులకు అవగాహన కల్పించారు

# రోడ్డు డివైడర్లపై గడ్డి తొలగింపు పనులు



సత్తెనపల్లి టౌన్ . నవంబర్ 6ప్రభాతవార్త :సత్తెనపల్లి పట్టణంలోని గురువారం కమిషనర్ ఆదేశాల మేరకు డివైడర్ల శుభ్రం నగరంలో ట్రాఫిక్ డివైడర్లపై పేరుకుపోయిన గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించే పనులను మున్సిపల్ కమిషనర్ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో చేపట్టారు. ప్రధాన రహదారుల మధ్యలో ఉన్న డివైడర్లపై గడ్డి విపరీతంగా పెరగడం వలన రోడ్డుకు అలంకరణ తగ్గడంతో పాటు, వాహనదారులకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో, కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి డివైడర్లను శుభ్రం చేయాలని ఆదేశించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ శానిటరీ పార్థ సారధి మీకు తెలిస్తే ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బంది ఈ పనుల్లో చురుగ్గా పాల్గొన్నారు. వారు డివైడర్ల మీదున్న పెరిగిన గడ్డిని, చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు. ఈ శుభ్రతా కార్యక్రమం వలన నగర రహదారులు మరింత పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా మారాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డివైడర్లను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, వాటి నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బందిని తదితరులు పాల్గొన్నారు .

# అటెండర్ కుమార్తె వివాహ వేడుకలో కమిషనర్



మాచర్ల, నవంబరు 6 ప్రభాతవార్త: మాచర్ల పురపాలక సంఘ కార్యాలయంలో అటెండరుగా పనిచేస్తున్న రెంటపాల శ్రీనివాసరావు కుమార్తె వివాహం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు, మేనేజరు చాంద్‌బాషా, రెవెన్యూ ఆఫీసర్ విష్ణువర్ధన్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు.

# వైభవంగా శ్రీఅలేఖ్య స్వామి గ్రామోత్సవం



గురజాల, నవంబరు 6 ప్రభాతవార్త: మండలంలోని చర్లగుడిపాడులో గురువారం శ్రీఅలేఖ్య స్వామి గ్రామోత్సవంను ఘనంగా నిర్వహించారు. స్వామి వారి అఖండ దీపాన్ని పురవీధుల్లో ఊరేగించారు. వేకువ జాము నుంచే భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ప్రత్యేక హోమాలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు అన్నదానం నిర్వహించారు.



## ఇక న్యూయార్క్ ప్రజలు

# ఫ్లోరిడాకు పారిపోవాల్సిందే

### మమ్దానీ మేయర్ కావడంపై ట్రంప్ వ్యాఖ్యలు

### కమ్యూనిస్టును ఎంచుకున్న ఫలితం ప్రజలే చూస్తారని విమర్శ



**వాషింగ్టన్, నవంబరు 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సవాలు చేసి మరీ 34 యేళ్ల భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా విజయం సాధించారు. దీనిపై ట్రంప్ స్పందించారు. విజయం తర్వాత మమ్దానీ ఇచ్చిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి అని మరోసారి విమర్శించిన ఆయన.. న్యూయార్క్ నగరం కమ్యూనిస్టు క్యూబా, సోషలిస్టు వెనుజులా వలే మారుతుందని విమర్శలు గుప్పించారు. ఈ నగర ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 'గత యేడాది నవంబరు 5న ఏర్పడిన ప్రభుత్వం (అధ్యక్షుడిగా తన విజయాన్ని ఉద్దేశించి) సార్వభౌమత్వాన్ని పునరుద్ధరించింది. ముందురోజు రాత్రి న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయాం. అయితే మేం దానిని జాగ్రత్తగా చూసుకుంటాం' అని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో అమెరికా నగరంలో అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. ఇదిలా ఉంటే.. మమ్దానీ విజయంలో అత్యంత కీలకమైన హామీ ఉచిత సిటీబస్సు ప్రయాణాలు. దీంతోపాటు నగరంలో అద్దెలను స్థిరీకరిస్తానని, యూనివర్సల్ చైల్డ్ స్కీమ్ అమలు, 2030 నాటికి కనీస వేతనాల పెంపు, కార్పొరేట్లు, సంపన్నులపై పన్ను పెంచి చిరుజీవుల జీవన వ్యయాలను తగ్గిస్తానని ప్రచారంలో పేర్కొని ఓటర్లను ఆకర్షించిన సంగతి తెలిసిందే. వీటిని ఉద్దేశించి ట్రంప్ మాట్లాడారు. 'డెమోక్రాట్లు అమెరికాకు ఏం చేయాలని అనుకుంటున్నారో మీరు చూడాలనుకుంటే.. న్యూయార్క్ ఎన్నికల ఫలితాన్ని గమనించండి. అక్కడ ఆ పార్టీ కమ్యూనిస్టును మేయర్‌గా ఎంచుకుంది. ఇక్కడి కమ్యూనిజం ప్రభావంతో పారిపోయే వారికి మయామి ఒక ఆశ్రయ స్థానంగా మారనుంది' అని వ్యాఖ్యలు చేశారు. కాగా.. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే ట్రంప్‌నకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఆయన పార్టీకి చెందిన అభ్యర్థులను పలు రాష్ట్రాల ప్రజలు తిరస్కరించారు. ఇటీవల వర్జీనియా, న్యూజెర్సీల్లో నిర్వహించిన పోల్‌లోనూ దేశంలో నెలకొన్న తాజా పరిణామాలపై ప్రతి 10 మందిలో ఆరుగురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తేలింది. కేవలం మూడులో ఒకవంతు మాత్రమే ప్రస్తుత పాలనపై సంతృప్తిగా ఉన్నామని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలపై 'బిగ్ బ్యూటిఫుల్' బడ్జెట్ బిల్లు సహా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు వంటి ట్రంప్ ప్రభుత్వ విధానాలు ప్రభావం చూపాయనే వాదన వినిపిస్తోంది.

# బిగ్‌టికెట్ డ్రాలో పావుకిలో బంగారం విజేత!

**దుబాయి, నవంబరు 6:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో నివసిస్తున్న ఓ ప్రవాస భారతీయుడిని అదృష్టం వరించింది. దుబాయ్‌లో నిర్వహించిన ప్రఖ్యాత బిగ్ టికెట్ ఈడ్రాలో ఏకంగా పావు కిలో బంగారం గెలుచుకున్నారు. దీంతో ఆయన ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. కేరళకు చెందిన నితిన్ కున్నత్ రాజ్, ఉపాధి నిమిత్తం 2016 నుంచి దుబాయ్‌లో నివసిస్తున్నారు. ఇటీవల ఆయన తన స్నేహితులతో కలిసి కొనుగోలు చేసిన టికెట్‌కు ఈ జాక్‌పాట్ తగిలింది. డ్రా నిర్వాహకులు నితిన్‌కు ఫోన్ చేసి విషయం చెప్పగా, ఆయన తొలుత నమ్మలేదు. ఎవరో సరదాకి చేస్తున్నారని భావించారు. అయితే, వారు టికెట్ నంబర్ 35 1853 సహా పూర్తి వివరాలు చెప్పడంతో ఆశ్చర్యపోయారు. ఈ డ్రాలో ఆయన 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 250 గ్రాముల బంగారు కడ్డీని గెలుచుకున్నారు. భారత కరెన్సీలో దీని విలువ సుమారు రూ. 30 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఈ టికెట్‌ను తాను మరో 10 మంది స్నేహితులతో కలిసి వేర్వేరు పేర్లతో కొనుగోలు చేశానని నితిన్ తెలిపారు. గెలుచుకున్న ఈ బహుమతిని వారందరితో పంచుకుంటానని స్పష్టం చేశారు. తన జీవితంలో ఇలాంటి అదృష్టం వరించడం ఇదే మొదటిసారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కాగా, ఇటీవల ఇదే బిగ్ టికెట్ సిరీస్ 280 డ్రాలో మరో ప్రవాస భారతీయుడైన శరవణన్ వెంకటాచలం 25 మిలియన్ల దిర్హామ్‌లు అంటే మన కరెన్సీలో సుమారు రూ. 60.42 కోట్లు గెలుచుకున్నారు. భారతీయులు తరచూ ఈ డ్రాలో విజేతలుగా నిలుస్తుండటం గమనార్హం.

# ఉద్రిక్తతలు మళ్లీ రాజేస్తున్న పాక్ రక్షణ మంత్రి వ్యాఖ్యలు!



**ఇస్లామాబాద్,నవంబరు 6:**, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య శాంతి స్థాపనే లక్ష్యంగా ఇస్తాంబుల్‌లో చర్చలు ఆరంభానికి ముందు పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలు రెండుదేశాలమధ్య ఉద్రిక్తతలను మళ్లీ రాజేస్తున్నాయి. తాలిబన్ ప్రభుత్వంతో యుద్ధం తప్పదని, అదే ఏకైక మార్గమని హెచ్చరించడం కలకలం రేపుతోంది. ఈ వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరగా, శాంతి యత్నాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్లతో సైనిక ఘర్షణే పరిష్కారమా?' అని విలేకరి అడిగిన ప్రశ్నకు అవును, యుద్ధం జరుగుతుందని ఖ్వాజా ఆసిఫ్ బదులిచ్చారు. సరిహద్దుల్లో వారాలుగా కొనసాగుతున్న భీకర దాడులు, డ్రోన్ దాడులకు ముగింపు పలకాలని టర్కీ, ఖతార్ మధ్యవర్తిత్వంతో నేటి నుంచి చర్చలు జరగనుండగా ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఉగ్రవాదులకు కాబూల్ ఆశ్రయం ఇస్తోందని, సరిహద్దులు దాటి దాడులకు పాల్పడుతున్నా తాలిబన్లు పట్టించుకోవడం లేదని ఆసిఫ్ ఆరోపించారు. మరోవైపు, పాకిస్థాన్ తమ పౌరులపై డ్రోన్ దాడులకు పాల్పడుతోందని, ఐసిస్ ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నా మోనంగా ఉందని ఆఫ్ఘనిస్థాన్ ఆరోపిస్తోంది. గత నెల దోహాలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని కాపాడేందుకు ఇస్తాంబుల్‌లో ఈ చర్చలు నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 30న జరిగిన గత విడత చర్చలు వాడీవేడిగా ముగిసినా, కాల్పుల విరమణను పొడిగించేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. తాజా చర్చల్లో ఆఫ్ఘన్ బృందానికి ఇంటెలిజెన్స్ చీఫ్ అబ్దుల్ హక్ వాసిఖ్, పాక్ బృందానికి జాతీయ భద్రతా సలహాదారు, ఐఎస్ఐ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ముహమ్మద్ అసిమ్ నేతృత్వం వహిస్తున్నారు. భద్రతాపరమైన అంశాలకే ఇస్లామాబాద్ ప్రాధాన్యత నిస్తున్నట్లు దీని ద్వారా స్పష్టమవుతోంది. ఈ ఘర్షణల వల్ల ఇరు దేశాల మధ్య వాణిజ్యం పూర్తిగా స్తంభించిపోయింది. పాకిస్థాన్ వాణిజ్య మార్గాలను మూసివేయడంతో, ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన 8,000 కంటైనర్లు పాక్‌లో చిక్కుకుపోయాయని, మరో 4,000 దేశంలోకి ప్రవేశించడానికి వేచి ఉన్నాయని ఆఫ్ఘనిస్థాన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ వెల్లడించింది.

## నగదు బదలీలతో రాష్ట్రాల్లో పెరుగుతున్న ఆర్థికలోటు!

**న్యూఢిల్లీ, నవంబరు 6:** మహిళలను లక్ష్యంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నగదు బదిలీ పథకాలు (యూసీటీ) వాటి ఆర్థిక వ్యవస్థలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని తాజా అధ్యయనం ఒకటి తేల్చింది. ఈ పథకాల వల్ల మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాలు సైతం రెవెన్యూ లోటులోకి జారిపోతున్నాయని 'పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్' అనే సంస్థ తన నివేదికలో హెచ్చరించింది. కేవలం మూడేళ్ల క్రితం రెండు రాష్ట్రాలకే పరిమితమైన ఇలాంటి పథకాలు, ఇప్పుడు దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలకు విస్తరించాయని ఈ నివేదిక పేర్కొంది. ఈ 12 రాష్ట్రాలు తమ ప్రస్తుత బడ్జెట్‌లో ఈ పథకాల అమలు కోసం ఏకంగా రూ.1.68 లక్షల కోట్లు (1.68 ట్రిలియన్లు) వెచ్చిస్తున్నాయని తెలిపింది. ఇది రాష్ట్రాల ఖజానాపై మోయలేని భారంగా మారుతోందని విశ్లేషించింది. ఈ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆరు రాష్ట్రాలు ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటును నమోదు చేశాయని పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ తన నివేదికలో స్పష్టం చేసింది. నగదు బదిలీ పథకాల విస్తృతి రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు పెను సవాల్‌గా మారిందనడానికి ఇదే బలమైన నిదర్శనమని వ్యాఖ్యానించింది.



# భాగల్పూర్ ఊచకోత మరకలను తుడిచేయలేం

**భాగల్పూర్(బీహార్), నవంబరు 6:** బీహార్‌ను కుల, మత ప్రాతిపదికన కాంగ్రెస్, ఆర్‌జెడి పార్టీలు విభజించాయి... భాగల్పూర్ ఊచకోత మరకలను కాంగ్రెస్ ఎప్పటికీ కడగలేదని అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీవ్ర ఆరోపణలు చేశారు. గురువారం భాగల్పూర్ ఎన్నికల సభలో ప్రధాని మాట్లాడుతూ... "బీహార్‌ను ఆర్‌జెడి కుల అల్లర్లలో ముంచింది. కాంగ్రెస్ మత ఘర్షణలను ప్రేరేపించింది. సిక్కుల హత్యల మరకను చెరిపివేయలేనట్లే, భాగల్పూర్ ఊచకోత మరకను కాంగ్రెస్ రికార్డు నుండి ఎప్పటికీ తొలగించలేము" అని అన్నారు. ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీలు అనుసరిస్తున్న ఓట్ల రాజకీయాలు బీహార్ యువతను వలసల్లోకి నెట్టాయని ఆరోపణలు గుప్పించారు. విధ్వంస రాజకీయాలను ఆచరించే వారికి బీహార్ అభివృద్ధి నచ్చదు, వారి దుష్కార్యాల కారణంగా, బీహార్ యువత వలసల శాపాన్ని అనుభవించాల్సి వచ్చింది. బీహార్ యువత బీహార్‌లో పనిచేసి బీహార్‌కు కీర్తిని తీసుకురావాలని ఎన్‌డిఏ నిశ్చయించుకుందన్నారు. కాంగ్రెస్, ఆర్‌జెడి కూటమిలో కూడా ఐక్యంగా లేవన్నారు. వారికి అధికారంతో సంబంధం లేదు, అయినప్పటికీ వారిలో ఒకరినొకరు తక్కువ చేసుకోవడంలో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఆర్‌జెడి నాయకుల పోస్టర్లున్నాయి, అందులో ఒక్క కాంగ్రెస్ నాయకుడినైనా చూస్తున్నారు అంటూ సభికులను ప్రధాని మోడీ ప్రశ్నించారు. మరోవైపు కాంగ్రెస్ ర్యాలీలలో ఆర్‌జెడి నాయకుల పేర్లు ఉండటం లేదు. ఒకరి నీడకు ఒకరు భయపడేంత అంటరానితనం ఉంది. అందుకే ఆర్‌జెడి చేసిన ప్రకటనలపై కాంగ్రెస్ నాయకులు మౌనంగా ఉన్నారని మోడీ విమర్శలు గుప్పించారు. అంతకు ముందు అరారియాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ మహాకూటమిని లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు గుప్పించారు. 15 ఏళ్ల ఆర్‌జెడీ జంగిల్ రాజ్ వల్ల రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. జంగిల్ రాజ్ కాలంలో ఎన్ని ఎక్స్‌ప్రెస్ వేలు, వంతెనలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, టూరిస్ట్ సర్క్యూట్‌లు నిర్మించారు అంటే వచ్చే సమాధానం సున్నా అని మోడీ విమర్శించారు. 1990 నుంచి 2005 వరకు సాగిన జంగిల్ రాజ్ వల్ల యావత్ బీహార్ రాష్ట్రం నాశనమైందన్నారు.

ప్రభుత్వాన్ని నడుపుతున్నామనే పేరుతో ఖజానాను ఆర్‌జెడి లూటీ చేసిందని ఆరోపించారు. "పెద్దసంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓట్లు వేస్తున్న ప్రజలకు నా అభినందనలు. అందరూ తప్పకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలి. మళ్లీ తప్పకుండా ఎన్‌డిఏ కూటమే గెలుస్తుంది. రాష్ట్ర ప్రజలంతా ఇదే అనుకుంటున్నారు. రాష్ట్ర ప్రజల స్వప్నాలను, లక్ష్యాలను సాకారం చేయడమే మోడీ పని. ఇది మోడీ గ్యారంటీ అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

- వాళ్లదంతా విభజన రాజకీయం
- కాంగ్రెస్-ఆర్‌జెడిలపై మోడీ ఫైర్
- మళ్లీ ఎన్‌డిఏదే విజయమన్న ప్రధాని



### కర్ణాటక సిఎం సిద్ధరామయ్యకు

# ఎదురు దెబ్బ..

### అప్పీల్‌కు హైకోర్టు తిరస్కృతి

**బెంగళూరు, నవంబర్ 6:** కర్ణాటక హైకోర్టులో సిద్ధరామయ్య సర్కార్‌కు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వ సంస్థల్లో ప్రైవేట్ సంస్థల కార్యకలాపాలను పరిమితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై గతంలో హైకోర్టు ధార్వాడ్ సింగిల్ జడ్జి బెంచ్ స్టే ఇచ్చింది. సింగిల్ జడ్జి నిర్ణయాన్ని ప్రభుత్వం సవాల్ చేసింది. స్టే విషయంలో అదే బెంచ్‌కు వెళ్లాలని న్యాయమూర్తులు ఎస్‌జి పండిట్, గీతా కేబిలతో కూడిన డివిజన్ బెంచ్ ప్రభుత్వానికి సూచించింది. అయితే, సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ ప్రాంగణాల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని నిర్వహించే ముందు ప్రైవేట్ సంస్థలు పరిపాలనా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఏదైనా కార్యక్రమం, ఊరేగింపు నిబంధనల ప్రకారం చట్టవిరుద్ధమని పేర్కొంది.

# డ్రగ్స్‌కోసం దక్షిణాదివైపు చూపు!

## ఎల్టీటిఇతో సంప్రదింపులు జరుపుతుందంటున్న నిఘా వేగులు

**న్యూఢిల్లీ, నవంబరు 6:** దేశంలో అండర్‌వరల్డ్ కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా ఉన్న దావూద్ ఇబ్రహీం సిండికేట్ (డీగ్యాంగ్) ఇప్పుడు తన డ్రగ్స్ వ్యాపారాన్ని దక్షిణ భారతదేశానికి విస్తరించేందుకు భారీ కుట్రలుస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్‌లలో కార్యకలాపాలు దెబ్బతినడంతో దక్షిణాది మార్కెట్‌పై కన్నేసింది. ఇందుకోసం ఒకప్పటి శ్రీలంక మిలిటెంట్ సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ) నెట్‌వర్క్‌ను వాడుకునేందుకు ప్రయత్నిస్తోందని భారత నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ రెండు ప్రమాదకర శక్తులు చేతులు కలపడం దేశ భద్రతకు పెను సవాల్‌గా మారనుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిఘా వర్గాలు సేకరించిన సమాచారం ప్రకారం, డీగ్యాంగ్ సభ్యులు శ్రీలంక, భారత్‌లోని మాజీ ఎల్‌టీటీఈ కార్యకర్తలు, సానుభూతిపరులతో సంప్రదింపులు జరుపుతున్నారు. డ్రగ్స్ రవాణాకు అనువైన మార్గాలను గుర్తించి, వ్యాపారాన్ని నడిపించేందుకు వారి సహాయం కోరుతున్నారు. శ్రీలంక సైన్యం చేతిలో దారుణంగా దెబ్బతిని, నిధుల కొరతతో బలహీనపడిన ఎల్‌టీటీఈకి ఇది ఒక అవకాశంగా కనిపిస్తోంది. డీగ్యాంగ్‌తో పొత్తు ద్వారా వచ్చే డబ్బుతో మళ్లీ పుంజుకోవాలని, కొత్తగా సభ్యులను చేర్చుకుని, ఆయుధాలు సమకూర్చుకోవాలని ఎల్‌టీటీఈ భావిస్తున్నట్లు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సైతం తన దర్యాప్తులో గుర్తించింది. ఈ కలయిక ఇరు వర్గాలకూ ప్రయోజనకరంగా ఉంది. డీగ్యాంగ్‌కు డబ్బు, వనరులు ఉన్నాయి. కానీ, దక్షిణాదిలోని భూ, సముద్ర మార్గాలపై వారికి పట్టు లేదు. మరోవైపు ఎల్‌టీటీఈకి ఈ ప్రాంతంపై పూర్తి అవగాహన ఉంది. వారి నెట్‌వర్క్, అనుభవం డీ గ్యాంగ్‌కు డ్రగ్స్ రవాణాలో కీలకం కానున్నాయి. గతంలో పాక్ జలసంధి మీదుగా జరిగే డ్రగ్స్ దందా మొత్తం ఎల్‌టీటీఈ నియంత్రణలోనే ఉండేది. 1980ల నుంచే ఈ వ్యాపారంలో ఉన్న ఎల్‌టీటీఈ, శ్రీలంకను అంతర్జాతీయ డ్రగ్స్ రవాణాకు కేంద్రంగా మార్చింది. సుమారు మూడేళ్ల క్రితం కూడా ఎల్‌టీటీఈ సభ్యులు శ్రీలంక నుంచి భారత్‌కు ఆయుధాలు, డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తూ లక్షద్వీప్ వద్ద అధికారులకు పట్టుబడ్డారు. ఇప్పుడు డీగ్యాంగ్‌తో జతకట్టడం ద్వారా వారి కార్యకలాపాలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఎల్‌టీటీఈ పునరుజ్జీవం ప్రస్తుత పరిస్థితుల్లో కష్టమేనని అధికారులు భావిస్తున్నప్పటికీ, డీగ్యాంగ్ దక్షిణాది మార్కెట్‌ను చేజిక్కించుకోవడం మాత్రం అతిపెద్ద ముప్పుగా పరిగణిస్తున్నారు. డీగ్యాంగ్, ఎల్‌టీటీఈల ఈ కొత్త బంధం భద్రతా సంస్థలకు పెను తలనొప్పిగా మారింది.



## భారత్, పాక్ యుద్ధం ఆపింది నేనే

### ఏడుకాదు, 8 జెట్లు కూలిపోయాయి: మయామి బిజినెస్ ఫోరంలో అధ్యక్షుడు ట్రంప్

**మయామి(యుఎస్ఎ), నవంబరు 6:** భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని, తనవల్లే ఇరు దేశాల మధ్య శాంతి నెలకొందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు. వాణిజ్య ఒప్పందాలను రద్దు చేస్తానని బెదిరించడంతోనే అణుశక్తి దేశాలైన భారత్, పాక్‌లు వెనక్కి తగ్గాయని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆ ఘర్షణలో కూల్చేసిన ఫైటర్ జెట్ల సంఖ్య ఏడు కాదని, ఎనిమిది అని కొత్త లెక్క చెప్పారు. మయామిలో జరిగిన అమెరికా బిజినెస్ ఫోరంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తాను అధ్యక్షుడయ్యాక ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది ఘర్షణలను ఆపేశానని, అందులో భారత్‌పాక్ వివాదం కూడా ఒకటని ట్రంప్ చెప్పుకొచ్చారు. నేను భారత్, పాకిస్థాన్‌లతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నాను. అదే సమయంలో వారు యుద్ధానికి సిద్ధమవుతున్నారని ఓ పత్రికలో చదివాను. ఏడు విమానాలు కూల్చివేశారని, ఎనిమిదోది తీవ్రంగా దెబ్బతిందని తెలిసింది. అంటే దాదాపు 8 విమానాలు కూలిపోయాయి. ఇది యుద్ధమే అని గ్రహించాను. మీరు శాంతికి అంగీకరించకపోతే మీతో ఎలాంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోబోనని ఇరు దేశాలకు స్పష్టం చేశానని ట్రంప్ వివరించారు. తమ దేశాల వివాదానికి, వాణిజ్యానికి సంబంధం లేదని తొలుత ఇరు దేశాలు వాదించాయని ట్రంప్ తెలిపారు. మీవి అణ్వస్త్ర దేశాలు. ఒకరితో ఒకరు యుద్ధం చేసుకుంటే మీతో నేను వ్యాపారం చేయను అని కరాఖండిగా చెప్పాను. ఆ మరుసటి రోజే ఇరు దేశాలు శాంతికి అంగీకరించాయని నాకు ఫోన్ వచ్చింది. అప్పుడు నేను 'థాంక్యూ, ఇప్పుడు వ్యాపారం చేద్దాం' అన్నాను. ఇదంతా సుంకాల వల్లే సాధ్యమైంది" అని ట్రంప్ చెప్పగానే సభికులు హర్షధ్వానాలు చేశారు. అయితే, ట్రంప్ వాదనను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా ఎలాంటి మధ్యవర్తిత్వం వహించలేదని స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు 26 మంది పౌరులను చంపినందుకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిందని గుర్తుచేసింది.

# మిస్‌వరల్డ్‌పోటీల్లో హైడ్రామా

### వాకౌట్‌చేసిన మిస్ మెక్సికోభామ

**బ్యాంకాక్, నవంబరు 6:** థాయ్‌లాండ్ లో 74వ విశ్వసుందరి పోటీల్లో హైడ్రామా చోటుచేసుకుంది. ఆతిథ్య దేశానికి చెందిన ఓ అధికారికి, మెక్సికో భామకు మధ్య చోటుచేసుకున్న వాగ్వాదం బహిరంగ క్షమాపణలు చెప్పుకునే వరకు వెళ్లింది. ఈ వివాదం మొత్తం ఫేస్‌బుక్‌లో లైవ్‌స్ట్రీమ్ కావడంతో నెట్టింట్లో వైరల్‌గా మారింది. మిస్ యూనివర్స్ పోటీల్లో పాల్గొన్న మిస్ మెక్సికో ఫాతిమా బోష్ ఒక షూట్‌కు హాజరుకాలేదు. మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ నేషనల్ డైరెక్టర్, మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవాత్ ఆమె గైర్హాజరుపై ప్రశ్నించారు. తెలివితక్కువ మనిషి అనే అర్థం వచ్చేలా ఆమెను నిందించారు. దాంతో ఆమె ఎదురుతిరిగారు. మీరు మమ్మల్ని గౌరవించినట్లే మేం మిమ్మల్ని గౌరవిస్తాం. ఇక్కడ నేను నా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నా. నా దేశ సంస్థతో మీకు ఏదైనా సమస్య ఉంటే అందులోకి నన్ను లాగకండి' అని తీవ్రంగా స్పందించారు. 'ముందుగా నా మాట విని, ఆ తర్వాత వాదించండి' అంటూ నవాత్ బదులిచ్చారు. ఆ విధంగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం ఫాతిమాతోపాటు మరికొన్ని దేశాలకు చెందిన కంటెస్టెంట్‌లు వేదిక నుంచి వాకౌట్ చేశారు. తర్వాత ఆమె బయటకు వచ్చి తన అసహనాన్ని వెళ్లగక్కారు. ఈ వ్యవహారం ఫేస్‌బుక్‌లో లైవ్ స్ట్రీమింగ్ అయింది. నవాత్‌పై విమర్శలు వ్యక్తం కావడంతో ఆ డైరెక్టర్ క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది.

## సంక్షిప్తంగా..

### క్రమశిక్షణ గల సైనికుడిని : డికె



**బెంగళూరు, నవంబరు 6:** కర్ణాటకలో గత కొద్దికాలంగా ముఖ్యమంత్రి మార్పుపై పెద్దయెత్తున ప్రచారం జరుగుతున్నది. త్వరలోనే డికె శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని పెద్దయెత్తున వార్తలు వచ్చాయి. నవంబరులో విప్లవం పేరుతో వస్తున్న ఊహాగానాలను కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డికె శివకుమార్ తోసిపుచ్చారు. నవంబరు, డిసెంబరులో విప్లవం ఉండదని.. 2028లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు మాత్రమే జరుగుతుందన్నారు. తాను పార్టీకి క్రమశిక్షణ కలిగిన సైనికుడినని.. సిఎం సిద్ధరామయ్యతో కలిసి పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానన్నారు, ఇటీవల సిఎం మార్పు జరిగే అవకాశం ఉందని.. దీన్ని కొందరు నవంబరు విప్లవం అంటూ వ్యాఖ్యానించారు. దీనిపై శివకుమార్ స్పందిస్తూ.. తాను ఎవరినీ కలవబోవడం లేదని.. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఎలాంటి చర్చ జరుగలేదన్నారు.

### ముంబయి మోనోరైలుకు ప్రమాదం!



**ముంబయి, నవంబరు 6:** ముంబైలో కొత్తగా కొనుగోలు చేసిన మోనోరైలుకు ప్రమాదం జరిగింది. వడాలా డిపోలో నిన్న ఉదయం ట్రయల్ రన్ నిర్వహిస్తుండగా, ఒక ఖాళీ కోచ్ పట్టాలు తప్పి ట్రాక్ బీమ్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ట్రైన్ కెప్టెన్ సహా ముగ్గురు సిబ్బంది గాయపడ్డారు. ప్రమాద సమయంలో రైలులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఉదయం 9 గంటల ప్రాంతంలో వడాలా డిపో నుంచి సిగ్నలింగ్ ట్రయల్స్ కోసం కొత్త రైలును బయటకు తీశారు. ట్రాక్ క్రాసోవర్ పాయింట్ వద్దకు రాగానే మొదటి కోచ్ అదుపుతప్పి పట్టాల నుంచి పక్కకు జరిగి, సమీపంలోని స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో కోచ్ ముందు భాగం గాల్లోకి లేవగా, వెనుక భాగం ఒకవైపునకు ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో బోగీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చిన్న సంఘటనగా అభివర్ణించిన నిర్వాహక సంస్థ మహా ముంబై మెట్రో ఆపరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఎంఎంవోసీఎల్), ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని తెలిపింది.

### జమ్ము నుంచి శ్రీనగర్‌కు నేరుగా రైల్వే కనెక్టివిటీ!

**జమ్ము, నవంబరు 6:** జమ్మూ కశ్మీర్ రైల్వే కనెక్టివిటీలో ఈ ఏడాది చివరి నాటికి జమ్మూ నుంచి శ్రీనగర్‌కు నేరుగా రైలు సర్వీసు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన పనులను ఈ నెల 30 లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ సర్వీసు అందుబాటులోకి వస్తే, దేశంలోని ఇతర ప్రాంతాలతో కశ్మీర్ లోయకు రైలు మార్గం ద్వారా ప్రత్యక్ష సంబంధం ఏర్పడుతుంది. ప్రస్తుతం రియాసి జిల్లాలోని కాట్రా పట్టణం నుంచి కశ్మీర్‌కు వందే భారత్ రైలు నడుస్తోంది. అయితే, జమ్మూ నుంచి నేరుగా శ్రీనగర్‌కు రైలును నడపాలనే లక్ష్యంతో నార్తర్న్ రైల్వే పనులను వేగవంతం చేసింది. జమ్మూ డివిజన్‌లో ఆపరేషనల్, పునరాభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. గతంలో ఆకస్మిక వరదల కారణంగా పనుల్లో కొంత జాప్యం జరిగిందన్నారు.

### భారత్ ట్రావెల్ ఇన్‌ఫ్లుయెన్సర్ అమెరికాలో మృతి



వాషింగ్టన్, నవంబర్6: భారత్‌కు చెందిన ప్రముఖ ట్రావెల్ ఇన్‌ఫ్లుయెన్సర్, ఫొటోగ్రాఫర్ అనునయ్ సూద్ (32) మృతి చెందారు. ఆయన కుటుంబసభ్యులు ఇన్‌స్టా పోస్ట్‌లో వెల్లడించారు. దీంతో ఆయన అభిమానులు, ఫాలోవర్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనునయ్ మృతికి గల కారణాలు తెలియరాలేదు. అయితే చివరిసారిగా ఆయన లాస్‌వేగాస్ నుంచి సోషల్ మీడియా పోస్ట్ చేశారు. దీంతో అమెరికాలోనే మృతి చెందినట్లు తెలుస్తోంది. నోయిడాకు చెందిన అనునయ్ సూద్ దుబాయ్ కేంద్రంగా ట్రావెల్ ఫొటోగ్రాఫర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఇప్పటి వరకు 46 దేశాల్లో పర్యటించినట్లు తన ఇన్‌స్టా బయోలో పేర్కొన్నారు. ఆయన ఇన్‌స్టా ఖాతాకు 14 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. యూట్యూబ్‌లో 3.80 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. సినిమాటిక్ తరహాలో రీల్స్, కొత్త కొత్త ప్రదేశాల్లో పర్యటనలకు సంబంధించిన వీడియోలతో మంచి గుర్తింపు సాధించారు. 2022, 2023, 2024లో వరుసగా మూడుసార్లు ఫోర్బ్స్ ఇండియా టాప్ 100 డిజిటల్ స్టార్స్ జాబితాలో చోటు దక్కించుకున్నారు.

## పిఒకెలో 'జెన్‌జీ' ఆందోళనలు ఉధృతం - షరీఫ్‌ప్రభుత్వానికి కొత్త తలనొప్పి

**ముజఫరాబాద్, నవంబరు 6:** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ పీవోకే లో పరిస్థితులు మరోసారి ఉద్రిక్తంగా మారాయి. గత నెలలో పన్నులు, సబ్సిడీల కోసం జరిగిన హింసాత్మక ఆందోళనలు సద్దుమణగక ముందే ఇప్పుడు విద్యార్థులు రోడ్డెక్కారు. విద్యా సంస్కరణలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా 'జెన్‌జీ'యువతరం ప్రారంభించిన ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో స్థానికంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ముజఫరాబాద్‌లోని విశ్వవిద్యాలయాల్లో ఈ నిరసనలు ప్రారంభమయ్యాయి. సెమిస్టర్ ఫీజుల పేరుతో ప్రతి 34 నెలలకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని యూనివర్సిటీ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మరోవైపు, ఇంటర్మీడియట్ విద్యార్థులు కూడా ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ అసెస్‌మెంట్ సిస్టమ్ (ఈమార్కింగ్) వల్లే అక్టోబర్ 30న విడుదలైన మొదటి సంవత్సరం ఫలితాల్లో తమకు ఊహించిన దానికంటే తక్కువ మార్కులు వచ్చాయని వారు మండిపడుతున్నారు. కొందరైతే పరీక్షలకు హాజరుకాని విద్యార్థులు కూడా పాస్ అయ్యారని ఆరోపించడం గమనార్హం. శాంతియుతంగా జరుగుతున్న ఈ నిరసనలు ఇటీవల హింసాత్మకంగా మారాయి. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై గుర్తుతెలియని వ్యక్తి కాల్పులు జరపడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఆగ్రహించిన విద్యార్థులు టైర్లకు నిప్పుపెట్టి, విధ్వంసానికి పాల్పడ్డారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ పరిణామాలు ఇటీవల నేపాల్, బంగ్లాదేశ్‌లలో జరిగిన విద్యార్థి ఉద్యమాలను గుర్తుచేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ఆందోళనలతోనే షేక్ హసీనా ప్రభుత్వం కుప్పకూలింది.



# సైబర్ ఉచ్చులో అభాగ్యుడు

## రూ.22.80 లక్షలు పోగొట్టుకున్న టీచర్

బొబ్బిలి (విజయనగరం జిల్లా), నవంబరు 6 ప్రభాతవార్త: విజయనగరం జిల్లా బొబ్బిలిలో సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో ఓ అభాగ్యుడు చిక్కుకున్నాడు. సైబర్ నేరగాళ్ళు వేసిన వలలో చిక్కుకున్న ఒక ఉపాధ్యాయుడు రెండు నెలల పాటు నరకయాతన పడుతూ అక్షరాలా రూ.22.80 లక్షలు సమర్పించు కున్నాడు. మీరు విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. ఢిల్లీ, ముంబైలో మీపై సీబీఐ కేసులు నమోదయ్యాయి అంటూ ఫోన్ చేసి బెదిరించిన సైబర్ నేరగాళ్ళు సదరు ప్రభుత్వ ఉపాధ్యాయుడి నుంచి రెండు నెలల్లో సొమ్ము రాబట్టుకున్నారు. ఆ ఉపాధ్యాయుడికి సెప్టెంబర్ 16న గుర్తు తెలియని నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. అవతల వ్యక్తి తనను సిబిఐ అధికారిగా పరిచయం చేసుకొని మీరు లైంగిక వేధింపులు, మహిళల అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని, దీనిపై మీ మీద ముంబై, ఢిల్లీలో సిబిఐ కేసులు కూడా నమోదు అయ్యాయని చెప్పాడు. ఇందుకు సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయి అని కూడా ఉపాధ్యాయుడిని బెదిరించాడు. సదరు ఆగంతకుడు ఆ తర్వాత కూడా వీడియో కాల్ చేసి పోలీస్ దుస్తులలో ఉపాధ్యాయుడికి దర్శనమిచ్చాడు. అంతేకాకుండా కోర్టు దృశ్యాలను చూపించి మరీ భయపెట్టి బెదిరించాడు. ఈ కేసుల నుంచి బయటకు రావాలంటే ఫైన్ కింద కొంత డబ్బు చెల్లించాలని, మీరు తప్పు చేయలేదని తేలితే డబ్బులు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికాడు. రిజర్వ్ బ్యాంక్ రాజముద్రతో కూడిన రసీదు కూడా పంపడంతో ఆ ఉపాధ్యాయుడు నిజమేననుకొని నమ్మేశాడు. ఆ తరువాత సదరు ఆగంతకుడు చెప్పిన ఖాతాలకు దశల వారీగా 22.80 లక్షల రూపాయలు ఆ ఉపాధ్యాయుడు చెల్లించాడు. ఇది జాతీయ భద్రతా వ్యవహారం కాబట్టి ఎవరికీ చెప్పకూడదని సైబర్ నేరగాళ్ళు ఉపాధ్యాయుడిని బెదిరించారు. దీంతో ఆయన ఎవరికీ చెప్పకుండా బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి కొంత స్నేహితుల దగ్గర అప్పు తీసుకొని యూపీఐ పేమెంట్ మోడ్‌లో ఆరు విడతలుగా సదరు అగంతకుడికి ముట్టచెప్పారు. ఆ తరువాత అటు నుంచి స్పందన లేకపోవడంతో తాను మోసపోయానని గ్రహించిన ఉపాధ్యాయుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ విషయంపై సిఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, బొబ్బిలిలో ఇది మూడవ సంఘటన అని పేర్కొన్నారు.

### హాస్టల్ బాత్రూమ్‌లో సిసి కెమెరా

## యువతి బాయ్‌ఫ్రెండ్ అరెస్ట్

కుప్పం, నవంబరు 6 ప్రభాతవార్త: తమిళనాడులోని హొసూరు నగరంలో ఓ ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థలో పనిచేసే మహిళలు ఉంటున్న హాస్టల్ బాత్రూమ్‌లో సిసి కెమెరా ఏర్పాటు సంఘటన కలకలం రేకెత్తించిన విషయం విదితమే. ఈ సంఘటనలో కృష్ణగిరి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఒడిశాకు చెందిన యువతిని ఇదివరకే అదుపులో తీసుకోగా, బెంగళూరులో ఉంటున్న యువతి బాయ్‌ఫ్రెండ్ సంతోష్ (25)ను అరెస్ట్ చేశారు. అలాగే సిసి కెమెరాల డివైజ్‌ను స్వాధీనం చేసుకున్నారు. తన బాయ్‌ఫ్రెండ్ సంతోష్ సూచనల మేరకే యువతి బాత్రూమ్‌లో సిసి కెమెరా బిగించినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో నిర్ధారించినట్లు సమాచారం. కాగా సుమారు ఆరువేల మంది మహిళలు ఉంటున్న హాస్టళ్ల భవనాలను కృష్ణగిరి పోలీసు ఉన్నతాధికారులు, మహిళా పోలీసులు పదిబృందాలుగా ఏర్పడి ఇంకెక్కడైనా సిసి కెమెరాలు పెట్టారా అనే అంశంగా తనిఖీలు చేస్తున్నారు. అలాగే స్వాధీనం చేసుకున్న హైడెన్ కెమెరా పుటేజ్ పరిశీలిస్తున్నారు. కాగా పలువురు మహిళా ఉద్యోగినులు ఈ సంఘటన నేపథ్యంలో తమ ఉద్యోగాలు వదిలి స్వస్థలాలకు వెళుతున్నట్లు స్థానికులు తెలిపారు.

### గుంతకల్లు రైల్వే డివిజన్‌లో

## డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపులు

గుంతకల్లు రైల్వే, నవంబరు 6 ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పదవీ విరమణ చేసిన రైల్వే పెన్షనర్ల సౌకర్యార్థం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0లకై ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేసినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. కేంద్ర పెన్షన్లు, పెన్షనర్ల సంక్షేమ శాఖ, రైల్వేబోర్డు, జోనల్ అధికార యంత్రాంగం ఆదేశాల మేరకు పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్లకై ఎలాంటి ఇబ్బందులు పడకుండా, పెన్షనర్ల సౌకర్యార్థం గుంతకల్లు రైల్వే డివిజన్, ఆయా బ్యాంకుల సమన్వయంతో ఈనెల 13న గుంతకల్లులో, 17న గుత్తిలో, 21న రేణిగుంటలో, 25న పాకాలలో, 27న రాయచూర్‌లలో జీవన్ ప్రమాణ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కావున రైల్వే పెన్షనర్లు తమ తమ పెన్షన్ పేమెంట్ ఆర్డర్, ఆధార్, బ్యాంకు ఖాతా పాస్ బుక్‌లను, బ్యాంకు ఖాతాతో లింక్ ఉన్న మొబైల్ ఫోన్, పాన్ కార్డు, ఓటర్ ఐడి కార్డులను తీసుకొని ఆయా రైల్వే స్టేషన్లలోని జీవన్ ప్రమాణ్ కేంద్రాలకు వెళ్ళి తమ తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌లను పొందాలని సూచించారు.

## బ్యాంకింగ్ ఓ సామాజిక బాధ్యత

సచివాలయం, నవంబరు 6 ప్రభాతవార్త: ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్థించడానికి ఆలిండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫడరేషన్ జనరల్ సెక్రటరీ రూపం రాయ్ తీవ్రంగా వ్యతిరేకించారు. బ్యాంకులను ప్రైవేటు పరం చేయడం వలన ఉద్యోగ భద్రత దెబ్బతినడం, కాంట్రాక్టు పనులు పెరగడం, ముఖ్యంగా రిజర్వేషన్ హక్కులు తగ్గటం జరుగుతుందని, ప్రజల నిధులు ప్రమాదంలో పడతాయన్నారు. దేశ ఆర్థిక సమగ్రత, సామాజిక ప్రయోజనాలపై దుష్ప్రభావం పడుతుందన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు భారత ప్రజల ఆస్తి అని ప్రైవేటు లాభాల కోసం కాదన్నారు. ప్రభుత్వ బ్యాంకులు సాధారణ ప్రజలకు,ఉద్యోగులకు, రైతులకు, పింఛన్‌దారులకు ఎంతో మద్దతు, ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ప్రవేటు బ్యాంకులు కేవలం లాభార్జన కోసం పనిచేస్తాయన్నారు. ఏఐబిఓసి తరపున యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణను మరియు అమ్మకానికి అనుమతించమని, అవి జాతీయ ఆస్తులన్నారు. ఏఐబిఓసి తరుపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంట్ శేషసాయి, రాష్ట్ర సెక్రటరీ జయకుమార్ మాట్లాడుతూ బ్యాంక్ యూనియన్ కార్యాచరణ గురించి త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.



### ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి

# ఎలివేటెడ్ కారిడార్ ఉత్తమం

- ఎన్‌హెచ్ 65 విస్తరణ ప్రతిపాదనల్లో మార్పులు అవసరం
- ఎన్టీఆర్, కృష్ణ జిల్లాల కలెక్టర్లు జి. లక్ష్మీశ, డి.కె.బాలాజీ

విజయవాడ, నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్‌హెచ్ 65ను విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు ఆరు వరుసలుగా విస్తరించే ప్రతిపాదనల్లో మార్పులు అవసం మని ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల కలెక్టర్లు డాక్టర్ జి. లక్ష్మీశ, డి. కె.బాలాజీలు అభిప్రాయపడ్డారు. బుధవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎన్టీఆర్, కృష్ణ జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలో ఎన్‌హెచ్ 65 విస్తరణ ప్రతిపాదనలపై ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజా ప్రతినిధులు, ఎన్‌హెచ్ఎఐ, మెట్రో రైల్ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్‌హెచ్ 65 విస్తరణకు సంబంధించి మెట్రో అధికారులతో కలిసి మూడు ఆకృతులను (డిజైన్లను) సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రస్తుత ఆకృతి (డిజైన్)లో బెంజ్ సర్కిల్ నుంచి చినఓగిరాల వరకు ఉన్న ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించలేదని చెప్పారు. ప్రతిపాదించిన వెహికల్ అండర్ పాస్ (వియుపి)లు తక్కువగా ఉన్నాయని, వీటిని పెంచే అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ మాట్లాడుతూ... ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎలివేటెడ్ కారిడార్ ఉత్తమమన్నారు. విజయవాడ నగర శివారు ప్రాంతాల నుంచి ట్రాఫిక్ పెరుగుతుందని, పోర్ట్ ట్రాఫిక్ కూడా కలిస్తే మరింత రద్దీగా మారుతుందని, కనుక ఎలివేటెడ్ కారిడార్‌పై దృష్టి సారించాలన్నారు. ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడె ప్రసాద్, వర్ల కుమార్ రాజాలు మాట్లాడుతూ ఎన్‌హెచ్ 65ను ఎన్‌హెచ్ 16తో అనుసంధానించాలని, దీనికై మూడుచోట్ల రహదారులు నిర్మించాలని సూచించారు. వెహికల్ అండర్‌పాస్‌లను పెంచాలని పేర్కొన్నారు. అన్ని కూడళ్లలో బెల్ మోత్‌లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ, కృష్ణా జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, ఎన్టీఆర్ జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్డిఓ చైతన్య, ఎన్‌హెచ్ఎఐ పీడీ విద్యాసాగర్, మెట్రో రైలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వ ఏర్పాటులో

## ఎన్ఆర్ఐల కృషి అభినందనీయం




విజయవాడ, నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి: అందరం కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మించుకుందాన్న నినాదంతో ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ఎన్ఆర్ఐల కృషి అభినందనీయమని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గురువారం లండన్‌లో నిర్వహించిన జనసైనికుల ఆత్మీయ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. అమెరికా, లండన్, గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలుగు వారందరూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఇంతటి బిజీ లైఫ్‌లో కూడా ఏపీ గురించి ఆలోచించడం, ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన రావాలని ఎన్ఆర్ఐలు పడ్డ తపనకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం, మాతృభూమి అభివృద్ధికి తోడ్పడటం, వివిధ రంగాలలో తమ ప్రతిభను చాటడం, మరియు సాంస్కృతిక అనుబంధాన్ని బలోపేతం చేయడంలో ఎన్ఆర్ఐల పాత్ర అమోఘమన్నారు. ఈ సందర్భంగా ఏపీ పర్యాటకాభివృద్ధికి తమ వంతు సహకరిస్తామని ఎన్ఆర్ఐలు తెలిపారు.

### ఎపి ట్రాన్స్‌కో కార్యకలాపాలపై

## ఫొటోగ్రఫీ పోటీలు

విజయవాడ, నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి: విద్యుత్ ఉద్యోగులకు, ప్రజలకు వారి ప్రతిభను, సృజనాత్మకతను కనబరిచే విధంగా అవకాశమిస్తూ ఎపి ట్రాన్స్‌కో కార్యకలాపాలపై ఫొటోగ్రఫీ పోటీలు (కాంటెస్ట్) ఏర్పాటు చేసినట్లు ఎపి ట్రాన్స్‌కో జెఎండి జి. సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫొటోగ్రఫీ పోటీలు అటు సృజనాత్మకతను ప్రోత్సహించడంతోపాటు, ఉద్యోగుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, రాష్ట్రవ్యాప్తంగా విశ్వసనీయమైన విద్యుత్ ప్రసారాన్ని నిరంతరంగా కొనసాగించే విద్యుత్ సిబ్బంది కృషిని గుర్తించడమే లక్ష్యమని జెఎండీ తెలిపారు. ఈ పోటీల్లో విద్యుత్ సిబ్బందే కాకుండా ప్రజలందరూ పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. విద్యుత్ రంగం సాంకేతికత, మౌలిక సదుపాయాలతో పాటు ప్రజల జీవితాలను వెలిగించే లక్షలాది మంది ఇంజనీర్లు, సిబ్బంది అంకితభావం, నూతన ఆలోచనలు, దృఢత్వాన్ని ప్రతిబింబించేలా ఈ పోటీల్లో పాల్గొనే వారు ఫొటోలు తీసి సంబంధిత మెయిల్‌కు పంపించాలని సూచించారు. ఇతర సమాచారం కొరకు ప్రభుత్వ వెబ్ సైట్ నుండి పొందవచ్చని జెఎండి తెలిపారు.

### గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో

# సమగ్ర మార్పులు

### ప్రజల కోరిక మేరకే సచివాలయాల పేరు మార్పు

### మంత్రి బాల వీరాంజనేయస్వామి వెల్లడి

అమరావతి, నవంబరు 6 ప్రభాతవార్త: గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమగ్ర మార్పులు తీసుకొస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, గ్రామ, వార్డు సచివాలయముల, వాలంటీర్ల శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రజల వద్దకే పాలనను పరిచయం చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదే. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు లేకుండా, వ్యవస్థపై పర్యవేక్షణ లేకుండా సచివాలయ వ్యవస్థను గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా తయారు చేసింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు కనీసం జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ కూడా ఇవ్వకుండా గత ప్రభుత్వం వారి జీవితాలతో ఆడుకుంది. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సమగ్ర మార్పులు తీసుకొస్తున్నారు. సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్ ఛానల్ కల్పించాం. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో మూడు అంచల వ్యవస్థను తీసుకొస్తున్నాం. సచివాలయ ఉద్యోగుల అభ్యర్థన మేరకు యూనిఫామ్ నిబంధన తొలగించాం. ప్రజల కోరిక మేరకే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ పేరు మార్చుతున్నామని, ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన పేరు పెట్టబోతున్నామని మంత్రి బాల వీరాంజనేయస్వామి తెలిపారు.



## అశోక చక్రం పుస్తకావిష్కరణ

విజయవాడ, నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి: సమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా అక్షరమే ఆయుధంగా సాహితీ పోరాటం చేస్తున్న సింగంపల్లి అశోక్ కుమార్ అభినందనీయుడు అని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం గవర్నర్ పేటలోని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటి హాల్‌లో ప్రముఖ కవి, శ్రీశ్రీ సాహిత్య నిధి కన్వీనర్ సింగంపల్లి అశోక్ కుమార్ సాహితీ సేవలకు గుర్తింపుగా పలువురి అభిప్రాయాలతో కూడిన అశోక చక్రం పుస్తకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా లక్ష్మీనారాయణ, ప్రముఖ వైద్యురాలు జ్వలిత, విప్లవ రచయితల సంఘం అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ, జనసాహితి అధ్యక్షుడు దివికుమార్, సాహితీ స్రవంతి భాధ్యులు సత్యాజీ, ప్రజాసాహితి సంపాదకులు కొత్తపల్లి రవిబాబులతోపాటు సింగంపల్లి కుమారి, కందికొండ రవికిరణ్, బి ఆంజనేయ రాజు, గోళ్ళ నారాయణరావు, గుమ్మా సాంబశివరావు, శ్రీశ్రీ విశ్వేశ్వరరావు, కోగిలి రాజశేఖర్, సామినేని శైలజ, కెల్లా జయశ్రీ, ఎపి మేధావులు ఫోరం ఘంటా విజయ్ కుమార్, మల్లెతీగ సాహిత్య, సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ కవి సరికొండ నరసింహరాజులు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి ఇళ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హెచ్ వి.వెంకటేష్

### డిసెంబరులో పెద్దపల్లి నుంచి

## తిరుపతికి రైలు

పావగడ, నవంబరు 6 ప్రభాతవార్త: డిసెంబర్ నెలలో పావగడ తాలూకాలోని పెద్దపల్లి నుంచి తిరుపతికి రైలును ప్రారంభిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే, తుముల్ అధ్యక్షుడు, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ హెచ్‌వి వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం పావగడ పట్టణంలో గృహ భాగ్య యోజనలో రూ.కోటి 35 లక్షలతో 17మంది పౌర కార్మికులకు నిర్మించిన ఇళ్లను ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని కావలిగెరెలో రూ.95 లక్షల వ్యయంతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన పౌర కార్మికుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పట్టణాలు సుందరంగా ఉండాలంటే పౌరకార్మికుల పాత్ర చాలా ముఖ్యమన్నారు. పట్టణ ప్రజలు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా ఉండాలని సూచించారు. త్వరలోనే మిగిలిన పౌర కార్మికులకు కూడా ఇండ్లను నిర్మించి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు సుధేష్ బాబు, ఉపాధ్యక్షురాలు మాలిన్ తాజ్, చీఫ్ ఆఫీసర్ జాఫర్ షరీఫ్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ షంషుద్దీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్లను కొనసాగించండి

### - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

### - రెవెన్యూ మంత్రి, కమిషనర్, ఇరు జిల్లాల కలెక్టర్లకు లేఖలు



రాప్తాడు, నవంబరు 6 ప్రభాతవార్త: రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని రెండు రెవెన్యూ డివిజన్లను యథాతథంగా కొనసాగించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు, ఒక నియోజకవర్గంలోని మండలాలు ఒకే రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండాలన్న దానిపై మంత్రివర్గ ఉపసంఘం, రెవెన్యూ శాఖలు యోచిస్తున్న తరుణంలో ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాప్తాడు నియోజకవర్గంలో ఉన్న మండలాల పరిస్థితుల గురించి వివరిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సీసీఎల్‌ఏ కమిషనర్ జయలక్ష్మి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌కు లేఖలు రాశారు. రాప్తాడు నియోజకవర్గం భౌగోళికంగా చాలా భిన్నమైన పరిస్థితిలో ఏర్పడిందని, ఇక్కడ మొత్తం 6 మండలాలు ఉండగా, జిల్లాల విభజన సమయంలో రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలు అనంతపురం జిల్లాలోని అనంతపురం రెవెన్యూ డివిజన్‌లో, రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలు శ్రీ సత్యసాయి జిల్లాలోని ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలో చేర్చారన్నారు. భౌగోళికంగా, ప్రజల అవసరాలు, పరిపాలన సౌలభ్యపరంగా ఇది అందరికి అనుకూలంగా ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ఒక నియోజకవర్గమంతా ఒకే రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండాలనే నిర్ణయం తీసుకుంటోందని.. అందుకే తమ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని మండలాలను ఒక రెవెన్యూ డివిజన్ పరిధిలోకి తీసుకొస్తే చాలా ఇబ్బందులు తలెత్తుతాయని వివరించారు. రైతులు, ప్రజలు, విద్యార్థుల సౌకర్యం కోసం, అలాగే పరిపాలన సౌలభ్యం కోసం శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని కనగానపల్లి రామగిరి చెన్నేకొత్తపల్లి మండలాలను ప్రస్తుతం ఉన్న విధంగా ధర్మవరం రెవెన్యూ డివిజన్లోనే కొనసాగించాలని అలాగే అనంతపురం జిల్లా పరిధిలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలను ప్రస్తుతం ఉన్న విధంగా అనంతపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోనే కొనసాగించాలని ఎమ్మెల్యే సునీత కోరారు.



## ఆర్‌టిసి సేవలు మరింత మెరుగుదలకు చర్యలు

### - ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

కుప్పం, నవంబరు 6 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఆర్టీసీ సేవల మెరుగుదలకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. గురువారం విజయవాడ బస్‌భవన్‌లో ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు, బోర్డు సభ్యులు, జోనల్ ఛైర్మన్ల సమావేశం నిర్వహించినట్లు వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణీకులకు సౌకర్యాల విస్తరణ వంటి అంశాలపై చర్చించామన్నారు. అలాగే భవిష్యత్తు ప్రణాళికలు, ఆదాయ మార్గాల పెంపుపై సమీక్ష జరిపినట్లు తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు అమలుచేస్తున్న స్త్రీ శక్తి పథకంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సూపర్‌హిట్ అయిందన్నారు. సమావేశంలో జోనల్ ఛైర్మన్లు రెడ్డి అప్పలనాయుడు, సురేష్‌రెడ్డి, దొన్నుదొర, పూలనాగరాజు, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# కుర్చీలే ఉన్నాయి సిబ్బంది లేరు

### ఇది గ్రామ సచివాలయ దుస్థితి

నంబులపూలకుంట, నవంబరు 6 ప్రభాతవార్త: శ్రీసత్యసాయి జిల్లా నంబులపూలకుంట మండల పరిధి మరికొమ్మ దిన్నె సచివాలయంలో కార్యదర్శిలు సమయపాలన పాటించక పోవడంతో కుర్చీలు తప్ప సచివాలయం సిబ్బంది కనిపించడం లేదు. ఒకరు లీవ్‌లో ఉన్నారు.. మరొకరు ఫీల్డ్‌కి వెళ్తారు.. మరొకరు మీటింగ్‌కు వెళ్ళారు.. అని చెప్పడమే తప్ప అక్కడ సచివాలయ సిబ్బంది ఒకరు మాత్రమే ఉండి ఇలాంటివి చెబుతూ ఉంటారు. ఫీల్డ్ అంటే ప్రజల్లోకి వెళ్లడమే వారికి సంబంధించిన ఫోన్ నెంబర్ ఇవ్వండి అక్కడైనా కలుస్తామంటే సార్ లేరు ఫీల్డ్‌లో ఉన్నారు అన్న సమాధానం తప్ప వేరేది రాదు, గట్టిగా అడిగితే మాపై దౌర్జన్యం చేస్తున్నారంటూ బుసలు కొడతారు. ఇకపోతే లీవ్‌లో ఉన్నవారు ఎప్పుడు వస్తారంటే సోమవారం వస్తారు. ఇదొక్క వారమే ఉన్నట్లు పదేపదే అదే చెబుతారు. ఇక పోతే మీటింగ్ వెళ్లిన సార్.. ఎప్పుడు వస్తారంటే వస్తారు అంతే.. మీటింగ్ పొద్దున్నుంచి సాయంత్రం అటునుంచి అటే.. పనుల కోసం వచ్చే ప్రజలు తిరిగి.. తిరిగి.. వేచి చూసి వెనక్కి వెళ్లి పోవాల్సిందే. ఇక వారు తంబు వేయడానికి వచ్చిన సమయంలో వస్తే కొద్ది సేపు వదులుకొని రండి సర్వర్ బిజీగా ఉందంటూ చెప్పడం ఇదంతా ప్రజలకు ఇబ్బందిగా ఉందంటూ ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ఇక మహిళా పోలీస్ విధుల నిర్వహణపైనా ప్రజలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. పింఛన్ల పంపిణీ సమయంలో తప్పితే, మరో రోజు అధికారులెవరూ దర్శనమివ్వరని గ్రామస్థులు చెబుతున్నారు. పై అధికారుల పర్యవేక్షణ లేకనే ఈ విధంగా సచివాలయ ఉద్యోగులు వ్యవహరిస్తున్నారని ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు. ఇకపోతే స్మార్ట్ రేషన్ కార్డులు సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పంపిణీ చేయాలని తెలియజేయగా అవన్నీ కట్టలు కట్టి సచివాలయంలో ఒక బాక్సులో వేశారు. వాటిని వెతికి తీసుకెళ్లండంటూ చెబుతున్నారు. ఇంతవరకు సచివాలయ పరిధిలో ఉన్న స్మార్ట్ రేషన్‌కార్డులు సగం మంది తీసుకెళ్లగా మిగిలినవి అలాగే ఉండి పోయాయి, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి సచివాలయంలో ఉద్యోగులు ప్రజలకి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### ఏలూరు కార్పెట్‌కు

## పూర్వవైభవం తీసుకువస్తాం



ఏలూరు, నవంబరు 6 ప్రభాతవార్త: ఏలూరు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి గురువారం స్థానిక పెన్షన్ లైను లక్ష్మీవారపు పేటలో పైల్ కార్పెట్ వీవర్సు కోపరేటివ్ సేల్స్ అండ్ పర్చేజీ సెంటరు, ఏలూరు అసోసియేషన్ మాన్యుఫాక్చరింగు సెంటరును సందర్శించి పైల్ కార్పెట్ సొసైటీలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆధునిక మగ్గాలను ప్రారంభించారు. తయారీ అవుతున్న కార్పెట్లను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముడి సరుకును ఎక్కడ నుండి తెస్తారు, రోజుకు ఎంత మంది పనిచేస్తున్నారు, మొత్తం శ్రామికులు ఎంతమంది ఉన్నారని, రోజుకు ఎంతమంది వచ్చి కొనుగోలు చేస్తున్నారని జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఒక జిల్లా, ఒక ఉత్పత్తి (వన్ డిస్ట్రిక్ట్.. వన్ ప్రోడక్ట్) కేంద్రప్రభుత్వం నుండి ఏలూరు జిల్లా తివాచీ రంగానికి గుర్తింపును ఇచ్చారని తెలిపారు. ప్రతిష్టాత్మకమైన ఏలూరు కార్పెట్ రంగానికి పూర్వవైభవం తెచ్చేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషిచేస్తుందన్నారు. ఆధునిక టెక్నాలజీని, మంచి డిజైన్లు, ఆకర్షణీయమైన రంగులు, నాణ్యతతో కార్పెట్ల తయారీకి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. ఏలూరు జిల్లాలో కార్పెట్ రంగ అభివృద్ధికి కావలసిన సహాయ, సహకారాలు అందించుటకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఏలూరు కార్పెట్ రంగం అభివృద్ధికి మరింతకృషి చేస్తామని అన్నారు. ఏలూరు పైల్ కార్పెటు వీవర్స్ కోఆపరేటివ్ పర్చేస్ అండ్ సేల్ సొసైటీ లిమిటెడ్ ప్రెసిడెంటు ఇంతియాజ్ అహ్మద్, సొసైటీ డైరెక్టరు మహమ్మద్ అక్బరు, సంఘ సభ్యులు కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వికి తమ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమలు కేంద్ర జియం పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు, తహాశీల్దారు కె.గాయత్రీదేవి, జిల్లా పరిశ్రమలు కేంద్ర, సొసైటీ, సచివాలయ ఉద్యోగులు, శ్రామికులు, తదితరులు పాల్గొన్నారు.

7-11P□g7exHMNWJQE 11_7-11P□g7exHMNWJQE.qxd 07/Nov/25 12:26 AM Page 1







# రెండోరోజూ ఎసిబి సోదాలు

- విశాఖ, మధురవాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు
- పలు కీలక దస్త్రాలు సీజ్

విశాఖ క్రైమ్, నవంబరు 6 ప్రభాతవార్త: విశాఖలో రెండో రోజు కూడా రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై ఎసిబి అధికారుల సోదాలు గురువారం కొనసాగాయి. పెద గంట్యాడ, టర్నర్ చౌల్ట్రీ, మధురవాడ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేసిన ఎసిబి అధికారులు పలు రికార్డులను సీజ్ చేసినట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా మధురవాడ కార్యాలయంపై వచ్చిన అవినీతి ఆరోపణ నేపథ్యంలో అక్కడ పూర్తిస్థాయిలో సోదాలు చేపట్టారు. మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ శాఖలో 60కి పైగా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నట్లు గుర్తించినట్టు తెలిసింది. మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంపై ఏళ్ల తరబడి ఫిర్యాదులు వస్తున్నాయి. ఇక్కడ ఎక్కువగా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారాలు జరుగుతున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగినట్లు సమాచారం. ఇక్కడ ఏ రిజిస్ట్రార్ బాధ్యతలు స్వీకరించిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, అక్రమాలకు పాల్పడుతూ అడ్డగోలుగా పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెడుతున్నారనే ఆరోపణలు వచ్చి పడుతున్నాయి. మధ్యవర్తుల ద్వారా లంచాలు తీసుకుంటూ అవినీతికి పాల్పడుతున్నట్లు గుర్తించినట్టు తెలిసింది. ఇక్కడకు ఏ పని మీద వచ్చిన సరే కచ్చితంగా ఆ పనికి ఫలానా మొత్తం అంటూ ధరలు నిర్ణయించినట్లు చెప్పుకుంటున్నారు. ఎవరైనా గట్టిగా నిలదీసి అడిగితే ఏదేదో కొర్రీలు పెడుతూ వారి పనులు చేయకుండా తాత్సారం చేస్తూ కార్యాలయం చుట్టూ కాళ్ల అరిగేలా ఇప్పించుకుంటున్నారని ఈ బాధలు పడలేక కొందరు ముడుపులు చెల్లించుకుని తమ పనులు చేయించుకుంటున్నారని అంటున్నారు.

# పత్తి రైతులను ఆదుకోండి

- కొనుగోలులో తలెత్తుతున్న ఇబ్బందులు నివారించండి
- కాపాస్ కిసాన్ యాప్ నుండి సిఎం యాప్‌కు రైతు వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చూడాలి
- కేంద్రానికి మంత్రి అచ్చెన్నాయుడు లేఖ

విజయవాడ, అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాల మరియు మత్స్య శాఖల మంత్రి కింజెరపు అచ్చెన్నాయుడు కేంద్ర టెక్స్‌టైల్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు జరగగా, సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందని తెలిపారు. అయితే మొంథా తుపాన్ ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతినడంతో రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు పత్తిని విక్రయించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సిఎం యాప్ మరియు ఆధ్యార్ ఆధారిత ఈ-పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్ళు పూర్తిగా డిజిటలైజ్ చేయబడిన విధానంలో నిర్వహిస్తోందని, అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాపాస్ కిసాన్ యాప్‌ను రాష్ట్ర సిఎం యాప్‌తో అనుసంధానం చేసిన తర్వాత కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. రైతుల సౌకర్యం కోసం పలు చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని అచ్చెన్నాయుడు కోరారు. కాపాస్ కిసాన్ యాప్ నుండి సిఎం యాప్‌కు రైతు వివరాలు రియల్ టైంలో సమన్వయం అయ్యేలా చూడాలి. రైతులు తమ సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునే విధంగా మ్యాపింగ్ చేయాలి. ఎల్-1, ఎల్-2, ఎల్-3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. కాపాస్-కిసాన్ యాప్ కోసం గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలి. వాతావరణ పరిస్థితుల కారణంగా తేమ శాతం 12 నుంచి 18% వరకు ఉన్న పత్తిని కూడా అనుపాత తగ్గింపులతో కొనుగోలు చేయాలి. వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని కూడా తగిన ధర తగ్గింపులతో కొనుగోలు చేయాలి. ఈ చర్యలు రైతులలో ఏర్పడిన అసంతృప్తిని తగ్గించి, పత్తి రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని, సహజ విపత్తులో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రిని విజ్ఞప్తి చేశారు.



సహస్ర దీపాలంకరణలో అనుగ్రహిస్తున్న అమ్మవార్లు

# దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా కార్తీక పూజలు

ఇంద్రకీలాద్రి, నవంబరు 6 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో గురువారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, ఛైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చక స్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి, ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యా కాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.

# 180 కి.మీ. వేగంతో వందేభారత్ స్లీపర్

## ట్రయల్ రన్ విజయవంతం

న్యూఢిల్లీ, నవంబరు 6: వందేభారత్ రైలు భారత్‌లో ఇప్పటికే పరుగులు పెడుతుండగా, తాజాగా వందేభారత్ స్లీపర్ రైలును కేంద్రం అందుబాటు లోకి తీసుకొస్తోంది. గంటకు 180 కిలోమీటర్ల వేగంతో ఈ వందేభారత్ స్లీపర్ రైలును రూపొందించగా, ఇటీవల ట్రయల్ రన్ నిర్వ హించగా, విజయ వంతమైంది. ఇందుకు సంబంధించిన వీడియోను వెస్ట్రన్ సెంట్రల్ రైల్వే (డబ్ల్యూసిఆర్) సోషల్ మీడియాలో షేర్ చేసింది. ట్రయల్ రన్‌లో ఈ రైలు గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకుని అబ్బురపరిచింది. సవాయి మాధోపూర్-కోటా- నాగ్దా సెక్షన్‌లో ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ రైల్వే ఉద్యోగి లోకో పైలట్ క్యాబిన్‌లో ఒక వీడియో తీశారు. స్పీడోమీటర్ ముందు మూడు నీటి గ్లాసులను ఉంచి, రైలు వేగాన్ని రికార్డ్ చేశారు. స్పీడో మీటర్ ముల్లు గంటకు 180 కి.మీ వేగాన్ని సూచిస్తున్నప్పటికీ, గ్లాసుల్లోని నీరు చుక్క కూడా కింద పడకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. రైలు ఎంత స్థిరంగా ఉందో ఈ 27 సెకన్ల వీడియో స్పష్టంగా చూపిస్తోంది. ప్రస్తుతం ఈ ట్రయల్ రన్ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రైలు వేగానికి, దాని స్థిరత్వానికి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఈ విజయవంతమైన పరీక్షతో, త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులోకి తెస్తున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.



# పెట్టుబడి ఆధారంగా స్టార్ హోటళ్ళకు స్థలాల కేటాయింపు

విజయవాడ, నవంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ స్థలాల్లో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం కింద స్టార్ హోటళ్ళ నిర్మాణానికి పెట్టుబడిదారుల నుంచి పోటీ పెరగడంతో ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. పెట్టుబడి, హోటళ్ళలో గదుల నిర్మాణం ఆధారంగా స్థలాలు కేటాయించాలని నిర్ణయించింది. ఆ మేరకే కేటాయింపులు చేయాలని రాష్ట్ర పర్యాటక సంస్థను ఆదేశిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులిచ్చింది. రాష్ట్ర పర్యాటక విధానం 2024-29లో పీపీపీ కింద స్టార్ హోటళ్ళ నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని నిర్ణయించారు. పెట్టుబెడిదారుల నుంచి సమగ్ర ప్రాజెక్టు నివేదికలు ఎక్కువగా రావడం, పలు ప్రాంతాల్లో కొన్ని స్థలాలకు అత్యధికులు పోటీపడటంతో వీటి కేటాయింపులపరంగా తలెత్తే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఒకే ప్రాంతంలో స్థలానికి ఎక్కువ ప్రతిపాదనలు వచ్చినపుడు ప్రాధాన్యం ఇలా ఇస్తారు అధిక పెట్టుబడి, సమర్థ భూ వినియోగం, సంస్థ విశ్వసనీయత, అనుభవం, అధిక ఆదాయ భాగస్వామ్యం ప్రాధాన్యత అంశాలుగా పరిగణిస్తారు.



# ఉలవపాడుహైవేపై రోడ్డు ప్రమాదం

## బాధితులును పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

ఉలవపాడు (నెల్లూరు), నవంబరు 6 ప్రభాతవార్త: ఉలవపాడు హైవేపై గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఉలవపాడు బైపాస్ వద్ద ప్రయాణిస్తున్న ఆటో కారుతో ఒకదానితో మరొకటి ఢీకొన్నాయి. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురి మహిళలు గాయపడ్డారు. ఇందులో నలుగురు మహిళలకు తీవ్రగాయాలైనాయి. వీరిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. మరికొంతమందిని ఉలవపాడు వైద్యశాలకి తరలించారు. వివరాల్లోకి వెళితే... మంత్రి నారా లోకేష్ గురువారం కావలి పర్యటనకు వెళ్తున్న విషయం తెలుసుకున్న అలగాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన పలువురు మహిళలు హైవేపై ఆయనను చూడడానికి ఆటోలో వెళుతున్నారు. దీంతో ఈ ప్రమాదం నెలకొంది.

రోడ్డు ప్రమాదానికి గురై ఒంగోలులో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులుకు సూచించారు. డ్రైవర్ సహా పదిమంది మహిళలు గాయపడినట్లు ఎమ్మెల్యేకి పలువురు వివరించారు. బాధితులంతా ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని అలగాయ పాలెం ఎస్సీ కాలనీకి చెందిన మహిళలుగా గుర్తించారు. ఇందులో రావినూతల బేబీ ప్రసన్నకు రెండు కాళ్లు, రావినూతల లక్ష్మికి ఒక కాలు విరిగినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ ఇద్దరి కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయని, మిగిలిన వారందరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారని అన్నారు. జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమ ని, బాధితులు కోలుకునేంతవరకు అండగా ఉంటామని చెప్పారు. ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ స్పందించారని, బాధితులుకు సరైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు.

# శిల్పాశెట్టి దంపతుల కేసులో నలుగురికి సమన్లు






**ముంబయి, నవంబరు 6:** ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేరకు మోసం కేసులో బాలీవుడ్ స్టార్ నటి శిల్పాశెట్టి, ఆమె భర్త, వ్యాపారవేత్త రాజ్‌కుంద్రా నిందితులుగా ఉన్న కేసులు కీలక వ్యక్తులను ఆర్థికనేరాల దర్యాప్తు బృందం గుర్తించింది. నిధుల మళ్లింపులో వీరే కీలకమని భావిస్తోంది. రాజ్ కుంద్రా కంపెనీ బెస్ట్ డీల్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉన్నత స్థాయిలో ఉన్న నలుగురు ఉద్యోగులకు ముంబై పోలీసు ఆర్థిక నేరాల విభాగం సమన్లు పంపింది. వీరిలో ఒకరు ఇప్పటికే దర్యాప్తు బృందం ముందు విచారణకు హాజరైనట్లు తెలిసింది. సదరు ఉద్యోగిని ప్రశ్నించిన అధికారులు స్టేట్‌మెంట్ కూడా రికార్డు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మిగతా ముగ్గురు ఉద్యోగులు త్వరలోనే విచారణకు హాజరు కానున్నట్లు పేర్కొన్నాయి. శిల్పా శెట్టి దంపతులు రూ.60 కోట్ల మోసానికి పాల్పడినట్లు ముంబై వ్యాపారవేత్త దీపక్ కొఠారీ ఇటీవలే ముంబై పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తన కంపెనీ 2015 నుంచి 2023 వరకు రుణం, పెట్టుబడి రూపంలో రూ.60.4 కోట్లను ఈ దంపతులకు ఇచ్చిందని తెలిపారు. ఈ సొమ్మును వీరు తమ వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నా రని ఆరోపించారు. రాజేశ్ ఆర్య అనే వ్యక్తి ద్వారా తాను శిల్పా రాజ్ దంపతులను కలిసినట్లు పిర్యాదులో పేర్కొన్నారు. ఆ సమయంలో వారు 'బెస్ట్ డీల్ టీవీ ప్రైవేట్ లిమిటెడ్' అనే హోమ్ షాపింగ్ కంపెనీలో డైరెక్టర్లుగా ఉన్నట్లు తెలిపారు. ఈ కేసులోని బెస్ట్‌డీల్ టీవీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రస్తుతం మూతపడింది. దీపక్ కొఠారీ ఫిర్యాదు ఆధారంగా ముంబై పోలీసులు ప్రాథమిక విచారణ నిర్వహించి, మోసం, నమ్మకద్రోహం తదితర సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మోసం మొత్తం రూ.10 కోట్లకు పైగా ఉండటంతో, కేసును జుహు పోలీస్ స్టేషన్ నుంచి ఆర్థిక నేరాల విభాగానికి బదిలీ చేశారు. ప్రస్తుతం కేసు విచారణ దశలో ఉంది. కేసు విచారణ సమయంలో దేశం విడిచిపోకుండా ఉండేందుకు శిల్పా దంపతులపై ఆర్థిక నేరాల విభాగం అధికారులు ఇటీవలే లుకౌట్ నోటీసులు కూడా జారీ చేసిన విషయం తెలిసిందే. అంతేకాదు రాజ్ కుంద్రా, శిల్పాశెట్టిని కూడా అధికారులు విచారించారు.



# తెలంగాణలో మార్చి 25 నుంచి టెన్త్ వార్షిక పరీక్షలు

హైదరాబాద్, ప్రభాతవార్త, నవంబరు 6: తెలంగాణలో 10వ తరగతి వార్షిక పరీక్షలు వచ్చే ఏడాది మార్చి 25 నుంచి ప్రారంభించే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌పై పాఠశాల విద్య శాఖ, ప్రభుత్వ పరీక్షల విభాగం డైరక్టరేట్ కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. మార్చి 25 నుంచి ప్రారంభిస్తే రెండు పరీక్షలు జరిగిన తరువాత ఇంగ్లీష్ పరీక్షకు శ్రీరామనవమి పండుగ సెలవు రానుంది. ఆ తరువాత ఇంగ్లీష్ పరీక్ష తరువాత ఆదివారం రానుంది. దీంతో గణితం పరీక్షకి కూడా ఒకరోజు సెలవు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి మార్చి 25 నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలను ప్రారంభించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. గత ఏడాదిలో మార్చి 21 నుంచి పరీక్షలను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది వార్షిక పరీక్షలు మార్చి 25 నుంచి ప్రారంభించే అవకాశం లేకపోతే మార్చి 16 నుంచే ప్రారంభించే అవకాశం ఉంటుంది. అదీకాకపోతే మార్చి 23 నుంచి పరీక్షలను ప్రారంభించే అవకాశం లేకపోలేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల షెడ్యూల్‌కి ఉగాది, రంజాన్, శ్రీరామనవమి పండుగలు జరుపుకునే తేదిలపై ఆధారపడి ఉంది. ఆ పండగుల తేదిలు ఫైనల్ అయితే.. వాటినిబట్టి 10వ తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్ ఖరారు కానుంది. రాష్ట్రంలో సుమారు 5 లక్షల మంది 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్నారు.

# డ్రగ్స్ ఓవర్‌డోస్‌తో యువకుడు మృతి

## యువతి పరిస్థితి విషమం... హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో ఘటన


హైదరాబాద్ (అత్తాపూర్), నవంబరు 6, ప్రభాతవార్త: నలుగురు యువతీ యువకులు డ్రగ్స్ పార్టీ చేసుకున్నారు. డ్రగ్స్ ఓవర్‌డోస్‌తో ఓ యువకుడు మృతి చెందగా, మరో యువతి అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఘటన హైదరాబాద్ శివారులోని రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శివారంపల్లిలోని కెన్‌వర్త్ అపార్ట్‌మెంట్‌లో పాతబస్తీ కాళాపత్తర్‌కు చెందిన అహ్మద్ అలి(28) సులేమాన్‌నగర్‌కు చెందిన అతని స్నేహితుడు సయ్యద్ బిన్, కర్నూలుకు చెందిన జరా, కోల్‌కత్తాకు చెందిన మమత బిస్వాప్(22)లు కలిసి బుధవారం రాత్రి రూమ్‌లో పార్టీ చేసుకున్నారు. అహ్మద్ అలికి డ్రగ్స్ ఓవర్ డోస్ ఎక్కువ అయి మృతి చెందినట్లు తెలిపారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు సేకరించడం జరిగిందని, అయితే అహ్మద్ అలీ డ్రగ్స్ నగరంలోని నిలోఫర్ కేఫ్ వద్ద కొనుగోలు చేసినట్లు గుర్తించామని పార్టీ చేసుకున్న వారికి పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. యువతి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు.

# నౌకాదళ గస్తీలో మరో ముందడుగు

## అత్యాధునిక ఐఎన్ఎస్ ఇక్షక్ జలప్రవేశం



కోచి, నవంబరు 6: నౌకాదళ గస్తీకోసం ప్రత్యేకంగా తయారుచేసిన ఐఎన్ఎస్ ఇక్షక్ గురువారం కేరళ నావల్‌బేస్ నుంచి కార్యకలా పాలు ప్రారంభించింది. కేరళ తీరంలో బేస్‌గా పని చేస్తుంది. అధునాతన హైడ్రోగ్రాఫిక్ సర్వే వాహికగా ఈ నౌక రూపొందింది. కోస్తాప్రాంతం, డీప్ వాటర్స్, ఓడరేవులు, హార్బర్లు మిలిటరీ, వాణిజ్య అవస రాలకు కూడా ఈ నౌక ఉపయోగపడుతుంది. గార్డెన్‌రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ కోల్‌కత్తాసంస్థ 80శాతం స్వదేశీ ముడివనరులతోనే ఈ నౌకను నిర్మించింది. ఈ నౌకా నిర్మాణంతో భారత్ ఓడల తయారీలో కూడా ఆత్మనిర్భర్ భారత్‌గా నిలుస్తుంద నిపించింది. హై రిజొల్యూ షన్ మల్టీ బీమ్ ఎకొ సౌండర్లు, ఆటానమస్ అండర్‌వాటర్ వెహికల్, రిమోట్ ఆపరేటివ్ వెహికల్‌గాను పనిచేస్తుంది. 10వేల మీటర్ల లోతు వరకూ కూడా సర్వే నిర్వహించగలదు. సర్వేతో పాటే అవసర సమ యాల్లో ఈ నౌకను 40 పడకల ఆసుపత్రిగా కూడా పనిచేస్తుంది. మానవతా సాయం అందించే సమయాల్లో అత్యవసర పరిస్థితికి అనుగుణంగా 40 పడకల ఆసుపత్రిగా మారుతుంది. ఈ ఐఎన్ఎస్ ఇక్షక్‌లో మహిళా అధికారులు, నావికుల కోసం కూడా ప్రత్యేక వసతులు ఏర్పాటుచేసారు.



# హ్యాపీయెస్ట్ సిటీ ముంబయి

**న్యూఢిల్లీ, నవంబరు 6:** ఆసియాలో హ్యాపీయెస్ట్ సిటీగా ముంబయి నిలిచింది. టైమ్ అవుట్ నిర్వహించిన తాజా సర్వేలో 'అత్యంత సంతోషకరమైన నగ రం'గా ముంబయి నగరం టైటిల్ గెలుచుకుంది. నగరవాసులు తమ పరిస రాలు, జీవనశైలి, తదితర అంశాలపై వివిధ నగరాల్లో 18వేల మందికిపైగా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించింది.

ఈ సర్వేలో ప్రధానంగా సంస్కృతి, ఆహారం, నైట్ లైఫ్, జీవన నాణ్యతతో సహా పలు అంశాల ఆధా రంగా వచ్చిన అభిప్రాయాల మేరకు ఆయా నగరాలకు రేటింగ్ ఇచ్చారు. ముంబయిలో అభివృద్ధి చెందిన ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీ, కెరీర్ అవకాశాలు, స్ట్రీట్ ఫుడ్ కల్చర్ తో ఈ గుర్తింపు లభించింది. టైమ్ అవుట్ ప్రకారం, 2025కి ఆసియా లోని టాప్-10 హ్యాపీయెస్ట్ సిటీస్‌ల్లో ముంబయి ప్రథమస్థానంలో ఉండగా, బీజింగ్, షాంఘై ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి.

# రైతు సంక్షేమానికి మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ కేంద్రం

- ధరల దగా నుంచి రైతాంగానికి ఊరట
- పంట సాగు నుంచి విక్రయం దాకా నియంత్రణ
- రూ. 50 కోట్లతో ఉద్యానవర్సిటీలో ఏర్పాటు



హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త: ధరల దగాతో విలవిల్లాడు తున్న రైతాంగానికి శాశ్వత ఊరటనిచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక వినూత్న వ్యవస్థకు రూపకల్పన చేస్తోంది. రాష్ట్రంలో అత్యాధునిక మోడల్ మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రం ఐవోటీ, ఏఐ వంటి సాంకేతికతతో పంటల సాగు నుంచి క్రయవిక్రయాల వరకు రైతులకు ఎప్పట ికప్పుడు సమాచారం అందించి, డిమాండ్‌కు అనుగుణమైన సాగును ప్రోత్సహిస్తుంది. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఉద్యాన విశ్వవిద్యాలయంలో అత్యాధునిక మోడల్ మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రం రైతులు ఎదుర్కొంటున్న అనేక కష్టాలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా పనిచేయనుంది. రాష్ట్రంలో ప్రధానంగా పంటల సాగు దశ నుంచి ఉత్పత్తులు, క్రయవిక్రయాలు, ధరల తీరుతెన్నులను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ డిమాండ్‌కు అనుగుణ మైన సాగు విధానాలను ప్రోత్సహించడం దీని ప్రధాన ఉద్దేశం. రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధరలు దక్కకపోవడం, మార్కెట్ యార్డులు పరిమితంగా ఉండటం, కొను గోళ్లలో జాప్యం, స్థిరమైన ధరలు లేకపోవడం వంటి తీవ్ర సమస్యలు రైతాంగాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టివేస్తున్నాయి. తేమ, శుద్ధి వంటి కారణాలు చూపి వ్యాపారులు తక్కువ ధరల కు కొనుగోలు చేస్తుండటంతో నిల్వ, గ్రేడింగ్ సౌకర్యాలు లేక రైతులు తమ ఉత్పత్తులను హడావిడిగా విక్రయించి వెనుదిరుగుతున్నారు. ఈ సవాళ్లన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపేందుకు అనువైన విధానాన్ని ఉద్యాన వర్సిటీ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ వ్యవస్థను ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, కృత్రిమ మేధస్సు, మెషిన్‌లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతికతతో నడిపేందుకు సుమారు రూ.50 కోట్ల వ్యయమవుతుందని అంచనా. ఈ అత్యాధునిక కేంద్రం అనేక అంశాల్లో రైతులకు తోడ్పాటునందించనుంది. జియోట్యాగింగ్ ద్వారా రాష్ట్రంలోని అన్ని పంటల భూములను ఉపగ్రహ సాంకేతికతతో మ్యాపింగ్ చేసి, ఏ ప్రాంతంలో ఏ రైతు ఏ పంట వేశారనే సమాచారాన్ని సేకరిస్తుంది. దీని ఆధారంగా పంటల విస్తీర్ణం, దిగుబడుల విశ్లేషణ జరుగుతుంది. ఉపగ్రహ చిత్రాల ఆధారంగా వాతావరణ స్థితిగతులను విశ్లేషించి, వ్యవసాయ శాఖకు ముందస్తు సమాచారం అందిస్తారు. దీని ఆధారంగా పంటల క్యాలెండర్ రూపకల్పనకు సూచనలు చేస్తారు. తద్వారా విత్తనాల పంపిణీ, ఎరువుల లభ్యత, పంట కోత సమయాలు, తెగుళ్ల నివారణ వంటి అంశాలపై రైతులకు సకాలంలో మార్గనిర్దేశం చేయవచ్చు. పంట కోతల అనంతరం నిల్వ సదుపాయాలు, గ్రేడింగ్, ధరల వంటి కీలక సమాచారాన్ని కూడా ఈ కేంద్రం అందిస్తుంది. అంతేకాక వివిధ రాష్ట్రాలు, దేశాలు, విదేశాల్లో ఆయా ఉత్పత్తుల లభ్యత, సరఫరా, డిమాండ్‌ను ఎప్పటికప్పుడు అంచనా వేస్తారు. అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని మార్కెట్ యార్డులు, రైతు బజార్లను ఈ ఇంటెలిజెన్స్ కేంద్రానికి అనుసంధానం చేస్తారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో గత పదేళ్ల ధరలతో సహా, ప్రస్తుత మార్కెట్ తీరుతెన్నులు, ధరల అంచనాను కలిగి ఉన్న సమగ్రమైన డేటాబ్యాంక్‌ను నిర్వహిస్తారు. మార్కెట్ యార్డులతో పాటు ఇనామ్, స్థానిక వ్యాపారుల ధరల సమాచారం కూడా ఇందులో నమోదవుతుంది. పంటల ధరలు, మార్కెటింగ్ వనరులపై స్థానిక భాషలో డిజిటల్ సమాచారాన్ని మొబైల్ యాప్‌లు, వాట్సప్ గ్రూపులు వంటి సాధనాల ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు చేరవేస్తారు. వినియోగదారులు, కొనుగోలు ఏజెన్సీల ప్రాధాన్యతలు, నాణ్యతా ప్రమాణాలపై సర్వేలు నిర్వహించి డిమాండ్‌కు అనుగుణంగా రైతులను సన్నద్ధం చేస్తారు. ఈ కేంద్రం సంస్థాగత కొనుగోలుదారులతో సమన్వయం చేసుకుని, డిజిటల్ వేదికలు, వర్క్‌షాప్‌ల ద్వారా రైతులకు నేరుగా అనుసంధానత కల్పిస్తుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14